ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శని వారము, సెప్టెంబరు 6, 2008

12 వ శా. స. XIV స. వాల్యూం -- VIII నంబరు -- 4

శక సంవత్సరము - 1930, భాద్రపదం - 15

**SATURDAY, THE 6th SEPTEMBER, 2008**

**12 L.A. XIV S. VOL-- VIII No. - 4**

**15 - Bhadra, 1930 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( పదునాల్గవ సమావేశము : పదవ రోజు)**

**శని వారము, సెప్టెంబరు 6, 2008**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానములను గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. ప్రకటన

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చిత్రపటం ఆవిష్కరణ గురించి

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)(అనుబంధము-1)

5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

6. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

7. సమితుల నివేదికల సమర్పణ

8. స్వల్ప వ్యవధి ప్రశ్నలు(కొనసాగింపు)

9. ప్రకటనలు

1. నక్షత్రపు గుర్తుగల , గుర్తులేని మరియు స్వల్పవ్యవధి ప్రశ్నలు సభా సమక్షము నందు ఉంచుట గురించి.

2. శాసన మండలికి పంపిన బిల్స్ తిరిగి శాసనసభకు వచ్చిన అంశం గురించి

10. ప్రభుత్వ బిల్లు

2008, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

11. ప్రకటన

3. పంచాయితీరాజ్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతభత్యముల చెల్లింపు గురించి

4. టి.డి.పి. డెప్యూటీ లీడర్ మరియు సెక్రటరీల ఎన్నిల గురించి

12. ప్రత్యేక ప్రస్తావన

13. జీరో అవర్

14. పన్నెండవ శాసన సభ పధ్నాలుగవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

15. 06-09-08 తేదీన శాసన సభలో వివిధ పార్టీల పొజిషన్


-------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానములను గురించి

MR. SPEAKER: Before we begin the main Agenda, I would like to inform the Hon'ble House - ఏదైతే సభాపతిపై అవిశ్వాస తీర్మానముపై నోటీస్ వచ్చిందో, ఆ నోటీస్‌పై బీఏసీలో చర్చ జరిగింది. బీఏసీలో గౌరవ సభ్యులకు రూల్స్ రెగ్యులేషన్స్ చెప్పిన తర్వాత, 15వ తారీఖున ఈ తీర్మానం చర్చ పెడితే బాగుంటుందని, గౌరవ బీఏసీ మీటింగ్ సభ్యులందరూ అంగీకరించారు. కావున ఆ తీర్మానాన్ని ఈ నెల 15వ తేదీన టేకప్ చేయడం జరుగుతుంది. దానికి సహకరించిన బీఏసీ మీటింగ్ సభ్యులకు నా ధన్యవాదాలు.

I have received Adjournment Motions today.

The first Adjournment Motion given notice of by Sri Yanamala Ramakrishnudu garu and others regarding alleged Lathi Charge on the employees, teachers and veterinary doctors who are agitating peacefully for sanction of pay revision commission interim relief due to abnormal increase of prices rates of essential commodities, petrol, diesel and cooking gas is disallowed.

The second Adjournment Motion given notice of by Sri E. Rajender garu and others regarding alleged Lathi Charge on the employees, teachers and veterinary doctors who are agitating peacefully for sanction of their reasonable demands is disallowed.

The third Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding alleged Lathi Charge on the doctors who are agitating peacefully for their reasonable demands and to sanction pay revision commission interim relief and to implement Sri Rangachari Commission Report and to fill up all the vacant posts of Veterinary Doctors in the State is disallowed.

The fourth Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding alleged Lathi Charge and arrests of employees who are agitating peacefully for their reasonable demands and to sanction pay revision commission, interim relief to all the Government employees including teachers in view of the abnormal increase of rate of essential commodities is disallowed.

The fifth Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the plight of poor occupants of excess ceiling lands owing to exorbitant rates for regularisation in and around the twin cities of Hyderabad and Secunderabad is disallowed.

The sixth Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the need to solve various problems of toddy tappers in the State is disallowed.

The seventh Adjournment Motion given notice of by Sri Komoreddy Ramulu garu regarding conversion of Metpally as Revenue Division and to start Railway Line works at Metpally is disallowed.

The eight and last Adjournment Motion given notice of by Sri Gummada Narsaiah garu regarding alleged reduction of nutritious food from 120 grams to 100 grams to a child in Anganwadi Centres and the need to constitute Committees with public societies at Mandal level to watch the functioning of the Anganwadi Centres is disallowed.

Hon'ble Members, let us make at least this last day as the first day of finishing the listed Agenda - దీనికి అందరూ సహకరించండని నా మనవి.

(వెటర్నరీ డాక్టర్లపై జరిగిన లాఠీచార్జ్ గురించి హోం మంత్రి గారితో ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండని, తెలుగు దేశం పార్టీ సభ్యులు, టీఆర్‌యస్ పార్టీ సభ్యులు, సిపియం పార్టీ సభ్యులు సభలో స్టేట్‌మెంట్ గురించి పట్టుబట్టారు.)

Yes, On the lali charge. మీరు దయచేసి వినండి. రాజేందర్ గారు, నర్సింహయ్య గారు, వెంకట రెడ్డి గారు, శ్రీహరి గారు మీరు వినండి డా. నగేష్ గారు will you kindly listen to me?

( '' పశువులను కొట్టినట్లు, డాక్టర్లను కొట్టారు'' " ఇది ఏమి రాజ్యం " అని సిపియం పార్టీ సభ్యుడు ఎం. ఏ. గఫూర్ నినాదం చేసారు)

శ్రీ ఇ. రాజేందర్(కమలాపురం)ః సార్, గ్రామీణ ప్రాంతంలో పశువులకు చాలా ఇబ్బంది అవుతుంది.

డా. కె. నగేష్ (ఆలేరు)ః పేరి విజన్ కోసం ధర్నా చేస్తున్న వెటర్నరీ డాక్టర్లపై కేసులు పెట్టారు.

మిస్టర్ స్పీకర్ః డా. నగేష్ గారు will you kindly listen to me గౌరవ సభ్యులకు నా రెక్వెస్టు ఏమిటంటే క్వశ్చన్ ఆవర్ తొందరగా పూర్తి అయిపోతే జీరో ఆవర్‌లో మీరు రెయిజ్ చేయ్యవచ్చు. Definitely you can raise it in zero hour. Please sit down.

( '' పశువులను కొట్టినట్లు, డాక్టర్లను కొట్టారు'' " ఇది ఏమి రాజ్యం " అని సిపియం పార్టీ సభ్యుడు ఎం. ఏ. గఫూర్ నినాదం చేసారు)

శ్రీ ఇ. రాజేందర్ః సార్, పే రివిజన్ కోసం ధర్నా చేస్తున్న పశువైద్యులపై కేసులు పెట్టారు.

MR. SPEAKER: Almost three to four political parties have given the same Adjournment Motion. You make a mention during Zero Hour. You await Government reaction.

(INTERRUPTIONS)

ఉ.8.40

(టీచర్లు, వెటర్నరీ ఉద్యోగులపై లాఠీ చార్జి. హక్కులకు తావు లేదు. ప్రజాస్వామ్యానికి తావు లేదు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి. పిఆర్‌సి ఇన్‌టెరిమ్ రిలీఫ్ ఇవ్వండి అని వ్రాసి ఉన్న ప్లకార్డులను తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రదర్శిస్తూ , పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

డా.కె. నగేష్ ః గ్రామీణ ప్రాంతాల్లోని వెటర్నరీ హాస్పిటల్స్‌లో డాక్టర్లు లేరు. అందువల్ల పశువులకు జబ్బులు వస్తే చాలా ఇబ్బంది అవుతోంది.

శ్రీ.చాడా వెంకటరెడ్డి(ఇందుర్తి)ః పశువుల డాక్టర్లను చాలా అన్యాయంగా, దారుణంగా కొట్టారు. వారికి గాయాలు అయ్యాయి. పశువుల డాక్టర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఎలా? అసలు తప్పు ఎవరిది?

మిస్టర్ స్పీకర్ః లీడర్, డిప్యూటీ లీడర్ మీరిద్దరే మాట్లాడుకుంటే ఎలా? మీరిద్దరూ నేను చెప్పేది వినండి. My request is you raise in Zero Hour. You will be given an opportunity. మీరు చెప్పిన అంశాలన్నీ రికార్డులో ఉంటాయి. మీరు నిన్న ఒక్క ప్రశ్నైనా జరిగేది అన్నారు. మీరు ఈ విధంగా ఉంటే ఈ రోజు ఒక్క ప్రశ్న అయినా జరుగుతుందా? మీరు చెప్పండి వెంకటరెడ్డిగారూ, నర్సింహయ్య గారూ, గఫూర్ సాబ్, గౌరవ సభ్యులరా ఏమిటిది? ఈ అంశంపై మీరు జీరో అవర్‌లో రేయిజ్ చేయండి. మీరు ఈ విధంగా చేస్తే హౌస్‌ను ఏ విధంగా టేక్ అప్ చేయాలి?

శ్రీ ఎం. ఏ. గఫూర్(కర్నూలు)ః డాక్టర్లను పశువులను కొట్టినట్లు కొట్టారు. ఇది న్యాయమా? రేపు మమ్మల్ని కూడా కొడతారు. ఈ రాజ్యాన్ని పరిపాలించేది మనుషులేనా?

(INTERRUPTIONS FROM SRI ASADUDDIN OWAISI)

MR. SPEAKER: That issue can be handled. We can find a reasonable solution provided the House is in order.

(పోడియం దగ్గర నిలబడి ఉన్న ప్రతిపక్ష సభ్యులు అంతరాయాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు)

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం)ః డాక్టర్లను నడి బజారులో ఈడ్చుకెళ్లి కొట్టారు. అది చాలా అన్యాయం. దానికి మాకు సమాధానం కావాలి.

మిస్టర్ స్పీకర్ః జీరో అవర్‌లో మీ డిమాండ్‌ను మెన్షన్ చేయండి. You put forward your demand in Zero Hour.

Question No. 9906 (81) is withdrawn as requested by the Member.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## దేవాదుల ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నెం . 82(9873)

సర్వశ్రీ కడియం శ్రీహరి(స్టేషన్‌ఘన్‌పూర్), వి.నరేందర్ రెడ్డి(మహబూబాబాద్), ఎస్.మారుతి(చొప్పదండి), నాగం జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూల్), కె.హరీశ్వర్ రెడ్డి(పరిగి), తలసాని శ్రీనివాస యాదవ్(సికింద్రాబాదు) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాధానం తెలియజేస్తారా:

అ. దేవాదుల ప్రాజక్టు క్రింద సాగులోకి తీసుకువచ్చే ఆయకట్టు విస్తీర్ణం ఎంత?

ఆ. ప్రతిపాదిత ఆయకట్టుకు ఏవేని సవరణలు చేయడం జరిగిందా, దేవాదుల పాజెక్టు మొదటి దశను ఎప్పటిలోగా పూర్తిచేయడం జరుగుతుంది?

ఇ. దేవాదుల ప్రాజక్టు ప్రతి ట్రెయిల్ రన్‌లోనూ నాణ్యతాలేమి కారణంగా పైపులు విరగడంగానీ లేదా లీకేజీ జరగడం గానీ గమనించిన మాట వాస్తవమేనా?

ఈ. అయితే, బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యకు సంబంధించిన వివరాలు ఏమిటి ?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య ):**

అ. జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల సాగునీటి పథకం క్రింద 6,21,000 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణాన్ని అభివృద్ధి చేయడమవుతుంది.

ఆ. అవునండీ.

1వ దశ పైపులైను పనులు, పంప్ హౌజ్‌లు పూర్తయ్యాయి. 20,000 ఎకరాల విస్తీర్ణానికి 2008, అక్టోబరు నెలలోనూ, 45,000 ఎకరాల విస్తీర్ణానికి 2008, డిసెంబరు చివరి నాటికి నీటిని విడుదల చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

ఇ. లేదండీ.

అయితే, 2 వదశ పైప్‌లైను వేయడానికి ఉపయోగించిన భారీ యంత్రాలు తగిలిన కారణంగా ఎయిర్ వాల్వులు దెబ్బతినడం, ఎయిర్ వాల్వు పార్టులను అపహరించుకొని పోవడం, ఎయిర్ వాల్వులను, అదనపు మ్యాన్‌హోల్ జాయింట్‌ను సరిగా అమర్చకపోవడం వంటి కారణాల వల్ల ట్రెయల్ రన్ సందర్భంగా లీకేజి జరిగినట్లు గుర్తించడమయింది.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అయితే, ట్రెయిల్ రన్ సందర్భంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్య తీసుకోవడమయింది.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం సంతృప్తికరంగా లేదు. రెండవది, వాస్తవాలకు దగ్గరగా కూడా లేదు. దేవాదుల ప్రాజక్టు మొదటి దశ పనుల్ని 2004, జనవరిలో ప్రారంభించడం జరిగింది. అగ్రిమెంటు ప్రకారం 18 మాసాల్లో మొదటి దశ పనులు పూర్తి చేయవలసి ఉంది. అంటే 2005లో మొదటి దశ పనులు పూర్తి చేయాలి. కాని కాంగ్రెస్ పార్టీ 2004లో అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ యొక్క కంట్రాక్టరుకు 2005లో పూర్తి చేయవలసిన పనుల్ని 2007 వరకు టైమ్ ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. మళ్లా, 2008 వరకు టైమ్ ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు, అదే విధంగా భారీ నీటిపారుదల శాఖామాత్యులు అనేక సందర్భాల్లో 2006 డిసెంబరులో దేవాదుల మొదటి దశ పూర్తవుతుందని, 2007 ఖరీఫ్‌కల్లా నీళ్లు ఇస్తామని, 2007 డిసెంబరు కల్లా పనులు పూర్తి చేస్తామని, మరొకసారి 2008 ఖరీఫ్‌లో నీళ్లు ఇస్తామని, మళ్లా ఇప్పుడు 2008 అక్టోబరు-డిసెంబరు వరకు వెళ్లింది. అంటే ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల , కంట్రాక్టర్లపైన అజమాయిషీ లేకపోవడం వల్ల షెడ్యూల్ ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అని పర్యవేక్షించడంలో లోపం వల్ల ఈ ప్రాజక్టును పూర్తి చేయడంలో ఆలస్యమవుతోంది. వాస్తవంగా, రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటి శాసనసభ సమావేశాల్లోనే రెండు సంవత్సరాల్లో 8 ప్రాజక్టులు పూర్తి చేస్తామని చెప్పింది. ఆ రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్న ప్రాజక్టుల లిస్టులో దేవాదుల ప్రాజక్టు మొదటి దశను వాళ్లు ఇన్‌కార్పొరేట్ చేయడం జరిగింది. నాలుగున్నర సంవత్సరాలు అయిపోయింది. ఇంతవరకు దేవాదుల ద్వారా ఒక్క ఎకరానికి కూడా సాగునీరు రాలేదు. ఇక రెండవది, ఇప్పటి వరకు దాదాపు 12సార్లు ట్రయిల్ రన్ నిర్వహించారు. దేవాదుల ప్రాజక్టులో విచిత్రం ఏమిటంటే, ముందుగా రెండు మోటార్లు ఇన్‌టేక్ దగ్గర అమరిస్తే, గోదావరి వరదలు వచ్చి, ఆ రెండు మోటార్లు మునిగిపోయాయి. వాటిని తిరిగి రిపేర్స్ కోసం బ్రెజిల్‌కు పంపిస్తే, అవి తిరిగి రావడానికి ఒక సంవత్సరం పట్టింది. అయితే ఇప్పుడు ప్రతి ఇన్‌టేక్ దగ్గర, ప్రతి ఆఫ్ టేక్ దగ్గర రెండు, రెండు మోటార్లు అమర్చి, ట్రయల్ రన్ చేయవలసిన అవసరం ఉంది అధ్యక్షా. అయితే ఇప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం రెండు మోటార్లను ఇంతవరకు ఎనర్జైజ్ చేయకుండా, ఒక మోటారుతోనే ట్రయల్ రన్ చేసింది. ఒక మోటారు పంపు చేసే కెపాసిటీ 5 కుమెక్స్. 5 కుమెక్స్ మోటారుతో ఇప్పటికి 12సార్లు ట్రయల్ రన్ చేస్తే, 12 సార్లూ పైపులు పగిలిపోవడం, లీకేజ్ కావడం జరిగింది. అయితే ఇక్కడ ఇచ్చిన సమాధానంలో ఏం చెపుతున్నారంటే జాయింట్ వాల్వ్స్ సరిగా అమర్చలేదని, రెండవ దశ మీద పనులు చేస్తున్న జె.సి.బి. వచ్చి దీనికి తగిలిందని మంత్రిగారు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. నాణ్యతా లోపం వల్ల ఎక్కడయితే పైపులు జాయింట్ చేశారో, ఎక్కడయితే ఏయిర్‌వాల్వ్స్ ఉన్నాయో, ఎక్కడ అయితే మ్యాన్‌హోల్స్ పెట్టి ఉన్నాయో అక్కడ ఈ లీకేజీలు వచ్చాయి. నేను మీ ద్వారా మంత్రిగారిని ఒకటే అడుగుతున్నాను -- ఒక మోటారు ద్వారా 5 కుమెక్స్ వాటర్‌నే మనం పంపు చేస్తే, ఆ ప్రెజర్‌కు తట్టుకోలేకే పైపులు లీక్ అవుతున్నాయే, రేపు రెండు మోటార్లు, అంటే ప్రతి మోటారు ద్వారా 5 కుమెక్స్‌ల మొత్తం 10 కుమెక్స్‌ల వాటర్‌ను, రెండు మోటార్లను ఎనర్జైజ్ చేసి పంపు చేసినట్లయితే, 5 కుమెక్స్ కూడా తట్టుకోలేని పైపులు 10 కుమెక్స్‌ల ప్రెజర్‌ను తట్టుకుంటాయా అని అడుగుతున్నాను. సార్, ఇంకొక ప్రశ్న ఇవ్వాళ ప్రధానంగా ఎవరయితే కంట్రాక్టు తీసుకున్నారో, ఆ కంట్రాక్టరు ప్రభుత్వంతో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఆ షెడ్యూల్ లోపల ఎవరూ పనులు చేయడం లేదు. పైపెచ్చు, ప్రభుత్వం మాత్రం వాళ్లకు టైమ్ ఎక్స్‌టెండ్ చేసుకుంటూ పోతున్నది. అదే విధంగా భూసేకరణ సమస్య ఉంది. రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. ప్రధానంగా ధర్మసాగర్ రిజర్వాయర్ కింద 840 ఎకరాలను రైతులు కోల్పోతున్నారు. దానికి గాను రైతులకు నష్టపరిహారం ఇస్తామని చెప్పి మంత్రిగారు హామీ ఇచ్చి వచ్చారు. దానికి సంబంధించి Three Men Committee వేశారు. ఆ కమిటీ తన రిపోర్టును ప్రభుత్వానికి పంపించి ఆరు నెలలు అయింది. దాని మీద ఇంతవరకు నిర్ణయం జరగలేదు. అదే విధంగా

కంట్రాక్టర్ల మీద రాష్ట్ర ప్రభుత్వానికి గాని, అధికారులకు గాని అజమాయిషీ లేదు. తద్వారా ఈ యొక్క ప్రాజక్టు ఆలస్యం అవుతోంది. కాబట్టి ఖచ్చితంగా ఎప్పటివరకు ఈ ప్రాజక్టును పూర్తి చేస్తారు? షెడ్యూల్ లోపల పనులు చేయనందు వల్ల కంట్రాక్టర్ల మీద మీరు తీసుకుంటున్న చర్యలేమిటి? లిక్విడేటేడ్ డామేజెస్‌ను వారి దగ్గర నుండి కలెక్టు చేసే ఆలోచన ఉందా? రైతులకు ఎప్పటిలోగా నష్టపరిహారం చెల్లిస్తారో స్పష్టంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను....

ఉ.8.50

మిస్టర్ స్పీకర్ : మిసెస్ ఉమా మాధవరెడ్డిగారూ.....

శ్రీ కడియం శ్రీహరి : సార్, నేను ఇంకా పూర్తి చేయలేదు.

మిస్టర్ స్పీకర్ : మిసెస్ ఉమా మాధవరెడ్డిగారూ.....మీరు మాట్లాడకపోతే, వేరే వాళ్లకు అవకాశం వెళ్లుతుంది...

(శ్రీ కడియం శ్రీహరి, డా.ఎన్. జనార్దన రెడ్డిల నుండి అంతరాయం)

ప్రతాపరెడ్డిగారూ.....

శ్రీ కడియం శ్రీహరి : సార్, క్వశ్చన్ మాది. నేను పూర్తి చేయడానికి కొంచెం సమయం ఇవ్వండి.

శ్రీ కె. ప్రతాపరెడ్డి (చేర్యాల): అధ్యక్షా, దేవాదుల ప్రాజక్టు ద్వారా, చేర్యాల, జనగామ ప్రాంతాలకు ఫేజ్ 2 ద్వారా సాగునీరు ఇస్తామన్నారు. దాని కొరకు ఇ.పి.సి. విధానాన్ని అవలంభించారు. దాని ప్రకారం కంట్రాక్టరుతో అగ్రిమెంట్ చేసుకోవడమయింది. ఫేజ్ 2 వర్కులు....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి ) మీకు ఏం కావాలి? సమాధానం కావాలా, వద్దా?

శ్రీ కె. ప్రతాపరెడ్డి : పోయిన సంవత్సరం నవంబరు కల్లా ఫేజ్ 2 వర్కులు పూర్తి చేసి, చేర్యాల, జనగామ ప్రాంత రైతులకు సాగునీరు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాని కంట్రాక్టరు సకాలంలో పనులు పూర్తి చేయకపోవడం వల్ల ఇంత వరకు ఆ ప్రాంత రైతులకు సాగునీరు లభించలేదు. సకాలంలో పనులు పూర్తి చేయని కారణంగా కంట్రాక్టరు నుండి లిక్విడేటెడ్ డామేజెస్ ఏమైనా మీరు వసూలు చేశారా? చేస్తే ఎంత చేశారు? ఒకవేళ చేయకపోతే ఎందుకు చేయడం లేదు? ఇ.పి.సి. విధానంలో ఆ విధంగా వసూలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అదే విధంగా ఫేజ్ 2 పనుల్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? చేర్యాల, జనగామ ప్రాంత రైతులకు సాగునీరు ఎప్పటిలోగా ఇస్తారు? మూడవది, ఫేజ్ 2 పనులు నాణ్యతా లోపంతో జరుగుతున్నాయి. చాలాసార్లు కంప్లయింట్ చేయడమయింది. ముఖ్యమంత్రి చేర్యాల నియోజకవర్గంలోని అయినాపూర్ దగ్గర ఒక రిజర్వాయర్ శంకుస్థాపన సందర్భంగా వచ్చినపుడు స్థానిక ఎమ్.ఎల్.సి. కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. వారు పది రోజుల్లో ఒక కమిటీని వేసి, ఎంక్వయిరీ జరిపిస్తామన్నారు. కాని ఇంతవరకు కమిటీ వేయలేదు, విచారణ జరిపించలేదు. ఇప్పటికి నెల రోజులయింది.

ఇంతవరకు కమిటీని వేయలేదు. నాణ్యతా లోపంతో పనులు జరుగుతున్నాయని చెప్పడానికి ఒకటే నిదర్శనం అధ్యక్షా. పోయిన సంవత్సరం పైపులు లీక్ అయిన సందర్భంగా ఒక సి.ఇ.ని, ఎస్.ఇ.ని, ఇద్దరు ఇ.ఇ.లను ట్రాన్స్‌ఫర్ చేశారు. కాని పరోక్షంగా పనులు నాణ్యతగా జరగడం లేదని ప్రభుత్వం ఒక వైపు ఒప్పుకుంటూ, మరొక వైపు నాణ్యతాపరంగా జరుగుతున్నాయని చెప్పడం ఎంతవరకు సమంజసం? అదే విధంగా ఈ ప్రాజక్టులో సాంకేతిక లోపాలు కూడా చాలా ఉన్నాయి. గోదావరి దగ్గర ఎక్కడయితే ఇన్‌టేక్ ఉందో, అక్కడ బ్యారేజ్ నిర్మించవలసిన అవసరం ఉంది. 171 కంటూరు లెవల్‌లో పంపు హౌజ్ ఉంది. దాంట్లోకి నీళ్లు రావాలంటే అక్కడ బ్యారేజ్ కట్టాలి. ఆ విషయాన్ని అధికారులు ఎప్పుడు గుర్తించారు అధ్యక్షా? పనులు పూర్తి అయిన తర్వాత, నీళ్లు ఇస్తున్నామని చెప్పి, పంపులు స్టార్ట్ చేసినపుడు బ్యారేజ్ కట్టాలని నిర్ణయిస్తారా అధ్యక్షా? ఇంతకంటే లోపాలు ఇంకా ఏం చెప్పాలి? దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీహరిగారు నాకు మంచి మిత్రులు...

(సభలో నవ్వులు)

అది కూడా తప్పేనా? మిత్రుల్లో అత్యంత దగ్గరి మిత్రులు. అయితే ప్రశ్నలు అడిగితే పరవాలేదు కాని, నేను వాస్తవాలకు విరుద్ధంగా చెప్పానని ఆరోపణలు చేస్తున్నారు. నేను ఇచ్చిన సమాధానానికి కట్టుబడి ఉన్నాను. ఇందులో వాస్తవానికి విరుద్ధంగా ఏదీ లేదు. అది మొదటి జవాబు. తర్వాత, 2004 లో వాళ్లు పునాది రాయి వేసి పోయారని చెప్పారు. అది కూడా నూటికి నూరు పాళ్లు నిజం. అందులో ఏ మాత్రం అవాస్తవం లేదు. కాని 18 మాసాల్లో పూర్తి చేస్తామని టెండర్లు పిలిచారు. 2004 జనవరి అంటే, బహుశా ఆ సంవత్సరం ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగి ఉంటాయి, ఆ సమయంలో అది చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారి ఆరోపణ ఏమిటంటే, పర్యవేక్షణ లేదని, నిర్లక్ష్యం చేస్తున్నారనే మాట మాట్లాడుతున్నారు. సార్, నిర్లక్ష్యమో, పర్యవేక్షణ లేదో అనే వివరాలు నేను చెప్పిన తర్వాత వారికి అర్థమవుతుంది. రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని తలపెట్టిన 8 ప్రాజక్టుల్లో ఈ ప్రాజక్టును మేము గుర్తించి చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నాలు మొదలుపెట్టాము. అయితే ట్రయల్ రన్‌లో పైపులు పగిలిపోతున్నాయి, నేను సభను తప్పుదోవ పట్టిస్తున్నాననే మాట అన్నారు. నా సమాధానం ఇంగ్లీషులో కాని, తెలుగులో కాని స్పష్టంగా ఉంది. దయచేసి దాన్ని మరొకసారి చదవమని కోరుతున్నాను. ఈ ప్రాజక్టుకు 2004 జనవరిలో పునాది రాయి వేసి, 18 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పి దానికి అంకురార్పణ చేసింది గత ప్రభుత్వంలో వారే....

శ్రీ కె. శ్రీహరి : పునాది రాయి కాదు, ఆ రోజున అగ్రిమెంట్ అయింది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అది కూడా వారే చెపుతున్నారు. చాలా సంతోషం. నేను ఏదో చిన్న పొరపాటు చేశాను. 2004 జనవరిలో పునాది రాయి వేశారని చెప్పాను. అది తప్పే అధ్యక్షా. ఆ రోజున అగ్రిమెంట్ అయిందని వారంటున్నారు. సంతోషం. నన్ను కరెక్టు చేశారు. కాని పునాది రాయిని అంతకు రెండు, మూడు సంవత్సరాల ముందే వేశారు. అంటే మీకు అర్థమయిందా అధ్యక్షా? పునాది రాయి వేసిన తర్వాత ఎన్ని సంవత్సరాలకు టెండరు పిలిచారు? టెండరు పూర్తి చేసి, అగ్రిమెంట్ కుదిరిన తర్వాత 18 నెలల్లో పూర్తి చేస్తామన్న వాళ్లు పునాది రాయిని, పూజారిని హెలికాప్టర్‌లో తీసుకుని వచ్చే పరిస్థితుల్లో 18 నెలల్లో పూర్తి చేస్తామన్నారు అధ్యక్షా.

ఉ. 9 . 00

అక్కడ రోడ్ సౌకర్యం కూడా లేదు . 25 కిలోమీటర్లు దట్టమైన అటవీ ప్రాంతం ఇది . దానికి ఫైల్డ్ శాంక్చ్యుయరీ అనువతి గానీ , అటవీ శాఖ అనుమతి గానీ తీసుకోలేని పరిస్థితిలో 18 నెలల్లో పూర్తిచేస్తామని చెప్పారు . చాలా దురదృష్టకరం . ఇంకా ఆలస్యం జరుగుతున్నది . నేను కాదని అనడంలేదు . 16 జూన్, 2001 కంటే టెండర్లు పిలిచేదానికి రెండున్నర సంవత్సరాల ముందే ........... వినకుండా ఉంటే నేనేమి చేస్తాను . 135 కిలోమీటర్ల పైప్‌లైన్ ఇంత పొడవైన పైప్‌లైన్ , ప్రెషరైజ్డు సిస్టం ఎక్కడా లేదు . ఈ పైప్‌లైన్ ప్రతి రెండు మీటర్లకు ఈ పీటు జాయింట్ చేయడంతో పాటు, ప్రతి రెడు మీటర్లకు పైప్‌లైన్ కలిపే జాయింట్ చొప్పున నూట ముప్పయ్యైదున్నర కిలోమీటర్లు దాదాపు ఒక లక్ష 35 వేల 500 జాయింట్లు ప్రతి రెండు మీటర్లకు రెండు చొప్పున ఉన్నాయి . మొత్తం పైప్ పొడవునా ఇది సుమారు 682 కిలోమీటర్లు పైచిలుకు వెల్డింగ్ ఉంది . అదే రకంగా చేశారు . ఇందులో నేను క్యాటగరికల్‌గా ఇక్కడ బాధ్యతాయుతంగా ఒక మాట చెబుతున్నాను . ఈ వెల్డింగ్ జాయింట్ అక్కడ లీకేజ్ ఉందా అనేది ఒక అంశం . పైప్ పగిలిపోయిందని చేసే ఆరోపణలలో వాస్తవం లేదని తెలియజేస్తున్నాను . రెండవ అంశం ఇంత పొడవైన పైప్‌లైన్ కు సంబంధించి వెల్డింగులో వేరియోగ్రఫీ టెస్ట్ , హైడ్రో టెస్ట్, అల్ట్రా సౌండ్ టెస్ట్ చేసి దీంట్లో లీకేజ్‌కి కారణాలు అందులో చాలా స్పష్టంగా ఉంది . భారీ యంత్రాలు తగలిన కారణంగా , సెకండ్ ఫేజు పైప్‌లైన్‌కు, ఫస్ట్ ఫెజు పైప్‌లైనుకు సమాంతరంగా ఉందనే విషయం ఒకటి , ఇది హెవీ మెషినరీ రెండవ పైప్‌లైన్ వేసే సందర్భంలో ఎయిర్‌వాల్వ్‌లను తాకడం వలన అది బెండ్ కాబడి వచ్చిన లీకేజ్, రెండవది ఎయిర్‌వాల్వ్ పార్టులను దొంగతనం చేయడం వలన మెషినరీ స్టీలు ధరలు పెరిగిన నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఉన్న కొంతమంది సుమారు 13 మంది కొంత తరలించుకొ పోతే ఇప్పటికివరకు ఇద్దరిపైన కేసులు పెట్టాము . మూడవది ఎయిర్‌వాల్వ్ కు సంబంధించి అదనపు హోల్‌జాయింట్ సరిగా అమర్చలేని కారణంగా లీక్ అయింది తప్ప వేరేవిధంగా కాదు . మీరు అడిగింది నాకు అర్థం కానేకాదు . నేను చెప్పింది మీరు వినరు . దానికి నేనేమి చెప్పేది . ఇవన్నీ పత్రికలలో ఎప్పుడయితే లీకేజివలన పైపులు పగిలిపోయాయని వచ్చిందో, వారిని అక్కడకు తీసుకునివెళ్లి చూపించితే అక్కడ నీళ్లు వదిలి ఒక అవగాహన అక్కడి ఇంజనీర్లు కలిగించారు . మరమ్మతుల కోసం చేపడుతున్న చర్యలు వివరించి, లీకేజ్ కాదు, లోపాలు సరిచేస్తున్నాము.. లీకేజ్ ప్రచారం మీడియా వలన వచ్చింది . పైపులు పగిలిపోయినాయి, లీకేజ్ అయింది అంటే ఒక్కటికూడా పగిలిపోలేదని చెబుతున్నాను . వినకుండా మళ్లీ మాట్లాడుతున్నారు . మీకు లీకేజ్‌కి క్వాలిటీకి అవగాహన లేకపోతే నేనేమి చేస్తాను . ఇక తరువాత గోదావరి ఫ్లడ్స్ వలన అక్కడ దింపిన మోటార్లు వరదలలో దెబ్బతిన్న మాట వాస్తవం . వీటిని రిపేర్ చేయించడం జరిగింది . రెండు మోటార్లను ఎనర్జైజ్ చేయాలనే విషయం వాస్తవమే . ఇప్పటికి ఒక్క మోటారుతోనే ట్రయల్‌రన్ జరిగింది . దీనికి కారణం 220 కెవి టవర్ లైన్ నిర్మాణం లో వచ్చిన ఇబ్బందులను తొలగించడం వలన అది ఈనాటి వరకు పూర్తయింది . మరొక వారంరోజులలో పూర్తిస్థాయి ఎలక్ట్రికల్ సప్లయి ఉంటుంది కాబట్టి రెండవ మోటారు కూడా రిపేరు చేసే అవకాశం ఉంటుంది .

MR. SPEAKER: Will the Pipe take that load when two Motors are on? That is their question.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః ఒప్పందాల మేరకు 14 నుండి 16 మిమీ మందం కలిగిన పైపులు వేయాల్సి ఉన్నా కూడా కొన్ని చోట్ల 18 మిమీ మందం కలిగిన పైపులు వేశారనేది యదార్థం . ఇది సాంకేతికంగా ఆలోచించాల్సిన విషయం . రెండవదానికి ప్రెషర్‌కు తట్టుకుంటుందా అనేది వారే సమాధానం చెప్పాలి . ఎందుకంటే మొదటిదశ వారి కాలంలో డిజైన్ చేసి పెట్టారు . ఇప్పుడు మేము టెస్ట్ చేస్తున్నాము . టెస్టింగ్ లోపల ఇంతపొడవైన పైప్‌లోపల ఎక్కడ లీకేజ్ లేదని చెప్పిన తరువాత రెండవమోటారు నిలుస్తుందా అంటే వారు ఏ రకంగా డిజైన్ చేశారో వారు కూడా ఒకసారి వివరిస్తే బాగుంటుంది .

ప్రతాపరెడ్డిగారు లిక్విడేటెడ్ డ్యామేజ్ గురించి అడిగారు . ధర్మసాగర్ గురించి అడిగారు . ల్యాండ్ ఎక్విజిషన్‌పైన సమస్య ఉంది . 1934 లో నాటికి సేకరించిన భూమి పూర్తిసాయిలో ధర్మసాగర్‌లో నీళ్లు లేనందున, అక్కడ రైతులు ఆ భూమిని వ్యవసాయం చేసుకుంటున్న నేపథ్యంలో ఇప్పుడు దానిని బలోపేతం చేయడానికి, ఎక్కువనీరు నింపడానికి చేస్తు న్న ప్రయత్నంలో ప్రభుత్వం వారి ఆందోళనను గుర్తించి 1934 నుండి నష్టపరిహారం చెల్లించినప్పటికీ కూడా ఇన్ని సంవత్సరాలు సేద్యం చేసుకుంటున్నారు అనేదానికి ప్రత్యేకంగా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో కమిటీ ఏర్పాటు చేసినపుడు వారు రిపోర్టు ఇచ్చారు . ఈ రిపోర్టు లా డిపార్ట్‌మెంట్, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వద్ద పూర్తయింది . చివరిదశలో ఉంది . ఈ 840 ఎకరాలకు ఆ రిపోర్టు ఆధారంగా నష్ట పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది . ల్యాండ్ ఎక్విజిషన్ సమస్య ఉందనేది వాస్తవం . అది ఆనాడు, ఈనాడు కూడా ఉంది . అటవీశాఖకు సంబంధించిన దాంట్లో చాలా ఆలస్యం జరిగినమాట వాస్తవం . గౌంవమంత్రిలు ప్రతాపరెడ్డిగారు లిక్విడేటెడ్ డ్యామేజ్ గురించి అడిగారు . ఈ కారణాల వలన డ్యామేజ్ అయింది కాబట్టి ఇప్పటివరకు లిక్విడేటెడ్ డ్యామేజ్ వసూలు చేయలేదు . రెండవ ఫేజు క్వాలిటీ పూర్‌గా ఉందని అక్కడ చెరువు నిర్మాణంలో ఉందని , దానికి కమిటీ వేయాలని ఆదేశించాను . కమిటీ త్వరలో పరీక్షించి రిపోర్టు ఇచ్చిన తరువాత తప్పకుండా బాధ్యులైన వారిపైన చర్య తీసుకుంటాము కాంతాలపల్లి వద్ద టెక్నికల్ ఇబ్బందులు అనే విషయం తీసుకుని వచ్చారు . ఇది సాంకేతిక పరమైన అంశం . దేవాదుల దగ్గర ఎక్కడయితే పంపింగ్ ప్రారంభం అవుతుందో అక్కడ 120 రోజుల వరకు నదీప్రవాహం ఉంటుందనీ, దాని అప్రోచ్ ఛానల్ ద్వారా నీరు తీసుకునే అవకాశం ఉందనీ, గతంలో ఈ ప్రతిపాదన వచ్చినపుడు, బ్యా రేజ్ నిర్మాణానికి గతంలో ఆలోచించలేదు . కానీ ఇప్పుడు ఉన్న ప్రాంతానికి క్రింద కాంతాల పల్లి దగ్గర సర్వే చేస్తున్నాము . దీనివలన కొంత నీరు నిలుపుకోవడమే కాకుండా, ఇతర అవసరాలను దృష్టిలో పెట్టుకుని కాంతాలపల్లి సర్వేపనులు ఆదేశించామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను .

శ్రీ కడియం శ్రీహరి ః సార్, నేను స్పెసిఫిక్‌గా ప్రశ్న అడుగుతున్నాను . నేను అడిగిన ప్రశలకు నేరుగా సమాధానం చెప్పాలని కోరుతున్నా ను . ధర్మసాగర్ రిజర్వాయరు లో 840 ఎకరాల భూమిని రైతులు కోల్పోతున్నారు . గత 65 సంవత్సరాలుగా వారు సాగులో ఉన్నారు . అక్కడి

రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని మంత్రిగారే స్వయంగా ఒప్పుకున్నారు . రిపోర్టు వచ్చింది . దానికనుగుణంగా ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు, ఇపుడు రిపోర్టు ఆధారంగా అంటున్నారు . రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తామని ఆనాడు ఏదయితే హామీ ఇచ్చారో, ఈ సభ ద్వారా తిరిగి మళ్లీ దానిపై హామీ ఇవ్వాలని కోరుతున్నాను . కాంట్రాక్టరుతో ఎగ్రిమెంట్ చేసుకున్నపుడు, వారు ఆ ప్రకారంగా పనులు చేయనపుడు వారి దగ్గర నుండి లిక్విడేటెడ్ డ్యామేజెస్ వసూలు చేయాలి . ప్రభుత్వం వారికి కావలసిన భూమి అందించలేకనో, వారికి కావలసిన మెటీరియల్ అందించలేకనో టైం పెంచినపుడు ఆ విధంగా డ్యామేజెస్ వసూలు చేయాల్సిన అవసరం లేదు . మొదటి దశ పనులు హిందూస్థాన్ కనస్ట్రక్షన్స్ కిర్లోస్కర్ కంపెనీ జాయింట్ వెంచర్‌కు ఇచ్చాము . జూలై, 2005 లో మొదటిదశ పనులు పూర్తిచేయాలి . మొదటి ఎక్స్‌టెన్షన్ 2007 మార్చి 31 వరకు ఇచ్చారు . మళ్లీ 31 మార్చి 2008 వరకు ఆ టైం పెంచారు . ముఖ్యమంత్రిగారు వరంగల్‌కు వచ్చి దేవాదుల ప్రాజెక్టు పనులు సమీక్షించి 2007 డిసెంబరు లోగా దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తిచేసి వరంగల్ జిల్లా రైతాంగానికి సాగునీరు అందిస్తామని అన్నారు . 2007 డిసెంబరు వచ్చింది . 2008 ఖరీఫ్‌కు ఇస్తామని పొన్నాల లక్ష్మయ్యగారు చెప్పారు . ఒకవైపు హిందూస్థాన్ కనస్ట్రక్షన్ కంపెనీ వారికి రెండుసార్లు టైం ఎక్స్‌టెండ్ చేశారు .

ఉ.9.10

ఇక్కడ కూడా టైమ్ ఎక్స్‌టెన్షన్ చేశారు. 30 మాసాలలో పూర్తి చేస్తామన్నారు. వారు పూర్తి చేయకపోతే టైమ్ ఎక్స్‌టెన్షన్ చేశారు. ' కాగ్ ' నివేదికలో ఒక విషయం పొందుపరచారు. 31 మార్చ్ 2007కి సమర్పించిన కాగ్ నివేదికలో ఒక విషయం చెప్పారు. The works under page 1 of Devadula Lift Irrigation Scheme was awarded during January, 2004 to a Contractor to complete the same in 18 months i.e., by 7th July, 2005 and extension of time was granted up to 31-3-2007. అది ఫస్ట్ ఎక్స్‌టెన్షన్. But the work was not completed even by the extended period. ఇది ఒకసారి వినాలి. Extension of time was granted by the Government subject to levy of liquidated damages as per the Rules and Clauses of the agreement. The department collected liquidated damages of Rs. 35.58 crores for the period from 8-1-2004 to 30-06-06 but the same was not recovered. కాగ్‌వారు చాలా స్పష్టంగా చెప్పారు. వారుటైమ్ ఎక్స్‌టెన్షన్ చేసినప్పుడు అందులో ఈ క్లాజ్ పెట్టారు. స్పెసిఫిక్ క్వశ్చన్ ఏమిటంటే...

( అంతరాయం )

MR.SPEAKER : You have emphasized enough on that. Now can you move your next question.

శ్రీ కె. శ్రీహరిః నాన్ రికవరి ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్అని కాగ్ రిపోర్ట్‌లో ఉంది. వీరు చేసిన పేమెంట్‌కి రు.7.37 కోట్లు కాంట్రాక్టర్ నుండి ఇన్‌కమ్‌ట్యాక్స్ కలెక్ట్ చేయలేదు. కాబట్టి దానిని రికవరి చేయమని చెప్పారు. పైపెచ్చు లిక్విడేటర్ డ్యామేజెస్ కలెక్ట్ చేయకుండా ఆ కాంట్రాక్టర్‌కి అదనంగా షెడ్యూల్ ప్రకారంగా పని చేయకున్నా కాస్ట్ ఎస్క్‌లేషన్స్‌కు సంబంధించి రు.120 కోట్లు అదనంగా దోచిపెట్టడానికి ప్రతిపాదనలు తయారుచేశారు. దయచేసి రోశయ్యగారు నా మాట వినాలని తమ ద్వారా కోరుతున్నాను. కాగ్ నివేదికలో పొందుపరచిన విధంగా లిక్విడేటర్ డ్యామేజెస్ కలెక్ట్ చేస్తారా, లేదా? ఇన్‌కమ్‌ట్యాక్స్ రికవరి చేస్తారా లేదా? వారికి అదనంగా రు.125 కోట్లు దోచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ ఉద్దేశ్యం ఏమిటి? మూడవది, ఈ

రోజు రెండు మోటార్స్ ఇంతవరకూ ఎనర్జైజ్ చేయలేదు. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కి 220 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణం ఇంతవరకూ పూర్తి కాలేదు. దానికి డెడెకేటెడ్ పవర్‌లైన్ లేదు. దానికి డెడికేటెడ్ పవర్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వాస్తవంగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల డ్యామేజెస్ కలెక్ట్ చేయకపోవడంవల్ల జాప్యం జరుగుతోంది. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటరే, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, ఈ ఖరీఫ్‌లో నీరు ఇవ్వవలసినదే. ఇంకా చాలా పనులు మిగిలి ఉన్నాయి సభను జిల్లా రైతాంగాన్ని తప్పుదోవ పట్టించకుండా ఎప్పటిలోగా చేస్తారో సమాధానం చెప్పాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎ.ఉమా మాధవరెడ్డి(భువనగిరి): అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని ఆలేరు, భువనగిరి ప్రాంతాలకు ఎటువంటి సాగునీరు సౌకర్యం లేదు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేవాదుల నుండి భువనగిరి డివిజన్‌లోని 1.20 లక్షల ఎకరాలకు 50 టి.యం.సి నీరు అందిస్తామని చెప్పడం జరిగింది. దానిని ఇప్పుడు తగ్గించి భువనగిరి, ఆలేరు ప్రాంతాలను ఎండబెట్టే ప్రయతం జరుగుతోంది. దీనిని తీసుకువెళ్లి ప్రాణహిత చేవెళ్లలో కలుపుతామంటున్నారు. ఇది ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్. దేవాదుల నుండి అయితే త్వరలో వచ్చే అవకాశం ఉంటుంది. ప్రాణహిత, చేవెళ్లలో కలిపితే మా ప్రాంత ప్రజలు నీరు చూసే అవకాశం లే దు. దీనిని తీసివేయకుండా దేవాదులలో ఈ ప్రాంతాలను ఉంచాలని మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను.

డా.కె. నగేష్: అధ్యక్షా, అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: మీ నియోజకవర్గానికి ఏమిటి? యాదగిరి గుట్ట ఉంది కాదా. దైవబలం ఉంటుంది.

డా. కె. నగేష్: 2001 నుండి ఆలేరు ప్రజలు, భువనగిరి డివిజన్, నల్గొండ జిల్లా ప్రజలందరూ మాకు గోదావరి నీరు వస్తాయనే అశతో ఉన్నారు. ఇప్పుడు ఉత్తర్వు నెం:141, తేది 14.7.2008 నుండి ఈ నియోజవర్గానకి గోదావరి నదీ జలాలు ఇస్తాముకానీ, దేవాదుల నుండి కాకుండా ప్రాణహిత నుండిఅని అన్నారు. గతంలోకన్నా ఇప్పుడు ఎక్కువ ఇవ్వడానికి ప్రతిపాదనలు చేశారు. సంతోషం. కానీ ఆలేరు రిజర్వాయరు కట్టి ఖచ్చితంగా మూడవ ఫేజ్ పెట్టి ఆ నీరు ఇవ్వాలి. ప్రాణహిత, చేవెళ్ల ద్వారా ఇచ్చే నీటిలో మా నియోజకవర్గానికి బొమడార మండంలానికి మొత్తం నీరు లేకుండా చేశారు. ఆ మండలాన్ని ఇన్‌క్లూడ్ చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాలను. కాంతాలపల్లి ఎప్పటివరకు సర్వేకి ఆమోదించారు. 28 టియంసి నీరు ఆలేరు, భువనగిరికి చెందే విధంగా ప్రతిపాదనలు తయారుచేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

MR.SPEAKER : Minister garu, that would be your final reply. After that it would be closed.

(INTERRUPTIONS)

That is not good. You have to close it. సమాధానం రాకుండా ఇంకా అడుగుతామని అంటే ఎలా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ధర్మసాగర్ రైతులకు నష్టపరిహారం కావాలని డిమాండ్ చేస్తున్నారు. సరే, డిమాండ్ చేయడంలో తప్పు లేదు.

( గౌరవ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి మాట్లాడుతూ వారే ఒప్పుకున్నారని అనసాగారు)

మేమే చేస్తాము. దానికి కావలసిన చర్యలు తీసుకున్నాము. కమిటి వేసాము. అంతర్‌శాఖల అభిప్రాయాలు తీసుకున్నాము. అది ఫైనల్ స్టేజ్‌లో ఉంది. తప్పకుండా రిపోర్ట్ ఆధారంగా నష్టపరిహారం అందచేస్తాము.

( గౌరవ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి రిపోర్ట్ వరకూ ఎందుకు అని అన్నారు )

రిపోర్ట్ లేకుండా అంటే, నేనూ, వారు అనుకొని ఇవ్వాలా? ఆ రిపోర్ట్ ఆధారంగా నష్టపరిహారం అందచేసి రైతులను ఆదుకొంటాము.

మిస్టర్ స్పీకర్ః రిపోర్ట్ త్వరగా తెప్పించండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః రిపోర్ట్ ఫైనల్ స్టేజ్‌లో ఉంది. It is a matter of few days.

( గౌరవ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి నుండి అంతరాయం )

పునాదిరాయి వేసి టెండర్ పిలవడానికి రెండున్నర సంవత్సరాలు చేసిన మహానుభావుడు, 9 సంవత్సరాలు మంత్రిగా చేసిన మహానుభావుడు ఈ వ్యవస్థ లోపల ఈ శాఖ ఎలా పని చేస్తుందో తెలియకపోతే ఏమి చేయాలి? ఇప్పుడు మేము అయిత కుస్తీ పడుతున్నాము. మేము రోజూ పని చేస్తున్నాము. వారిలాగా కాదు. రైతులను ఆదుకుంటామని ఖచ్చితంగా చెప్పాము. రిపోర్ట్ ఆధారంగా రైతులను ఆదుకుంటామని స్పెసిఫిక్‌గా చెప్పాను. కమిటి వేసాము. రిపోర్ట్ తెప్పించుకుంటాము. అది తుది దశలో ఉంది. తప్పకుండా రైతులను ఆదుకుంటాము. రైతుల విషయంలో ఏ సమస్యా లేదు. కొంత మందికి అనుమానాలు ఉంటే తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నాము. తరువాత లిక్విడేటర్ డ్యామేజెస్ గురించి అడిగారు. ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్ గురించి ప్రస్తావించారు. ఎందుకు ఇచ్చామనేది మొదలే చెప్పాను. ఇది సాధ్యం కాలేదు. వైల్డ్ లైఫ్ శాంక్చురీ, అటవీ శాఖ అనుమతులు, భూ సేకరణవల్ల కొంత జాప్యం జరిగిందనే మాట యధార్థం. అందువల్ల ఎక్స్‌టెన్షన్ ఇచ్చాము. ఈ కారణాలవల్ల ఎక్స్‌టెన్షన్ ఇచ్చినప్పుడు లిక్విడేటర్ డ్యామేజెస్‌కి ఆస్కారం లేదు. ఇది 'కాగ్ ' చెప్పిందని ఇక్కడ ప్రస్తావిస్తున్నారు. వారు చెప్పినప్పుడు ఏమి చేస్తామో తెలుస. ప్రతిపక్ష సభ్యులు ఆ కమిటికి అధ్యక్షులుగా ఉన్నారు. పి.ఏ.సి.,లో చర్చించబడుతుంది.

( గౌరవ సభ్యులు శ్రీ కె. శ్రీహరి గారు కాగ్ రిపోర్ట్ మీకు పంపిస్తామని అనసాగారు)

ఎవరు ఏమి ఇచ్చినా ఏమీ కాదు. ఇచ్చినంత మాత్రాన ఏమీ కాదు. It s a fact. The procedure that is adopted in giving the replies to the CAG is well known to you. సిఏజి అభ్యంతరాలకు ప్రభుత్వపరంగా సమాధానం ఇవ్వబడుతుంది .

**ఉ.9.20**

ఈ విషయాలు పిఏసిలో చర్చించబడతాయి. చర్చించిన తరువాత అవసరమైతేఈ సభకు వస్తుంది. ఈవిషయాల్ని ప్రభుత్వం దాచాల్సిన అవసరం లేదు. వారు చెప్పినంత మాత్రాన ఈ విషయాలన్నీ నిజమనుకోవడం కూడా వాస్తవం కాదు. రెండవది ఇన్‌కంట్యాక్స్ రికవరి చేయలేదని చాలా పెద్ద లోపాన్ని పట్టారు. దానిని ఇప్పుడే

విచారించాను. ఇన్‌కంట్యాక్స్ రికవరి విషయం లోపమా కాదా అని నేను ఇప్పుడే తెలుసుకున్నాను. This particular contractor has instructions from the Income Tax department not to collect income taxes. ఇది వారడిగిన ప్రశ్నకు స్పష్టమైన సమాధానం. ఇంకొకటి కాస్ట్ ఎస్కలేషన్ గురించి రు. 120 కోట్లకు ప్రతిపాదన వచ్చిందా అని ప్రశ్న అడిగి వుంటే విని దానికి సమాధానం చెప్పేవాణ్ణి. కాని రు. 120 కోట్లు దోచి పెట్టడానికి తయారవుతున్నారన్నారు. ఇదేం ప్రశ్న అధ్యక్షా? ఇలా అడగడం సమంజసమేనా? ఎందుకు అడుగుతున్నారంటే ఈ సభ ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టి ప్రభుత్వం తప్పు చేసిందని చెప్పే వ్యాఖ్యలు కాని ఇది ప్రశ్నకు సమాధానం రాబట్టే విధానం కాదని గర్వంగా చెబుతున్నాను. అది పొరపాటు. సభ్యులు ఈ రకంగా ఆలోచన చేయడం మంచిది కాదు. Yes, liquidated damages were not collected. Extension of time was granted for the reasons better known and better explained here. This is not for examination. It is not giving away the money. This Government will examine in all angles and take appropriate decision at the appropriate time. We are not going to give away public money as given by somebody. That must be the habit of somebody else not the habit of this Government.

(తెలుగుదేశం గౌరవ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారిచే అంతరాయం )

తరువాత గౌరవ సభ్యురాలు ఉమా మాధవ రెడ్డి గారు, అట్లాగే డాక్టర్ నగేష్ గారు ఆలేరు-భోన్‌గిరి గురించి అడిగారు. నల్గొండ జిల్లా ప్రాజెక్టుల క్రింద 82,500 ఎకరాలకు సాగునీరిచ్చే సౌకర్యాన్నికల్పిస్తున్నాము. గతంలో నిర్ణయించింది తీసేయాల్సిన పరిస్థితి వచ్చిన నేపథ్యంలో తీసివేయబడిన ప్రాంతంతో పాటు మిగతా ప్రాంతాలు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు క్రింద నమోదు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు ఆలేరు రిజర్వాయర్ గురించి, బొమ్మలరామారం ఇన్‌క్లూజన్ గురించి కూడా ప్రస్తావించారు. ప్రత్యేకంగా మీతో ఒక సమావేశం ఏర్పాటుచేసి ఈవిషయాలు వివరంగా చర్చించడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశముందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెంబర్ 9604.......

(తెలుగుదేశం గౌరవ సభ్యులు కడియం శ్రీహరి గారిచే అంతరాయం )

You got answer Srihari garu. మీరడిగిన ప్రశ్నలకు మినిస్టర్ గారు రిప్లై ఇచ్చారు. It is not the question of whether you are satisfied or I am satisfied. ఈ ప్రశ్నపైనేసభ ఆగిపోతే బాగుండదు. మీరు నాలుగు సప్లిమెంటరీస్ అడిగారు. కాంపెన్సేషన్ గురించి అడిగారు. అడిషనల్ ఆయకట్ గురించి అడిగారు. You also mentioned about the CAG report. The Minister while replying he has made it very clear that for the reasons mentioned we have not collected the liquidated damages. The CAG report will be placed before the PAC. That is where the confusion works. I am trying to clarify. Regarding compension he has mentioned. రైతుల కోసం రిపోర్ట్ తొందరగా తెప్పించే ప్రయత్నం చేయమని మీ తరఫున నేను అడిగాను. ఇంకా మనం ఫస్ట్ క్వశ్చన్‌లోనేవున్నాం. We will leave it here now. Everything has been handled.

శ్రీ కడియం శ్రీహరి: సార్, హిందుస్తాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, కిర్లోస్కర్ కంపెనీజాయింట్ వెంచర్స్. 2007లోఒకసారి, 2008లో ఒకసారి రెండుసార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. దాని ప్రకారం వాళ్లు 31.10.2008 నాటికి మొదటి దశ పూర్తి చేయాలి. మొదటి దశలో లక్షా 23 వేల ఎకరాలకు సాగునీరిస్తారా లేదా? చాలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మంత్రి గారిని చెప్పమనండి.

(ఈ సందర్భంగా మంత్రి గారు నవ్వారు)

చూడండి సార్ మంత్రి గారు సమాధానం చెప్పకుడా నవ్వుతున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఏంచెయ్యాలిసార్....... నాకు నవ్వువస్తున్నది. ఎందుకంటే వాళ్లడిగే ప్రశ్నలను బట్టి...... రెండు సార్లు ఎక్స్‌టెన్షన్స్ ఇచ్చామన్నారు. అవును. రెండు సార్లు ఎక్స్‌టెన్షన్‌ఇచ్చాము. This extension is valid up to 31-10-2008. 31.10.2008 నాటికి 20 వేల ఎకరాలకు, డిసెంబర్ 2008 నాటికి 45 వేల ఎకరాలకు సాగునీరిస్తామని మొదటి ప్రశ్నకు సమాధానంగా చెప్పాను.

శ్రీ కడియం శ్రీహరి : అంటే మళ్లీ ఎక్స్‌టెన్షన్ ఇస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః Yes, if necessary we will give. రెండవదానికి సమాధానం....... దానికే నాకు నవ్వొస్తున్నది. టైం ముగిసేలోపల లక్షా 23 వేల ఎకరాలకు సాగునీరిస్తారా అని అడిగారు. ఇది ఎంతబాధాకరమంటే, ఎంత విచిత్రమైనదంటే...... వాళ్లు పొరపాటు చేసి7.25టి ఎంసిల నీరిచ్చే దానికి బదులుగా ఇచ్చిందేమో తక్కువ. 7.25 టిఎంసిల నీరిచ్చేదానిని5.18 టిఎంసిలకు కుదించి మొదటి దశలో పెట్టారు. ఎకరాకు ఎంత ఖర్చవుతుందో తెలుసా? దానితో లక్షా 23 వేల ఎకరాలకు నీరివ్వాలంటే ఎలా సాధ్యం? ఆ పనిని వారినే చేయమంటున్నాను.

SRI KADIYAM SRIHARI : I want to register my protest Sir.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ప్రొటెస్ట్ దేనికి సర్? ........

శ్రీ కడియం శ్రీహరిః సార్, మంత్రి గారు ఎందుకు కోపానికి వస్తున్నారో అర్థం కావడం లేదు. మంత్రి గారు నాకు సమాధానం చెప్పడమంటేఈ సభ ద్వారా ప్రజల ప్రశ్నలకు సమాధానం చెబుతున్నారన్న విషయం మరచిపోతున్నారు. సభలో సావధానంగా సమాధానాలు చెప్పాలి. ఆవేశానికి పోతున్నారు మా మిత్రులు. అంత ఆవేశమొద్దు లక్ష్మయ్య గారూ? నా కొరకు కాకపోయినా ప్రజల కొరకైనా సావధానంగా సమాధానాలు చెప్పండి. ఆ వెకిలి నవ్వులొద్దు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ జిల్లా రైతాంగానికి, తెలంగాణా ప్రాంత రైతాంగానికి నీరిచ్చే దేవాదుల మొదటి దశ క్రింద లక్షా 23 వేల ఎకరాలకు సాగునీరిస్తామని ప్రకటించి నాలుగున్నర సంవత్సరాలైనా మొదటి దశ ఇంకా పూర్తి కాకపోవడంతో పాటు ఈ రోజు వరకు ఒక్క ఎకరానికి కూడా అదనంగా సాగునీరివ్వకపోవడం, కాంట్రాక్టర్లకు మేలు కలిగేవిధంగా ఎప్పటికప్పుడు టైం ఎక్స్‌టెండ్ చేస్తూ రావడం, వాళ్లకు కాస్ట్ ఎస్కలేషన్ పేరిట ప్రజల సొమ్మును దోచిపెట్టే ప్రయత్నం చేయడం, ట్రయల్‌రన్ చేసిన ప్రతిసారికూడా నాణ్యతా లోపాల వల్ల పైపులు పగిలిపోయి పెద్దయెత్తున బ్లో అవుట్స్ అవుతుంటే ముఖ్యమంత్రి గారు చూసి అధికారులపైన చర్యలు తీసుకున్నక్రమంలో మంత్రి గారు మాత్రం ఏ రకమైన నాణ్యతా లోపాలు లేవని ప్రకటించడం, ఘణపురం చెరువు, ధర్మసాగర్‌చెరువు ముంపుకు గురయ్యే ప్రమాదమున్నందున అక్కడి రైతాంగానికి నష్ట పరిహారమిచ్చే విషయంలో ఈ ప్రభుత్వం జాప్యం చేస్తున్న దానికిగాను తెలుగుదేశం పార్టీ పరంగా తీవ్ర నిరసన తెలుపుతున్నాము.

ఉ.9.30

MR. SPEAKER : One more protest is coming from TRS.

శ్రీ కె. ప్రతాప్‌రెడ్డి : అధ్యక్షా, సాగునీటి విషయంలో తెలంగాణా రైతులకు అన్యాయం జరిగిందని, కల్వకుంట చంద్రశేఖర్ రావుగారి నాయకత్వంలో టిఆర్‌యస్ పుట్టిన తర్వాత ఈ దేవాదుల ప్రాజెక్టు పుట్టింది. గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు ముందుకు పోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేవాదుల ప్రాజెక్టును

ముందుకు తీసుకొచ్చారు. ముఖ్యంగా తెలంగాణాలో మెట్ట ప్రాంతాలైన చేర్యాల, జనగాం రైతులకు నీరు అందించాలని దీన్ని తీసుకొచ్చారు. కాంట్రాక్టర్లతో చేసుకున్న ఒప్పందం ప్రకారం 30 నెలల సమయం పూర్తి అయినప్పటికీ, దాదాపుగా 40 నెలల లోపు కూడా ఈ ప్రాజెక్టును ఈ ప్రభుత్వం పూర్తి చేయలేకపోతోంది. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కావాలనే భూసేకరణ చేయకుండా జాప్యం చేస్తోంది ఈ ప్రభుత్వం . కాంట్రాక్టర్స్ దగ్గర లిక్విడేటెడ్ డ్యామేజెస్ వసూలు చేయవలసిన అవసరం లేదు. అందుకే ఇపిసి విధానం వచ్చింది. ఈ విధానంలో కాంట్రాక్టర్లతో కుమ్మ క్కై ఎందుకు లిక్విడేటెడ్ డ్యామేజెస్ వసూలు చేయాలి? కావాలనే కాంట్రాక్టర్లతో కుమ్మ క్కై రైతులకు నష్టం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో లోపభూయిష్టమైన పనులు జరుగుతున్నాయి. నాణ్యత లేకుండా పనులు జరుగుతున్నాయి. టెక్నికల్ గా చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నాణ్యత సరిగా లేకపోయినందు వల్ల పోయిన సంవత్సరం ఒక సి.ఇ. ను, యస్.ఇ, ఇ.ఇ. లను సస్పెండ్ చేయడం జరిగింది. దేవాదుల ప్రాజెక్టు ద్వారా తెలంగాణాలో మెట్టప్రాంతాలైన చేర్యాల, జనగాం రైతులకు సాగునీటిని అందించడం లో ఈ ప్రభుత్వం విఫలమైంది. పోయిన సంవత్సరం ఫేజు–1 క్రింద 20 వేల ఎకరాలకు ఖరీఫ్‌లో సాగునీరు ఇస్తామని మంత్రిగారు దినపత్రికల ద్వారా ప్రకటన చేశారు. కానీ ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

MR. SPEAKER : Your protest is registered now.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ తెలుగుదేశం నాయకులను అడుగుతున్నాను . అసలు ప్రశ్నలో అడిగిందేమిటి? ప్రశ్నకు సమాధానం ఏమి వచ్చింది? సమాధానం వచ్చిన తర్వాత కూడా ప్రొటెస్ట్ తెలుపుతూ ఏమి మాట్లాడారో ఒకసారి రికార్డు తీయండి అధ్యక్షా . ప్రశ్నలో ఆరోపణలు చేసినట్లుగా, సమాధానం వచ్చిన తర్వాత, దోచి పెట్టడం, నాణ్యత వంటి విషయాలపై సవివరమైన వివరణ ఇచ్చిన తర్వాత మళ్లీ అదే పదాలువాడి ఇప్పుడు ప్రొటెస్ట్ చేస్తున్నారు. O.K., this is their right, I can not say any thing about it. కానీ అది వాస్తవం కాదని చెప్పిన తర్వాత కూడా మళ్లీ అదే పదాలు వాడడం రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. అక్కడ వున్న మీరూ చూస్తున్నారు. రికార్డులను పరిశీలించండి. అందులో ఏమాత్రం విషయం లేదు. నాణ్యతా విషయంలో రాజీ లేదని చెప్పడానికి ప్రభుత్వం చేసిన కొన్ని విషయాలను మీముందు ప్రస్తావిస్తున్నాను. అధ్యక్షా, ఇది ఒక రిపోర్టు(తన చేతిలో వున్న పుస్తకాన్ని చూపిస్తూ) . మీకు కనబడుతోందో లేదో తెలియదు.

శ్రీ కడియం శ్రీహరి : స్పీకర్‌గారికి కళ్లు కనబడవని అంటున్నారు సార్ మంత్రిగారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మీరంతా దూరంగా వున్నారు కాబట్టి కనబడుతుందో లేదోనని అలా అన్నాను.

మిస్టర్ స్పీకర్ : స్పీకర్‌కు ఎప్పుడూ కళ్లూ, చెవులు రెండూ కూడా షార్ప్ గా వుంటాయి. My eyes and ears are always open. నోరే తక్కువగా వాడుతుంటాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇది Walkthrough combined report of pipeline Phase-I of JCR Project, Warangal. 138 కిలోమీటర్ల పైపులైన్‌ను థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ చేయించాం . క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు, నిర్మాణ సంస్థలు ఒక్కొక్క మీటరు నడుస్తూ, 138 కిలోమీటర్లు నడిచి, దీని నాణ్యతా విషయంలో రాజీపడకుండా చర్యలు తీసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. పైపులైను పగలడానికి, లీక్ కావడానికి వారికి తేడా తెలియకపోతే నేనేమీ చేయలేను అధ్యక్షా . పైపులైను జాయింట్ పోలేదు, పగలేదు.

ఇది వేరే కారణాల వల్ల వచ్చింది. దాన్ని అరికడుతున్నాం . నాణ్యతలో రాజీపడే సమస్యే లేదు. వాళ్లు ఇక్కడ చాలా గొప్పగా చెబుతున్నారు. 2001 లో ఫౌండేషన్ వేసి, 2004 లో ఒప్పందాలు ఏర్పాటు చేసుకున్న మిమ్ములను ఏమనాలి? రెండున్నర సంవత్సరాలు కాగితాలు రాసుకోవడానికే సరిపోయింది. 18 నెలలో పూర్తి చేస్తామని వాగ్దానం చేశారు. మేము పనులు చేస్తూ, ఈ డిసెంబర్ నాటికి 70వేల ఎకరాలకు నీరు ఇస్తాం, ఎన్ని ఇబ్బందులున్నప్పటికీ, ప్రయత్నం చేస్తూనే వున్నా ఇంకా నీయ ఇవ్వడం లేదని ప్రొటెస్ట్ చేస్తే, ఆ ప్రొటెస్ట్ 18 నెలల్లో పూర్తి చేయలేని పథకం ప్రారంభించినందుకా, పునాది రాళ్లు, ఒప్పందాలు కుదుర్చుకోవడానికి రెండున్నర సంవత్సరాల కంటె ఎక్కువగా తీసుకున్నందుకా అనే ప్రశ్న మీముందు వుంచుతున్నాను. ఈ ప్రొటెస్ట్‌కు అర్థం లేదని చెబుతున్నాను. నాణ్యత విషయంలో రాజీలేకుండా కృషి చేస్తున్నాం . ఎక్కడైనా పొరపాట్లుంటే తప్పకుండా సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేస్తాం . నిర్మాణాత్మకమైన, ఆచరణాత్మకమైన సూచనలు, సలహాలు ఇస్తే తప్పకుండా పరిశీలిస్తామనే మాట చెబుతున్నాను.

MR. SPEAKER : Now Question No. 9604, Minister for Food and Civil Supplies . Single supplementary, only one member will be allowed.

## పెట్రోలు బంకులలో బ్రాండెడ్ హైస్పీడ్ డీజిల్ అమ్మకం

ప్రశ్న నెం .83(9604)

సర్వశ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి(మలక్‌పేట), ఇ. ప్రతాప్ రెడ్డి(ఆత్మకురు), కె. వెంకట్ రెడ్డి(నల్గొండ), నాదెండ్ల మనోహర్(తెనాలి), బి. సారయ్య, ఆర్. సూర్యప్రకాశ్‌రావు(రాజమండ్రి) – గౌరవనీయులైన ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) సాధారణ డీజిల్‌కు బదులుగా అధిక ధరలతో సూపర్‌జెట్, టర్బోబ్రాండ్ డీజిల్ వంటి హైస్పీడ్ డీజిల్‌ను బలవంతంగా విక్రయిస్తూ రాష్ట్రంలోని అధిక ఫ్యూయల్ అవుట్‌లెట్స్ వాహనదారులను మోసం చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) బ్రాండెడ్ హైస్పీడ్ పేరుతో కొన్ని ఫ్యూయల్ అవుట్‌లెట్స్ సాధారణ డీజిల్‌ను విక్రయిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి):**

అ) లేదండీ

ఆ) అటువంటి సంఘటనలు ఏమీ నమోదు కాలేదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు తన సమాధానంలో – అసలు ఇప్పటి వరకు అటువంటి కేసులే నమోదు కాలేదన్నారు. అడిగిన దానికి అన్నీ కరెక్ట్‌గా వున్నాయని చెప్పారు. మీద్వారా మంత్రిగారిని సింపుల్‌గా అడుగుతున్నాను. అసలు ఈ పెట్రోలు బంకుల్లో జరుగుతున్న పెట్రోలు, డీజిల్ అమ్మకాలపై మీరు ఏవిధంగా పర్యవేక్షణ చేస్తున్నారు, వినియోగదారులకు ఏవిధమైన రక్షణ కల్పిస్తున్నారనే విషయం మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పవలసిన అవసరం వుంది. ఎందుకంటే, ఈరోజు బ్రాండెడ్ పేరుతో

పెట్రోల్ బంక్ నిర్వాహకులు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. డీజిల్‌లో అసలు బ్రాండ్ లేదూ, ఇంకేమీ లేదు. వాళ్లు పెట్టిన పేర్లు మాత్రం చాలా బ్రాండ్‌గా వున్నాయి. స్పీడ్, ఎక్స్‌ట్రా మైలేజీ, ప్రీమియం అని కొత్తకొత్త పేర్లు పెట్టి, ఇదైతేనే వుంది, ఆర్డినరీ పెట్రోలు లేదు, ఆర్డినరీ డీజిల్ లేదు అనే మాట వినియోగదారులకు అక్కడి నుంచి వస్తున్న జవాబు . దాని మీద ఇంతవరకు మంత్రిగారు ఏమి పర్యవేక్షణ చేస్తున్నారో చెప్పవలసిన అవసరం వుంది. ఎందుకంటే, మేము ఇంతవరకు ఒక్క కేసు కూడా బుక్ చేయలేదని మంత్రిగారు చెప్పారంటే, దాని మీద పర్యవేక్షణా లోపం వుందనే విషయం స్పష్టమవుతోంది. బ్రాండెడ్ పేరుతో, ప్రీమియమనో, మరొకటనో పెట్రోల్‌కు సంబంధించి లీటరుకు రూ. 4 నుంచి రూ. 5 లు అదనంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఏమీ లేదని అనడం కరెక్ట్ కాదు. దాన్ని అరికట్టడానికి మీరు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే నూటికి తొంభై శాతం పెట్రోలు బంకులలో ఈ మోసాలు జరుగుతున్నాయి. ఈ మోసాలను అరికట్టడంలో ఈ డిపార్టుమెంటు పట్టించుకోవడం లేదనే మాట వాస్తవమేనా? అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. దాని మీద మీరు ఏమి చేయబోతున్నారు, ఎలా దాన్ని కంట్రోల్ చేస్తారో మంత్రిగారు చాలా క్లియర్‌గా చెప్పవలసిన అవసరం వుంది. ఒకవేళ మీరు ఇప్పటి వరకు ఎక్కడైనా పెట్రోల్ బంకులను చెక్ చేసివున్నట్లయితే, మీరు ఎన్ని కేసులు బుక్ చేశారు, ఏమి చర్యలు తీసుకున్నారో మంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది. అసలు ఏమీ లేదని చాలా సింపుల్‌గా చెప్పడం కరెక్టు కాదు. దీన్ని అరికట్టడానికి మీరు తీసుకున్న చర్యలేమిటి? ఇప్పటి వరకు మీరు ఏమీ చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో ఏమి చర్యలు తీసుకోబోతున్నారో మంత్రిగారు చెప్పవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో 12 టెర్మినల్స్ - అనగా ఐఓసి - 2, హెచ్‌పిసి-6, బిపిసి-3, ఐబిసి-1 మరియు 18 బల్క్ డిపోలు : ఐఓసి-9, హెచ్‌పిసి-4, బిపిసి-4 మరియు ఐబిపి-1 డీజిల్ మరియు పెట్రోలు సరఫరా వ్యవహారాలు నిర్వహిస్తున్నాయి. ఆయిల్ కంపెనీలకు 1.50 లక్షల కిలో లీటర్ల పెట్రోలు మరియు 5.11 లక్షల కిలో లీటర్ల డీజిలు నిల్వ సామర్థ్యం వుంది. రాష్ట్రంలో 2652 పెట్రోలు, డీజిలు బంకులున్నాయి. ఈరోజు పెట్రోలు లీటర్ రూ. 56.65 లకు, డీజిలు రూ. 38.20 లకు అమ్మకం జరుగుతోంది. 2003-04 కు సంబంధించిన వివరాలను గౌరవ సభ్యులకు తెలియజేస్తాను. డీజిల్ సరఫరా 34,68,551 కిలో లీటర్లుండి, సగటున నెలకు 2.89 లక్షల కిలోలీటర్లుంది. 2007-08 సంవత్సరంలో రాష్ట్రంలో డీజిలు సరఫరా 40,11,344 కిలోలీటర్లుండి సగటున నెలకు 3,42,612 కిలోలీటర్లుంది. 2008, జూలై మాసంలో రాష్ట్రంలో ఆయిల్ కంపెనీల వాళ్లు, 4,20,052 కిలో లీటర్ల డీజిల్ సరఫరా చేశారు.

ఉ.9.40

జూలై 2007 తో పోలిస్తే 20 శాతం ఎక్కువగా ఉంది. జూలై, 2007 నాటికి మూడు లక్షల నలభై ఎనిమిది వేల అయిదు వందల ముప్పై నాలుగు కిలో లీటర్లను సరఫరా చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు పెట్రోల బంకుల మీద నిఘా ఉంచుతున్నాము. ఇల్లీగల్‌గా బ్రాండెడ్ ఫ్యూయెల్ ఏ పెట్రోల్ బంకులలోనైనా అమ్మితే వారి మీద చర్యలు తీసుకుంటాము. ముఖ్యంగా, బ్రాండెడ్ డీజిల్ జూన్ లో 17.6 శాతం వాడకం ఉంటే, జూలైలో 7 శాతం ఉంటే, ఆగస్టుకి 4.3 శాతానికి తగ్గింది. ఇప్పటి వరకూ 417 ఇన్‌స్పెక్షన్స్ జరిగాయి. 68 కేసులను బుక్ చేయడం జరిగింది. 1, 03,380 కిలో లీటర్ల డీజిల్ సీజ్ అయ్యింది.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వాలి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, .....

మిస్టర్ స్పీకర్: ప్రతాపరెడ్డి గారు! మీరు హైస్పీడ్ డీజిల్ పైన కాక హైస్పీడ్ పెట్రోల్ పైన ఉన్నట్లున్నారు. చాలా వేగంగా ఉన్నారు.

(సభలో హర్షధ్వానాలు)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, మంత్రి గారి నుండి క్లియర్‌గా జవాబు రాలేదు. వినియోగదారుడు పెట్రోల్ బంకుకు వెళ్తే, ఆర్డినరీ డీజిల్, ఆర్డినరీ పెట్రోల్ లేదు కావాలంటే బ్రాండెడ్ క్వాలిటీని వాడుకోండని వినియోగదారుడి నెత్తి మీద బండరాయి పడేస్తున్నారు. అసలు పర్యవేక్షణ లేదు. రాష్ట్రంలో వేల పెట్రోల్ బంకులున్నాయి కాని పర్యవేక్షణ లేదు. పర్యవేక్షణా లోపం వల్ల ఇలాంటి అవకతవకలు జరుగుతున్నాయి. ఈ పర్యవేక్షణ కోసం మీరేమైనా చర్యలు తీసుకుంటున్నారా?

MR. SPEAKER: The Hon'ble Members wants a specific and special drive to tackle this matter.

శ్రీ కాసు వెంకటకృష్ణారెడ్డి: అధ్యక్షా, జూన్ నెలలో ప్రెసిడెంట్ అఫ్ ఏ.పి, ఫెడరేషన్ అఫ్ పెట్రోలియం దగ్గర నుండి ఒక కంప్లెయింట్ వచ్చింది. దాని మీద ఇమ్మీడియేట్‌గా, కమీషనర్ అఫ్ సివిల్ సప్లైస్ వారు ఆయిల్ కంపెనీ వారిని పిలిపించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. 25.6.08, 28.6.08, 2.7.08 న వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. బ్రాండెడ్ ఆయిల్‌ను అమ్మకూడదని చట్టంలో ఎక్కడా లేదు. ఖచ్చితంగా బ్రాండెడ్ ఆయిల్ అమ్మకాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. మనందరం డీజిల్‌ను ఎక్కువగా వాడుతున్నాము. మన వెహికిల్స్ అన్నీ డీజిల్ వెహికిల్సే. ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు నా దృష్టికి తీసుకొస్తే నేను చర్యలు తీసుకుంటాను.

MR. SPEAKER: Since the Ho'ble Members are expressed the concerned….. You can have a specific drive in this matter and get it examined.

SRI KASU VENKATA KRISHNA REDDY: We will shortly have a special drive on these oil companies. I will call all oil companies for meeting and tell them strongly that it should not happen anywhere in Andhra Pradesh.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: సార్, సార్ ........

MR. SPEAKER: That is enough.

SRI E. PRATAPA REDDY: What is this? This is not fair Sir.

మిస్టర్ స్పీకర్: ఉ.9.30 తరువాత ఓన్లీ సింగిల్ సప్లిమెంటరీస్. Please sit down. Pratap Reddy garu, lead with a very good example. మినిస్టర్ గారు స్పెసిఫిక్‌గా చెప్పారు. He will have a special drive to tackle this issue అని వారు చెప్పారు.

(INTERRUPTIONS)

Please sit down.

(INTERRUPTIONS)

వారి (శ్రీ ఇ. ప్రతాపరెడ్డి) ఆలోచన ఏమిటంటే, ఉ. 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ కాబట్టి, హౌస్ ను ఏ విధంగా అయితే మనం కండెక్ట్ చేస్తున్నామో, దానికి వారు స్ఫూర్తి పొంది నిరసన వ్యక్తం చేస్తూ, ఆ విధంగా అవకాశం పొందే ప్రయత్నంలో ఉన్నారు. స్ఫూర్తి పొందేదేదో గుడ్ ప్రాక్టీసెస్‌తో పొందండని నేను వారికి చెప్పేది చెబుతున్నాను. I am advising him on that. Before we going to the next question 9110 there is an announcement.

## ప్రకటన

## శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చిత్రపటం ఆవిష్కరణ గురించి

ఈరోజు టీ బ్రేక్‌లో మాజీ ముఖ్యమంత్రి గారైన శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి గారి portrait ని కమిటీ హాల్ నెం 3 unveil చెయ్యడం జరుగుతుంది. As a part of centenary celebrations ఈ కార్యక్రమాన్ని జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్నాము. ఈరోజు టీ బ్రేక్‌లో ఆ కార్యక్రమం ఉంటుంది. I request all the Members and all the Floor Leaders to kindly participate in the programme.

(INTERRUPTIONS)

All the leaders అని చెప్పాను. We took a decision in the BAC. All the Floor Leaders whoever completed hundred years...... ఆల్‌రెడీ మేము ఆర్డర్ ఇచ్చాము. వారి portraits కూడా టేకప్ చెయ్యాలని చెప్పాము. Now, we will go to question No. 9910.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

Question No.9910-D.(84)

Sri Nagam Janardhan Reddy, Sri S.Maruthi, SriV.Narender Reddy, Sri Devineni Uma Maheshwara Rao(Nandigama), Sri Kadiyam Srihari,

Will the Minster for Major and Medium irrigation.

a) the details of action initiated against the third party quality control agencies in EPC works, as per the agreement where quality has not been maintained, and
b) package wise details of all Projects therein.

Minster for Major and Medium irrigation (Sri Ponnala Lakshmaiah)

a) Action has been initiated against the third party quality control agencies in two cases as shown
.below.

i) The Third Party Quality Control Agency, M/s. LASA-VAS Consultancy, Hyderabad of Package No.23 of HNSS Phase-I was asked to explain for its failure to fulfil contractual obligations for issuing third party quality control certificate without proper verification of the work. In response, the agency has informed that their Manager, incharge of Quality Assurance was terminated from service.

The rectification work done by the Agency of the above package was got verified by another third party quality control agency, M/s. Gherzi Eastern Ltd. And this agency was paid Rs.3,88,238/- for their services from the agreement value of M/s. LASA-VAS Consultancy, Hyderabad. Contract with M/s. LASA-VAS stands terminated and further action is being taken.

II) A notice was served on M/s. CES Private Ltd, Hyderabad, the third party quality control agency of package No.33 of Mahatma Gandhi Kalvakurthy Lift Irrigation Schme for their alleged failure to engage competent personnel in accordance with agreement condition. Necessary action against the firm will be initiated after receipt of reply from the firm.

b) The details are:

| Sl. No. | Name of the Project | EPC Package No. Qty.Package No. | Name of the third party quality. |
|---|---|---|---|
| 1. | HNSS Phase-I, Hyderabad. | 23/11 LC, | M/s.LASA-VAS Constituency, |
| 2. | Mahatma Gandhi Hyderabad. Kalvakurthy LIS | 28,29 & 30/33 OC | M/sCES Private Ltd, |

మిస్టర్ స్పీకర్: మీరు చాలా స్పెసిఫిక్‌గా చెప్పండి. ఇంకా చాలా క్వశ్చన్స్ ఉన్నాయి. మీరు లేవడానికంటే ముందు ఇ.పి.సి గురించి నన్ను ఇంటర్‌ప్రిట్ చెయ్యమంటే నేను చెబుతాను. EPC అంటే it is explosive, provocative and commotive. ఈ హౌస్‌లో ఎప్పుడూ ఇ.పి.సి గురించి వస్తుంది. Let us not go by that. అంతా తెలిసిందే కాబట్టి ఏదైనా స్పెసిఫిక్‌గా అడిగి క్లోజ్ చెయ్యండి.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి: ఇది ఫస్ట్ టైం సార్. This is the first time we are raising this question. మీరు ఒక గంట టైం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మీకు గంట టైం కావాలంటే then it cannot come in question hour.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి (నాగర్‌కర్నూల్): చాలా సార్లు మనం క్వశ్చన్ అవర్‌ను గంటల సేపు నడిపించుకున్నాము. మంత్రి గారిని స్పెసిఫిక్‌గా చెప్పమనండి. ఈ థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఫర్మ్స్‌ని, ఏజెన్సీస్‌ను ఎన్నుకోవడానికి ప్రీ క్వాలిఫికేషన్ క్రైటీరియాని ఏ విధంగా ఫిక్స్ చేశారు?

ఉ.9.50

ఎలిజిబిలిటీ క్రైటీరియా ఏమైనా పెట్టారా? ఆయా సంస్థలకు ఐఐటీ స్టాండర్డ్స్‌తో ప్రొఫెసర్లను, ఉద్యోగులను తీసుకోవాలనే నిబంధన ఏమైనా ఉందా? ఆయా సంస్థలకు ఐఐటీ స్టాండర్డ్స్ ఉండాలని, ఇంటర్నేషనల్ ల్యాబ్ స్టాండర్డ్స్ ఉండాలని ఏమైనా నిబంధనలున్నాయా? అత్యున్నత ప్రమాణాలతో కూడిన స్టాఫ్‌ను డెప్లాయ్ చేయాలనే నిబంధన ఉంది. అలాంటి కొలమానాలు పెట్టే విధానం మీరు సెలక్ట్ చేశారా? ఆయా సంస్థలను టెండర్ల ద్వారా సెలక్ట్ చేశారా? వారిని టెండరుద్వారా సెలక్ట్ చేసినపుడు మీరు ఆ సందర్భంలో విశ్వవిద్యాలయాలలో కానీ, ఉన్నత సాంకేతిక సంస్థలలో ఉన్న క్వాలిఫైడ్ వ్యక్తులతో టైఅప్ చేయాలన్నది వాస్తవమా? కాదా? థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ చేస్తున్న సంస్థ ప్రతి సైట్ దగ్గర అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా లేబరేటరీ పెట్టారా? ఆ విధంగా ప్రతి ప్రాజెక్టు దగ్గర ఈ రాష్ట్రంలో ల్యాబ్‌లు పెట్టారా? పర్మనెంట్ ల్యాబ్‌తోబాటు మొబైల్ ల్యాబ్స్ పెట్టాలనే నిబంధన కూడా ఉంది. ఆ విధంగా మొబైల్ ల్యాబ్స్ ఏమైనా పెట్టారా? ప్రతిదీ స్టాండర్డైజేషన్ చేశారా అని అడుగుతున్నాను. టెక్నికల్ కండిషన్స్‌లో స్టీలు గురించి గూడ చాలా స్పష్టంగా చెప్పారు.

థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్‌కోసం మీరు ఒక అగ్రిమెంట్ చేసుకున్నారు. అందులో కూడా చాలా స్పష్టంగా చెప్పారు. దానిలో ఉన్న నిబంధన ఏమిటంటే రీరోల్ చేసిన స్టీల్ వాడరాదనే నిబంధన ఉంది. టాటా, విశాఖ స్టీల్, సెయిల్ సంస్థల స్టీల్‌నే వాడాలనే నిబంధన ఉంది. దానినేమైనా మీరు పరిశీలించారా? ప్రతి ప్రాజెక్టు దగ్గర వాడే సిమెంటులో ప్రతి బ్యాచ్‌ను వాడే ముందు టెస్ట్ చేసి, మంచి ఫలితాలు వచ్చిన తరువాతే వాడాలి. అటువంటి విధానాన్ని మీరు పాటిస్తున్నారా? ప్రతి క్యూబిక్ మీటరుకు ఒక సిమెంటు బ్లాకు తీసుకొని టెస్ట్ చేయాలి, దానిమీద తేదీ, సమయం కూడా ఉండే విధంగా చూడాలి.

మిస్టర్ స్పీకర్ : జనార్ధనరెడ్డిగారూ, మీరు ప్రాజెక్టులో క్వాలిటీ కంట్రోల్ ఉండాలని అడుగుతున్నారు. అవి ఉన్నాయా, లేవా అని అడగండి. ఆ విధమైన కండిషన్స్ ఏమున్నాయో స్పష్టంగా చెప్పనవసరంలేదు.

డా. నాగం జనార్థనరెడ్డి : అధ్యక్షా, ప్రాజెక్టుల్లో చాలా మోసం జరుగుతున్నది. మొత్తం ప్రాజెక్టు ఖర్చులో అరశాతం అనగా ఏడు వందల కోట్ల రూపాయలు ఆయా సంస్థలకు చెల్లిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : మీరు దయచేసి వినండి. క్వాలిటీ కంట్రోల్ కండిషన్స్ ఉన్నాయి. ఆయా కండిషన్లను ఫాలో అవుతున్నారా, లేదా అని అడగండి. ఆ విధానంలోని కండిషన్లు అన్నీ చెప్పే అవసరంలేదు కదా!

డా.నాగం జనార్థనరెడ్డి : అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి. లేకపోతే నేను వెళ్లిపోతాను.

MR.SPEAKER : I am only advising you. మీరు సభా సమయాన్ని వృథా చేయకండి.

డా.నాగం జనార్థనరెడ్డి : అధ్యక్షా, నేను సభా సమయాన్ని వృథా చేయడంలేదు. రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీని ఆపాలనే ప్రయత్నం చేస్తున్నాను. క్వాలిటీ మెయింటెన్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నాను. (తాను తెచ్చిన పుస్తకాలను చూపిస్తూ) ఈ పుస్తకాలను ఎందుకు తెచ్చాను? ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులలో నాణ్యత ఉండాలనే నా తాపత్రయం .

MR.SPEAKER : Janardhan Reddy garu, I am only advising you. Instead of wasting your time by getting into minute details, మీ దగ్గర స్పెసిఫిక్‌గా ఈ కండిషన్స్ ప్రకారం జరగని సంఘటనలు ఏమైనా ఉంటే You just mention that. He will reply to that.

డా. నాగం జనార్థనరెడ్డి : అధ్యక్షా, క్వాలిటీ కంట్రోల్ జరగడం లేదనే నేను చెబుతున్నాను. ప్రాజెక్టుల్లో నిర్మాణాలు జరుగుతున్నప్పుడు క్యూబిక్ మీటరుకు ఒక సిమెంట్ బ్లాకు తీసుకొని, దానిమీద తేదీ, సమయం వేయాలి. తరువాత మొదటి రోజున, పదకొండవ రోజున, పద్నాలుగవ తేదీన దాని గట్టిదనం చూడాలి. కానీ ప్రాజెక్టుల విషయంలో ఇది జరగడంలేదనే ప్రభుత్వంపై నా అభియోగం.

మిస్టర్ స్పీకర్ : జనార్థనరెడ్డిగారూ, నాలుగు సంవత్సరాలలో ఈ ప్రశ్నలు అడిగీ, అడిగీ మీరు డాక్టరు నుంచి ఇంజనీర్ అయ్యారు.

డా. నాగం జనార్థనరెడ్డి : అధ్యక్షా, ప్రాజెక్టుల్లో బండ్ వర్క్‌కు ఉపయోగించే మట్టిని సెలక్ట్ చ్జేయడానికి క్వారీకి వెళ్లి టెస్ట్ చేయాలి. అందులో క్లే కంటెంట్, సిల్ట్ కంటెంట్ ఎంత ఉందో టెస్ట్ చేయాలి. మరలా సైట్‌వద్దకు మట్టి వచ్చిన తరువాత టెస్ట్ చేయాలి. తొమ్మిది అంగుళాలకు మించి మట్టి వేయకూడదు. లేయర్ బై లేయర్ కన్సాలిడేట్ చేయాలి. కానీ ఆ విధంగా ఎక్కడా జరగడంలేదు. ఒకేసారి రెండు, మూడు మీటర్ల మందాన పోస్తున్నారు. 98 శాతం ప్రాక్టర్ డెన్సిటీ వచ్చేవరకు కన్సాలిడేట్ చేయాలి, కానీ అది కూడా జరగడంలేదు. అందువలననే చిన్న చిన్న వర్షాలకు కూడా ప్రాజెక్టులకు గండ్లు పడుతున్నాయి. అందుకోసం నేను ప్రభుత్వానికి మంచి సలహాలు ఇచ్చే ప్రయత్నం, రాష్ట్ర ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేస్తున్నాను. అందువలన దయచేసి రెండు నిమిషాలు అడ్డుపడకుండా సమయం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే పర్యవేక్షణ గురించి..........

మిస్టర్ స్పీకర్ ః నేను మీకు అడ్డుపడడంలేదు, కేవలం సూచనలు ఇస్తున్నాను. మీరు డాక్టరునుంచి ఇంజనీర్ అయ్యారని చెబుతున్నాను.

శ్రీ నోముల నర్సింహ్మయ్య(నక్రెకల్) ః అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారు ఎంబీబీఎస్ పూర్తిచేసి నర్సింగ్ హోం పెట్టి ప్రజలకు సేవచేశారు. ఇప్పుడు ప్రాజెక్టుల విషయంపై ఏ టు జడ్ అన్ని చెబుతున్నారు. అందువల వారు ఇంజనీర్ అయ్యారు. ఇలా కావడంవలన భవిష్యత్తులో చాలా ఉపయోగం కలుగుతుంది.

డా.నాగం జనార్ధనరెడ్డి ః అధ్యక్షా, మీకు, నోముల నర్సింహ్మయ్యగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఏదైనా ఒక విషయాన్ని గురించి లోతుగా తెలుసుకోవడం, విషయ పరిజ్ఞానం పెంచుకోవడం, దానిని ఆస్వాదించడం నాకు అలవాటు. ఒక విషయంపై తెలియకుండా, సమాచారం లేకుండా, వాస్తవాలు తెలుసుకోకుండా నేను మాట్లాడను. ప్రాజెక్టు నిర్మాణాల్లో సూపర్‌విజన్ గురించి నిపుణులు ఉండాలి. ఆరుగురు క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్లు అట. ఏడు మంది క్వాలిఫైడ్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్‌ల విద్యార్హతలతో సహా ఉన్నాయి. వారిలో ఎంటెక్, బీటెక్ చేసినవారున్నారు. కానీ ఒక్కరు క్వాలిటీ ఇంజనీర్లు లేరు. మనం కూడా మన జిల్లాల్లో ప్రాజెక్టులను చూస్తున్నాం . వాటికి క్వాలిఫైడ్ ఇంజనీర్లు ఉన్నారా? వారితో ప్రభుత్వం అగ్రిమెంట్జ్ చేసుకున్నది కానీ ఒక్కరు కూడా క్వాలిఫైడ్ క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది లేరు. ఇలా చేయడం పూర్తిగా అన్యాయం . సైట్‌లో పని జరుగుతున్నప్పుడు ఆ పనిలో నాణ్యత ఉండేలా చూడాల్సిన బాధ్యత వారిది. అందుకోసం ప్రాజెక్టు వ్యయంలో అర శాతం వారికి చెల్లిస్తున్నాం .

మిస్టర్ స్పీకర్ ః మీరు వివరాలు ఇచ్చారు కదా, మీ ప్రశ్న ఏమిటో అడగండి.

డా. నాగం జనార్ధనరెడ్డి ః అధ్యక్షా, క్వాలిటీ కంట్రోల్‌లో ఎవరూ తగిన అర్హత కలిగినవారు లేరు. ఈ విషయం టీవీ 9లో చాలా స్పష్టంగా వచ్చింది. పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదివినవారు, తగిన అర్హతలేనివారు క్వాలిటీ చూస్తున్న విషయం వాస్తవం కాదా? క్వాలిటీ సరిగా లేకనే దేవాదుల పైప్‌లైన్‌ల పరిస్థితి ఏ విధంగా ఉందో చూశాం. ఆ పైప్ లైన్లలో నాణ్యత లేదని ఒప్పుకోమంటే ఈ మంత్రిగారు ఒప్పుకోరు. అక్కడ వాడుతున్న స్టీల్ టాటా, సెయిల్, విశాఖ స్టీల్‌కు సంబంధించిందా? లేక వేరా? కాంట్రాక్టర్ల కింద సబ్ కాంట్రాక్టర్లు, వారి కింద సబ్ సబ్ కాంట్రాక్టర్లు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తగిన అర్హతలు లేనివారు పనులను పర్యవేక్షిస్తున్నారు. కాంట్రాక్టర్లకు, సబ్ కాంట్రాక్టర్లకు వేరే అర్హతలు ఉండాల్సిన అవసరం లేదు, కేవలం వారికి మంత్రిగారిని సంతృప్తిపరచే క్వాలిఫికేషన్ ఉంటే సరిపోతుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, This is the age of specialization. నేను కూడా ఇంజనీర్‌నే. కానీ నేను చేసింది ఎక్కడో అంతరిక్షానికి, విమాన ప్రయాణానికి సంబంధించి ఒక చిన్న పార్ట్ మాత్రమే చేయగలిగాను. I am not a perfect man in that also చాలామంది రకరకాలు ప్రావీణ్యం సంపాదిస్తున్నారని తెలిసింది. చాలా సంతోషం . They should be experts, masters, but not Jack of all. That is what required in the present day operation. Anyway,

(అంతరాయం)

కొంతమందికి ఎప్పుడూ అదే కనిపిస్తుంది. వారికి ఇంకేమీ కనిపించదు. మొట్టమొదటసారిగా ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రాజెక్టుల్లో నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని , రాజీ పడకూడదని, జలయజ్ఞంలో చేపట్టిన కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కొత్త విధానాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. దాంట్లో థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్‌లో ఎంప్యానల్‌మెంట్‌కు కొన్ని కండిషన్స్ పెట్టారు. అందులో మొదటి కండిషన్. The (18) firms enlisted for empanelment are as follows;

1. M/s Lasavas Consultants
2. M/s T.U.V. Subsidiaries (India) Ltd
3. S.G.S. India Project Limited
4. .T.P. Consultants Pvt Ltd, New Delhi
5. RVGLI, SPIL Joint Venture
6. Willsberthwith Associates Pvt Ltd
7. Tahlin Consultants Engineers Ltd, New Delhi
8. C.S. India Pvt Ltd, New Delhi
9. Water and Power consultants Associates Ltd, Haryana
10. Becons Society Fanchise, New Delhi
11. Engineers' India Ltd.

ఉ 10.00

12. C.C. Patel & Associates, Gandhinagar, Gujarat
13. L.G. Eastern Ltd, Mumbai
14. National Council for Cement & Building Material, Hyderabad
15. Nyak Infrastructure Constructing Engineers Pvt. Ltd
16. Nyac, Hyderabad
17. Cecon Services Pvt. Ltd, Bangalore
18. Erinco India Pvt. Ltd, New Delhi

ఈ 18 సంస్థలను ఈ నిబంధనల మేరకు empanel చేయడం జరిగింది. అంటే మళ్లీ వీటిలో టెండర్లు పిలిచి ఈ కాంట్రాక్టు థర్డ్ పార్టీ క్వాలిటీ కాంట్రాక్టులో ఇవ్వడం జరిగింది. దీనిలో 10 సంస్థలకు, ఇంకా చెప్పాలంటే సుదీర్ఘంగా ఈ empanelment కు ఏమేమి టాస్క్స్ అంటే ఈ క్వాలిటీ ఎస్యూరెన్స్ చెక్స్ on going వర్క్స్ గానీ, Contractor PMP suggestions గానీ, Initial designs specifications గానీ, Checks on completed works గానీ చాలా వివరంగా వున్నాయి. నాకు నిజంగా చదవాలని వుంది. మీరు పర్మిషన్ ఇస్తే చదువుతాను. ఇదేదో మామూలుగా చెయ్యాలని చేస్తున్నట్లుగా, కనిపించడానికి చేస్తున్న పనిగా చేయకుండా వారి మనోధైర్యాన్ని దెబ్బతీయకండి. ఇది ఒక మంచి కార్యక్రమం కోసం కొత్త విధానాన్ని తీసుకువచ్చి ఉన్నతమైన నిర్మాణ సంస్థలను, నాణ్యతను పర్యవేక్షించే సంస్థలను empanelment చేయడం జరిగింది. దానిలో మళ్లీ టెండరు ప్రాసెస్‌లో పది సంస్థలు మాత్రమే పాల్గొన్నాయి. ఈ 10 సంస్థలలో SGS India Pvt Ltd వారికి 6 ప్యాకేజీలు, National Academy of Construction వారికి 2 ప్యాకేజీలు, PUV India Ltd వారికి 6 ప్యాకేజీలు, Engineering Staff College of India, Hyderabad వారికి 2 ప్యాకేజీలు, L.G. Eastern India Limited వారికి 7 ప్యాకేజీలు, Lasavas Consultants వారికి 6 ప్యాకేజీలు, Vasas Ltd వారికి 1 ప్యాకేజీ, CS India Private Limited, Delhi వారికి 6 ప్యాకేజీలు, Indian Regd. Shipping, Hyderabad వారికి 1 ప్యాకేజీ మొత్తం దాదాపు 40 పైచిలుకు ప్యాకేజీలు ఇందులో ఇమిడ్చబడ్డాయి. ఇది

Open Competitionలో సంస్థలు పోటీపడి తీసుకున్నాయి. వీటి వ్యాల్యూ మొత్తం 165 కోట్ల రూపాయలుగా నిర్ధారణ జరిగింది. 165 కోట్ల రూపాయలకు టెండర్లు ఇచ్చారు. కాని వారేమో హౌస్‌లో నిలబడి 700 కోట్ల రూపాయలకు ఇచ్చారనే మాట చెబుతున్నారు. వాస్తవం 165 కోట్ల రూపాయలు అయితే వక్రీకరించి ఈ సభలో ప్రజలు చూస్తున్నారు కదా, మేము ప్రతిపక్షంలో వున్నాము కదా అని అవాస్తవాలను చిత్రీకరించే పని ప్రచారం కోసమేనని ఈ ప్రశ్నా సమయాన్ని ఉపయోగిస్తున్నారనేది చాలా స్పష్టంగా తెలుస్తుంది. దీనిలో ఏ మాత్రం పొరపాట్లు లేవని చెబుతున్నాను. అదే విధంగా థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్. వేరే ఆర్గనైజేషన్స్‌లో ఇప్పుడు మెట్రో రైల్వేస్‌లో, నేషనల్ హైవేస్‌లో, స్టేట్ హైవే ప్రాజెక్టులలో, పంచాయితీ రాజ్ డిపార్టుమెంట్‌లో, వాటర్ రిసోర్స్ డిపార్టుమెంట్‌లో, డిడిఏలో, కామన్‌వెల్త్ వర్క్స్‌లో కూడా ఈ రకంగా ఈ మధ్యనే చేయడం జరుగుతా వుంది. ఈ పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారి జలయజ్ఞం కార్యక్రమంలో ప్రవేశపెట్టింది. దీని మీద అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాము. ఒక్క విషయం అధ్యక్షా, ఇది ఒక డాక్యుమెంటరీ. ఇది ఎన్ని పేజీలు వుందో కూడా నేను చూడలేదు. నిన్న 8 గంటలు కూర్చున్నాను. దీని గురించి అర్థం చేసుకోడానికి మాత్రమే ప్రయత్నం చేశాను. దాదాపు 225 పేజీల డాక్యుమెంట్. ఇది కేవలం ఒప్పందం మాత్రమే. దీనిలో ఇక్కడ కనుక చూసినట్లయితే అది ఒక ప్యాకేజీకి, ఒక నిర్మాణ సంస్థకు థర్డ్ పార్టీ కంట్రోల్‌కి ఒప్పందం చేసుకున్న డాక్యుమెంట్. ఇకపోతే just to give you gist, థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఆంధ్రా రీజియన్స్‌ది ఫర్ ఎగ్జాంపుల్. ఇందులో 2007-08లో ఎన్ని టెస్ట్‌లు చేశారనేదానికి ఒకసారి చదివి వినిపిస్తాను. IGH India Ltd 2007-08లో 13,359 టెస్ట్‌లు జరిపింది. అట్లాగే SGH India Pvt Ltd, Secunderabad 12,483. ప్యాకేజీ నెం.2లో National Consultancy for Planning and Engineering 10th Packageలో 1728 టెస్ట్‌లు, National Academy of Construction, Hyderabad 17th ప్యాకేజీలో 878 టెస్ట్‌లు, TUV, SOP South Asia Private Limited వారు 8,445 టెస్ట్‌లు, ప్యాకేజీ నెం.18లో TUV SOP Asia Ltd వారు 2,835 టెస్ట్‌లు, అదే విధంగా Engineering Staff College of India, Hyderabad వారు 3,486 టెస్ట్‌లు, TUV SOP Asia Ltd 21 ప్యాకేజీలో 2,994, TUV SOP Asia Ltd ప్యాకేజీ నెం.22లో 2,149, Engineering Staff College of India, Hyderabad వారు 2007-08లో ప్యాకేజీ నెం.23లో 11,255 టెస్ట్‌లు జరిపారు. ఇదేదో ఆషామాషీగా చేస్తుంది కాదు. ఇది EPC ఏజెన్సీ కూడా చెక్ చేస్తూ వుంది. తరువాత Vigilence and Enforcement checks కూడా వున్నాయి. ఈ విధంగా పలు దఫాలలో, పలు రకాలుగా, చాలా సందర్భాలలో ఈ పరీక్షలు జరపబడుతూ వున్నాయి. ఇది కనుక చూసినట్లయితే ఒక్కొక్క ఏజెన్సీలో ఒక్కొక్క ప్యాకేజీలో ఒక నెల రోజులలో ఏ మాత్రం టెస్ట్‌లు జరిగాయి, ఏమిటనేది జరిగిన పరీక్షల సారాంశం. ఇదేదో ఆషామాషీది కాదు. ఇది కాకుండా ఆన్ లైన్‌లో కూడా ఈ టెస్ట్‌ల యొక్క పూర్తి వివరాలు మొట్టమొదటిసారిగా వుంచడం జరిగింది. ఎవరైనా నిపుణులు గానీ, రాజకీయ విశ్లేషకులు గానీ చూడదలచుకుంటే చూపించే అవకాశం కోసం, పారదర్శకత కోసం ఈ టెస్ట్‌ల రిపోర్టులు కూడా వుంచడం జరుగుతా వుంది. దీని మీద పొరపాట్లు వుంటే తప్పనిసరిగా సూచనలు, సలహాలు ఇస్తే మేము స్వీకరిస్తామనే మాట కూడా చెబుతున్నాము.

MR. SPEAKER : Janardhan Reddy garu, now, this is last. మీటింగ్ తరువాత క్లోజ్ చేస్తాను, anything specific, please ask.

డా.యన్. జనార్ధన రెడ్డి : సార్, ఇప్పుడు నేను లేచే వరకు మొట్టమొదటనే రెస్ట్రిక్షన్స్ వస్తాయి, ఎందుకు సార్?

మిస్టర్ స్పీకర్ : ఎందుకంటే మీకు బ్రేక్ పెడితేనే మీరు ఆగుతారు. Now please listen to me. When advice comes from the Chair, you have to reciprocate it in Honourable way. నేను ఒక సూచన చెప్పాను. మీరు మొదట మాట్లాడుతూ చాలా వివరాలు చెప్పారు. దానికి వివరంగా మినిష్టరు గారు రిప్లయ్ ఇచ్చారు. Now, anything specific, you please ask. We are only in 3rd question. మిగతావి టేకప్ చేయాలి.

DR.N. JANARDHANA REDDY : Sir, are you satisfied with the answer? 136 కోట్ల రూపాయల ప్రాజెక్టులు చేస్తున్నప్పుడు ఆ పర్సెంట్‌లో అగ్రిమెంటు చేసుకున్నది వాస్తవం కాదా? ఆఫ్ పర్సెంట్ అంటే 700 కోట్ల రూపాయలకు 136 కోట్ల రూపాయలు కాదా సార్? 1,36,000 కోట్ల రూపాయలకు మీరు చేసుకుంటూ ఆఫ్ పర్సెంట్ అంటే 700 కోట్ల రూపాయలకు రాదా? పోనీ రెండు కోట్ల రూపాయలు తక్కువ, 698 కోట్ల రూపాయలు. ఈ రోజు నేను స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను, దానికి సమాధానం చెప్పమనండి సార్. దేవాదుల వుంది సార్. దేవాదులకు ఏ స్టీలు వాడారో చెప్పమనండి? కాంట్రాక్టర్లు వాళ్లు చేస్తున్నారా? సబ్ –కాంట్రాక్టర్లు చేస్తున్నారా అనేది చెప్పమని అడిగితే దానికి సమాధానం లేదు. చాలా సంతృప్తికరమైన ఒక వార్త చెప్పారు. ఈ రోజు మొట్టమొదటిసారిగా 250 పేజీలు వున్నటువంటి అగ్రిమెంటు కాపీ గానీ, ప్రీబిడ్ క్వాలిఫికేషన్ కాపీ గానీ ఈ రోజు చదివారంట సార్. 8 గంటలు చదివారంట సార్. అది కూడా అర్థం చేసుకొనే ప్రయత్నం చేశానని అంటున్న ఈయన మన రాష్ట్రానికి ఇరిగేషన్ శాఖకు మంత్రి. ఇంతకంటే ఘోరమైన విషయం వుంటుందా సార్. 1,36,000 కోట్ల రూపాయల ప్రాజెక్టు చేస్తూ వుంటే మంత్రికే సమాధానం లేకపోతే ఏ విధంగా ప్రాజెక్టులు కన్‌స్ట్రక్ట్ చేస్తారో ఒకసారి అర్థం చేసుకోమని చెప్పి నేను సభను కోరుతున్నాను. ఇక్కడ చాలా అల్ట్రా సౌండ్ టెస్ట్ చేశామని అన్నారు సార్. ఇది పైప్ టు పైప్ జాయింట్ చేసినప్పుడు దానిలో ఒకవేళ సెంట్రుక దూరే హోల్ వుంటే కూడా దానిలో ఐడెంటిఫై అవుతుంది సార్.

ఉ.10.10

జాయింట్ చుట్టూ రేడియోగ్రఫీ చేస్తారు. ఇవన్నీ సరిగ్గా ఉంటే 100% ప్రాజెక్టుకి సేఫ్టీ ఉంటుంది. సరిగ్గా స్టీల్ వాడి ఉంటే అది టాటా స్టీల్ గానీ, సెయిల్ స్టీల్ గానీ, వైఎస్‌పి స్టీల్ గానీ, వాడి ఉంటే నాణ్యత ఉంటుంది. వీళ్లు అది కూడా చెక్ చేయరు. ఏ ప్రాజెక్టులో ఏ స్టీల్ వాడుతున్నారో ఈ మంత్రి గారికి పట్టదు. ఇంకొక్క విషయం నేను సూటిగా మంత్రి గారిని అడుగుతున్నాను. ఇప్పుడు మంత్రి గారు చూపించిన అగ్రిమెంటులో పేమెంట్లు ఎవరు చేయాలి? సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేమెంట్ చేయాలి. దురదృష్టం, ఈ మంత్రి గారు దీన్ని సెంట్రలైజ్ చేసుకొన్నారు. సెంట్రలైజ్ చేసి Special Design Circle అని ఒక ఆఫీసు పెట్టి మొత్తం హైదరాబాదులో పేమెంట్ జరుగుతున్నది. నిబంధనలను అతిక్రమించే అధికారం ఈ మంత్రికి ఉందా? సెంట్రలైజ్ చేసి క్వాలిటీ కంట్రోలు లేకున్నా వాళ్లకు పేమెంట్లు చేస్తూ, హాఫ్ పర్సెంటో, పావు పర్సెంటో మా మంత్రి గారికి. ఇవాళ క్వాలిటీ ఎక్కడకు పోతుంది సార్, గాలికి పోకపోతే. సెంట్రలైజ్ ఎందుకు చేయవలసి వచ్చిందో ఒకసారి చెప్పమని మంత్రి గారిని అడుగుతున్నాను. ఇంకొక విషయం సబ్ కాంట్రాక్టర్లు ఈ సబ్ స్టాండర్డు వర్కు చేస్తున్నారు. సబ్ సబ్ కాంట్రాక్టర్లు కూడా సబ్ స్టాండర్డు వర్కు చేస్తున్నారు. Vigilance and Enforcement report ఇచ్చినా దీని మీద చర్య తీసుకొని ఈ మంత్రి, ఈ ప్రాజెక్టులను ఏ విధంగా కాపాడతారో చెప్పమని కోరుతున్నాను. ఇవాళ థర్డ్ లిఫ్టు అని చెప్పారు. ఒక క్యూబిక్ మీటరుకి రు.2000/- పే

చేస్తున్నారు. నిన్ననే ఏవైతే చేవెళ్ల, ప్రాణహిత పెట్టారో దాంట్లో క్యూబిక్ మీటరుకి రు.500/- పెట్టారు. రు.2000/- అది కూడా రివైజుడు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ తీసుకున్నారు. ఎన్ని కోట్ల రూపాయలు దండుకొంటున్నారో ఒక్కసారి అర్థం చేసుకోండి. చివరగా ఒకటి అడుగుతున్నాను. పాలెం వాగుకి మొన్న గండి పడింది. గండి పడిన పాలెం వాగుని మరలా ఎవరు కట్టాలి? డిజైన్ చేయవలసిన బాధ్యత కాంట్రాక్టరుదే కదా. గుండ్లవాగుది అదే పరిస్థితి కదా. తాడిపూడిది అదే పరిస్థితి కదా. హంద్రీనీవా కూడా అట్లాగే ఉంది. ఈ ప్రాజెక్టులకి సంబంధించి నిబంధన ఒకటి ఉంది. ఏవైతే ప్రాజెక్టులు నాణ్యత లేకుండా, తెగిపోయినా, క్వాలిటీ లేకపోయినా దానికి నష్ట పరిహారం 50% కాంట్రాక్టరు, 50% థర్డ్ క్వాలిటీ కంట్రోలరు చేయాలనే నిబంధన ఉందా? లేదా? దాని ప్రకారం మీరు వసూలు చేస్తున్నారా?లేదా? అది చెప్పమని నేనడుగుతూ ఉంటే ఉపన్యాసం ఇస్తారేంటి సార్?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ప్రశ్నలు సరిగ్గా ఒకటి తరువాత ఒకటి అడిగితే అన్నిటికీ సమాధానాలు చెప్పడానికి రెడీగా ఉన్నాను. కానీ పంపులు ISI స్టాండర్డు ఉన్నాయా? సెంట్రల్ ల్యాబ్స్ ఉన్నాయా? మొబైల్ ల్యాబ్స్ ఉన్నాయా? అని అడుగుతున్నారు. ఈ థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోలు ఏజెన్సీస్, సెంట్రల్ ల్యాబ్స్, మొబైల్ ల్యాబ్స్ as per agreement conditions ఏర్పాటు చేశారు. ఈ సమాధానం నేను నా మొదటి సమాధానంలో చెప్పలేనందుకు విచారిస్తున్నాను. తరువాత స్టీల్ గురించి అడిగారు. They are all according to the ISI standards and at present we are using ViZag Steel Plant Steel. తరువాత నిబంధనలను అతిక్రమించారని అంటున్నారు. కానీ నిబంధనలను ఎక్కడా అతిక్రమించలేదు. ఎక్కడైతే పొరపాట్లు జరిగాయో నేను సమాధానంలోనే చెప్పాను, వారి మీద చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటున్నది. అదే విధంగా ఇంకా మిగతా వివరాలు అడిగారు. ఇందులో అయితే నేను మొత్తం చదివి వినిపించాను, కొత్తగా అడిగింది ఏమీ లేదు. అడిగిందేమిటి అంటే పాలెంవాగు, గుండ్లవాగు నీటి విషయంలో నాణ్యత లేకుండా పోయిందని అన్నారు. గుండ్లవాగు విషయంలో గతంలో ఈ సభలో వివరంగా చెప్పాను, బయట కూడా చెప్పాను. అదే విధంగా పాలెంవాగు దెబ్బ తినడం మాత్రం వాస్తవం. దీని మీద నిపుణుల కమిటీ వేశాం. నిపుణుల కమిటీ బహుశా పది రోజుల్లో మూడవసారి కలిసి రిపోర్టు ఇస్తుంది. కానీ ఇక్కడ ఒక అంశం, ఇన్ని ప్రాజెక్టులు నిర్మిస్తున్న సందర్భంలో ఏ లోపం వలన జరుగుతుందో అనేది పూర్తి స్థాయిలో నిర్ధారణ చేయవలసిన అవసరం ఉంది. నేను సమర్థించడానికి ఈ అంశాన్ని ప్రతిపాదించడం లేదు. కానీ పాలెం వాగు ప్రక్కనే పది కిలోమీటర్ల దగ్గర రాళ్లవాగు అనుకుంటాను, 1977 లో పునాది రాయి వేసి 1979 లో పూర్తి చేస్తే ఈనాటి వరకు కూడా పూర్తి స్థాయిలో నీళ్లు నిలిపే అవకాశం దొరకడం లేదు. ఇది పాలెంవాగు యొక్క నిర్మాణం కోసం సమర్థించడానికి చెప్పేది కాదు. సాంకేతిక పరమైన అంశాలను కూలంకషంగా ........ 1979లో అంటే దాదాపు 28, 29 సంవత్సరాలు.

(డా.నాగం జనార్ధన్‌రెడ్డిచే అంతరాయం)

అవునయ్యా మేము చూస్తున్నాం, మేమే నీళ్లిస్తాం, మేమే ప్రాజెక్టులు కడతాం. ఇప్పటి వరకు నీళ్లు ఇచ్చింది మీకు కనబడడం లేదా? ఇప్పటి వరకు 14 లక్షల పై చిలుకు ఎకరాలకు నీళ్లిస్తున్నాం, ఇంకా ఇస్తాం, నాణ్యతకు రాజీపడకుండా చర్యలు తీసుకొంటాం. సాంకేతిక లోపాలను భూతద్దంలో చూపించి ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి రాజకీయ లబ్ధి చేసుకుందామనే ఉద్దేశానికి ప్రజలు తయారుగా లేరని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

MR.SPEAKER : Question No. 9844.

(అంతరాయం)

that's enough. Ok, Nagam Janardhan Reddy garu, register your protest.

డా.నాగం జనార్ధనరెడ్డి : సార్, గౌరవనీయులైన మంత్రి గారు చాలా సంతోషంగా ఉన్నారు. మొత్తం టోటల్‌గా financially, he became sound. ఇవాళ ఆయన పరిస్థితి ఎలా ఉందంటే కేవలం ఎదురు దాడి, హావభావాల తోటి సమాధానం చెప్పకుండా.... నేను మీ ద్వారా ఇంతకు ముందే అడిగాను, ఎవరైతే ఇంజనీర్లను అపాయింట్ చేసుకున్నారో వాళ్లు ఫీల్డ్‌లో ఉన్నారా అని అడిగాను. దానికి సమాధానం చెప్పలేదు. నేనడిగిన వాటిల్లో ఒక్క దానికి సమాధానం చెప్పారు గానీ రెండవ దానికి సమాధానం చెప్పలేదు. ఇప్పుడు నేను ఒకటే అడుగుతున్నాను. రాష్ట్రంలో ఇంత పెద్దయెత్తున ప్రాజెక్టులు కడుతున్నప్పుడు బాధ్యత ఉండాలి. ప్రభుత్వానికి బాధ్యత ఉండాలి, సంబంధిత ఇంజనీర్లకు బాధ్యత ఉండాలి. థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ వాళ్ల దగ్గర పెద్ద గ్యారెంటీలు ఏమీ లేవు. వాళ్లు ఎప్పుడైనా తప్పుకొని వెళ్లి పోవచ్చు. ప్రాజెక్టులు కూలి పోతే....... పాలెంవాగు రెండు సార్లు తెగిపోయింది. మొదటిసారి తెగిపోయినప్పుడు రు.14 కోట్లు కాంట్రాక్టరు భరించాల్సిన డబ్బు ప్రభుత్వం భరించింది. ఇది సిగ్గు పడాల్సిన విషయం. గుండ్లవాగులో కూడా అదే పరిస్థితి ఉంది. కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేది తప్పితే ఈ ప్రభుత్వం ఒక్కటి కూడా చేయడం లేదు. ఈ రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణంలో చేపట్టవలసిన నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కేవలం కాంట్రాక్టర్లకు దోచి పెట్టే విధంగా ఉన్న ఈ మంత్రి, ఈ ప్రభుత్వం చర్యలకు మేము నిరసన తెలియచేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ : ఓకె.

డా.నాగం జనార్ధనరెడ్డి : సార్, ఒక్క నిముషం నేను నిరసన తెలియచేస్తాను.

మిస్టర్ స్పీకర్ : ప్రొటెస్ట్ తెలుపుతూనే మరలా ప్రొటెస్ట్ చెబుతానంటారు ఏమిటి?

డా.నాగం జనార్ధనరెడ్డి : సార్, మంత్రి గారికి నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో సబ్ కాంట్రాక్టర్లు, సబ్ సబ్ కాంట్రాక్టర్లు మీద విజిలెన్సు మరియు ఎన్‌ఫోర్సుమెంట్ రిపోర్టులు ఉన్నా చర్యలు తీసుకోకుండా కాంట్రాక్టర్లు ఎవరైతే అనర్హులతో పని చే యిస్తూ పనుల్లో నాణ్యత ఉంటుందని ఎట్లా అనుకొంటారు? దానికి నా నిరసన తెలియచేస్తున్నాను. క్వాలిటీ కంట్రోల్ వారు ఉన్నారు. ఎంత ప్రమాణంగా పని చేయాలో దానికి తగ్గించి పనులు చేసి పేమెంట్లు మాత్రం ఫుల్‌గా పొందుతున్నారు. దానికి నేను నిరసన తెలియచేసి కూర్చుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్.....

మిస్టర్ స్పీకర్ : మీరు కూడా నిరసన చెబుతారా? చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, వాళ్లు ప్రశ్నే అడగలేదు, నిరసన ఎట్లా తెలియచేస్తారు? వాళ్లకు నిరసన తెలియచేసే అవకాశం ఇవ్వకండి. నేను జనార్ధనరెడ్డి గారి నిరసనకు సమాధానం చెబుతాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మా భద్రాచలం ఎంఎల్ఏ గారు ఈ పాలెంవాగు తెగిపోయి రైతులకు నష్టం జరుగుతున్నదని పదే, పదే ప్రభుత్వం దృష్టికి, మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చినా, ఆ పనిలో

నాణ్యత రాక రైతాంగం నష్టపోయి ప్రభుత్వ ధనం నష్టం జరుగుతున్నందుకు సిపిఎమ్ పార్టీ తరఫున మేము నిరసన తెలియచేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారూ anything want you have. Ok, from TRS Party, వారు చర్చలో పార్టిసిపేట్ కారు కానీ అబ్‌జర్వేషన్‌ను బట్టి మరలా నిరసన చెబుతారు.

డా.కె.నగేష్ : అధ్యక్షా, కాంట్రాక్టర్ల పని విధానం వల్ల తెలంగాణా ప్రాజెక్టులు మాత్రమే లేటవుతున్నాయి. ఎన్నిసార్లు ఎన్ని రకాలుగా మేము నిరసన తెలియచేసినా మంత్రి గారికి గానీ ప్రభుత్వానికి తెలియచేసినా కూడా తెలంగాణా ప్రాజెక్టులు నత్తనడక నడుస్తున్నాయి. దానికి ఒకటి కాంట్రాక్టర్లు, రెండు, కాంట్రాక్టర్ సిస్టమ్‌లో ఉండే పద్ధతుల వల్ల నష్టం జరుగుతున్నది కాబట్టి టిఆర్ఎస్ పార్టీ తరఫున మా నిరసనను తెలియచేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు నాగం జనార్ధనరెడ్డి గారు నిరసన తెలియచేశారు. అది వారికున్న హక్కు. నేను కాదనడం లేదు. కానీ నిరసన తెలియచేసే సందర్భంలో ఆధారం లేకుండా ఆరోపణలు చేయడం వారికి పరిపాటి అయినా ఆ విషయం మరలా ఒకసారి రుజువు చేశారు. నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. పాలెంవాగు మొదటిసారి గండి పడిన సందర్భంగా ప్రభుత్వం రు.14 కోట్లు కాంట్రాక్టరు పే చేయవలసిన అవసరం ఉన్నా గానీ ప్రభుత్వమే డబ్బులు ఇచ్చి ఆ కట్ట నిర్మాణం చేసిందని ఒక ఉదంతాన్ని ఇక్కడ నిరసనలో తెలియచేశారు. వీళ్లు ఎన్ని సత్యదూరమైన ప్రకటనలు చేస్తున్నారనే దానికి ఇది ఒక నిదర్శనం. పాలెంవాగు మొదటిసారి గండి పడినప్పుడు ఒక నయాపైసా కూడా ప్రభుత్వం కాంట్రాక్టరుకి ఇవ్వలేదు.
ఉ. 10.20

ప్రభుత్వ సొమ్ము నయాపైసా కూడా దుర్వినియోగం కాలేదు. ఆ నిర్మాణ సంస్థ, తన నిధులతోనే, తనకు వచ్చిన ఇన్సూరెన్స్ నిధులచేతనే ఆ నిర్మాణం కొనసాగించబడింది. ప్రభుత్వం ఒక్క నయాపైసా కూడా ఖర్చు పెట్టలేదు. వాస్తవం ఈ విధంగా వుంటే, మరి నిరసన తెలియజేసే విషయంలో రు. 14 కోట్లు అనే అంకె ఎక్కడి నుంచి వచ్చిందో, ఆ డబ్బు ఎవరు, ఎవరికిచ్చారో, ఈయన ఎక్కడున్నాడో, మరి నాకైతే తెలియదు. ఈ రకమైన అసత్యాలు, ఆరోపణలు సభలో చేస్తూ వుంటే, మిగతా వాటికి సంబంధించి నేను చెప్పవలసిన దుర్గతి నాకు లేదని చెబుతున్నాను.

రెండవది పాలెంవాగు ప్రాజెక్టుకు సంబంధించి నష్ట పరిహారాన్ని గురించి అడిగారు. దాని గురించి ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నది. రైతులకు నష్ట పరిహారం ఎక్కడైతే ఇవ్వాల్సి వుందో, ఈ అంశం నాకు సంబంధించింది కాదు, ఇది కలామిటి అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన అంశం. నేను గతంలో ఇది పరిశీలించినప్పుడే, ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది, వారికి నష్ట పరిహారం ఇచ్చే విధంగా వుంటుంది. తరువాత, మిగతా విషయాలలో కమిటీ, తెలంగాణా ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయనే మాట గౌరవ సభ్యులు, ఇక్కడ తెలంగాణా రాష్ట్ర సమితికి సంబంధించిన గౌరవ సభ్యులు చెప్పారు. కానీ అందులో వాస్తవం లేదు. ఈనాడు రాష్ట్రంలో మెట్ట ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు, వర్షాభావ పరిస్థితులున్న ప్రాంతాలకు నదీ జలాలను తీసుకుపోవడమే లక్ష్యంగా, ఈ జలయజ్ఞం కార్యక్రమం మొదలయ్యింది. ఇవన్నీ, సమతుల్యం పాటించడానికి, వెనుకబాటు తనాన్ని రూపుమాపడానికి, వర్షాభావ పరిస్థితులున్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చేస్తున్న పథకాలని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా

తెలంగాణా లో ఇప్పటికే ఖర్చుబెడుతున్న దాంట్లో, యాభై శాతం పైచిలుకు నిధులు ఇక్కడే ఖర్చుబెడుతున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. అందులో ముఖ్యంగా, మొదటి సారిగా మహబూబ్‌నగర్ జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు చివరి దశలో వున్న విషయం, కరీంనగర్ జిల్లాలో ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయం గాని, అదేవిధంగా మిగతా ప్రాంతాల్లో మంథనిలో రానున్న ఎత్తిపోతల పథకం గాని, ఖమ్మం జిల్లాలో ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ ఎత్తిపోతల పథకాలు గాని, నల్గొండ జిల్లాలో ఏఎమ్ఆర్‌పీ విషయంగాని, సొరంగ మార్గం గాని, అదేవిధంగా అదిలాబాద్ జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టులు గాని, మునుపెన్నడూ కనీవిని ఎరగనటువంటి, ఊహించనటువంటి కార్యక్రమాలు వెనుకబడిన ప్రాంతాల్లో చేస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER : Yes, Minister for Labour and Employment Q.No. 9844.

(INTERRUPTIONS FROM SRI MALLU RAVI )

No. Mallu Ravi garu... that subject is closed now. They have registered their protest and the Minister has responded to the same. We will leave it here. At 10.30 AM we will have to close the Question Hour.

## ఎన్.టి.పి.సి. అనుబంధ పరిశ్రమలలో ఉపాధి

ప్రశ్న నెం.. 85 (9844)

Sri T. Gurumurthi Reddy (Pendurthi) : Will the Minister for Labour and Employment be pleased to state:

a) Whether there is any proposal with the Government to provide employment to the poor people in the affiliated industries of Central Government undertaking viz N.T.P.C., and

b) if so, the details thereof?

**MINISTER FOR LABOUR, EMPLOYMENT TRAINING & FACTORIES (SRI G. VINOD):**

a) Yes Sir.

b) Providing employment to the poor people in the affiliated industries of Central Government undertaking viz., N.T.P.C : The N.T.P.C., has provided a unit of thermal which has commenced in 2004.

The Rajiv Udyogasri Scheme is launched to provide training and employment to all the job seekers as well as to meet the manpower requirements of all the employers. Under this programme, the manpower needs of various establishments including affiliated industries or ancillary industries of all the compaines/corporations like NTPC, Simhadri (Visakhapatnam district) are being surveyed, potential job opportunities are identified, necessary skills/training is provided to the poor eligible people of the area and their placement is ensured in all such units/ industries.

The District Collector is the Chairman of the Rajiv Udyogasri Programme at District Level Committee and the District Employment Officer is the Member-Convener. The District Level Committee reviews and coordinates the activities of all the line deparmtents at the district level.

Various Line departments of the Government at the district level such as Indira kranthi Pathakam, Youth Services Department, Municipalities, (MEPMA) SC/ST/BC/Minorities Welfare Departments and other District Level Officers connected with training and employment, organize short term skill development programmes for the poor people including illiterate, semi illiterates and school leavers in the required occupational skills, have tied up with the industries and ensure the placement.

The ITIs, the ITCs, the private Training Centres and Training Centres of National Academy of Construction (NAC) APSRTC etc., also conduct short term training programme for upgradation of skills for placement, which is funded by the Rajiv Udyogasri Society.

As the NTPC Simhadri Plant is using the state of the art technology, which is severely restricting the direct job opportunities especially in workmen cadre, the department is concentrating on other industries coming in the vicinity such as industrial units in SEZ, other industrial units like WS industries (manufacture of Ceramic products), Uniparts (India) Ltd., (Manufacture of automobile space parts, Brandix (Manufacture of Garments) etc., for providing training and placement to the poor people.

Besides this, the poor people are beng trained for jobs in Pharma Units, situated in Pharma City of Vizag, which is 2 kms from NTPC, Simhadri Plant. A 3 month programme was conducted under Rajiv Udyogasri programme in Bulk Drug preparation for 52 B.Sc (Chemistry) passed candidates in M/s. Vishnu Chemical Ltd., and all of them have been given placements in the month of February, 2008.

Besides this the poor people are being trained in Dress making skills and helped to get jobs in Apparel Park at Vizag. LMV Driving Training is also beng provided at Driving Training School of APSRTC.

There are 2 more points which I would like the Hon'ble members to know. There are totally 509 employees working in N.T.P.C., wherein, the number of menfolk are 496 and womenfolk are 13. The management of N.T.P.C., has confirmed that there are sub industries affiliated to these units to come up and at a distance of 2 kms from Atchutapalli, which is very close to the Vizag Steel Plant, there is an SEZ which is coming up. This is going to provide the poor people maximum possible private jobs and training for the medium and small scale industris to come up.

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి : అధ్యక్షా, ఎన్టీపీసీ నిర్మాణ దశలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు, ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఆలోచనతో, కొంతమందికి అర్హతలను బట్టి ఉద్యోగాలు కల్పించే అవకాశం వున్నప్పటికీ, నిర్వాసితులకు పూర్తిగా న్యాయం జరగలేదు. అప్పుడున్నటువంటి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల స్థానికులకు అన్యాయం జరిగిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కనీసం అక్కడున్నటువంటి కాంట్రాక్టర్లు గాని, స్కిల్డ్ గాని, అన్‌స్కిల్డ్ గాని, ఎలాంటి ఉద్యోగాలు కూడా ఇచ్చిన సందర్భం లేదు. కాబట్టి, నిర్వాసితులకేమన్నా ఉద్యోగాలిచ్చే అవకాశముందా? వీరిలో ఎంతమందికి ఉద్యోగాలిచ్చే ఆలోచన వుంది? గతంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, ఎన్టీపీసీ ఎక్స్‌టెన్షన్‌లో రు. 5 వేల కోట్ల విలువైన నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం కూడా జరిగింది. ఈ నిర్వాసితులకు ఉద్యోగాలివ్వాలని ఆ రోజు కూడా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కర్మాగారం వల్ల, ఆ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వాయు కాలుష్యం, జల కాలుష్యం, వాతావరణ కాలుష్యం జరుగుతున్నటువంటి విషయం మీ దృష్టికేమన్నా వచ్చిందా? ఒకవేళ వస్తే, ఏమన్నా చర్యలు తీసుకున్నారా? గతంలో కూడా మా జిల్లా మంత్రి శ్రీ కొణతాల రామకృష్ణ గారు అక్కడున్నటువంటి ఎన్టీపీసీని విజిట్ చేయడం జరిగింది, ఎంప్లాయిమెంట్ విషయంలో కూడా ఉద్యోగాలివ్వాలని కోరడం జరిగింది. ఈ ఎన్టీపీసీకి భూసేకరణ సమయంలో ఎన్టీపీసీకి ఆనుకునివున్న తాళ్లవలస, దేవాడ, ఇస్లాంపేట, దాసరిపేట, ఆ

చుట్టుప్రక్కల వున్నటువంటి గ్రామాలు పూర్తిగా కాలుష్యానికి గురై ఆ ప్రాంతాలు నివాసం వుండలేనటువంటి పరిస్థితి వుంది. గతంలో వున్నటువంటి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, ఆ ప్రాంతాల్లో కనీసం ఎటువంటి సదుపాయాలు లేనటువంటి పరిస్థితులున్నాయి. కాబట్టి, ఆ గ్రామాలను వెంటనే అక్కడ నుంచి తరలించేందుకు చర్యలేమైనా తీసుకున్నారా? మరి ఎప్పటిలోగా తరలిస్తారో చెప్పాలి.

ఉ. 10.30

ఎన్‌టిపీసి కి చుట్టుప్రక్కల వున్న గ్రామాలకు గ్యాస్ పూర్తిగా వ్యాపిస్తోంది. ఈ గ్యాస్ వల్ల ఆ పరిసర గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు చర్మ వ్యాధులతో చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. అక్కడ వున్నటువంటి ఎన్‌టిపీసి వల్ల ఈ ఇబ్బందులు వస్తున్నాయి. దీనికి సంబంధించి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ఆ గ్రామాలను తరలించి అక్కడున్న ప్రజలను ఆదుకోవాలని మీ ద్వారా గౌ. మంత్రి గారిని ఈ సందర్భంగా కోరుతున్నాను. గతంలో ఎన్‌టి పీసి స్థానికంగా వున్న దాదాపు 12 వందల ఎకరాల భూమిని ఎక్విజిషన్ చేసింది. స్థానికులకు, భూములను కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వడంలో అప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిన కారణంగా ఆ గ్రామాలన్ని దిక్కు మొక్కు లేనటువంటి పరిస్థితిలో వున్నాయి. ఇప్పటికైనా, ఆ గ్రామాలను ఆదుకొవడానికి వాటిని పూర్తిగా తరలించడం చేయాలి. గతంలో స్థానికంగా ఎన్‌టిపీసీ తీసుకున్న 12 వందల ఎకరాల్లో 3 వందల ఎకరాలకు మాత్రమే పేమెంట్ చేశారు. మిగతా వారికి పేమెంట్ చేయని పరిస్థితి వుంది. దీని మీద గౌ. మంత్రివర్యులు రామకృష్ణ గారి చొరవతో వాళ్ళతో దాదాపు రెండు, మూడు మీటింగ్‌లు పెట్టి నిర్వాసితులకు న్యాయం చేయడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. వెంటనే ఆ గ్రామాలను తరలించకపోచే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితులున్నాయి. అదే విధంగా, ప్రక్కన వున్నటువంటి స్టీల్ ప్లాంట్‌లో 50 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వని కారణంగాకూడా ఈ మధ్యనే గౌ. ముఖ్యమంత్రిగారు వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు స్టీల్ ప్లాంట్ సీఎండి గారితోను, డైరక్టర్ (పర్సనల్) మనోహర్ గారితోను మాట్లాడం జరిగింది. ఈ మధ్య కాలంలో జరిగిన రిక్రూట్‌మెంట్‌లో కూడా నిర్వాసితులైన స్థానికులకు 50 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని గౌ. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు మంత్రి శ్రీ రామకృష్ణ గారు కూడా దీనిని ఇంప్లిమెంట్ చేయాలని కోరడం జరిగింది. అదే విధంగా, ఎన్‌టిపీసిలో కూడా నిర్వాసితులైన స్థానికులకు 50 శాతం ఉద్యోగాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని, భూములు కోల్పోయిన నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. ఎన్‌టిపీసి వల్ల ఆ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో మంచినీటి కాలుష్యం ఏర్పడింది. ఎన్‌టిపీసి ద్వారా వెలువడే గ్యాస్ వల్ల అక్కడున్న ప్రజలు అనేక రకాలైన రోగాలకు గురౌతున్నారు. కనీస సదుపాయాలు లేనటువంటి పరిస్థితుల్లో అక్కడున్న ప్రజలు చాలా తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఈ ఆందోళనలు ఆపడానికి ఏమైనా ప్రయత్నాలు జరిగినాయా? ఆల్టర్‌నేటివ్ ఏమైనా ఆలోచించారా? వారికి నష్టపరిహారం ఇవ్వడంలో కూడా దాదాపు 11 వందల ఎకరాల భూమి తీసుకుంటే కేవలం 9 వందల ఎకరాలకు మాత్రమే పేమెంట్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు చెపుతారు.

శ్రీ జి.వినోద్: గౌరవ సభ్యులు చేసిన పాయింట్స్‌ను నోట్ చేసుకున్నాను. First and foremost గౌ. సభ్యుడుకి చెప్పేది ఏమిటంటే కొత్తగా ఏ యూనిట్ ఎక్కడ వచ్చినా దానికి చాలా importance వుంటుంది. వారు చెప్పిన థర్మల్ ప్రాజెక్ట్ చాలా పెద్దది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన involvement వుంది. ప్రత్యేకంగా

Forest & Environment Department and Industries Department రెండింటితో కన్సల్టేషన్ పెట్టి అక్కడ వున్న గ్రామ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా, అక్కడ వున్న స్థానిక ప్రజలకు అవసరమైన ట్రైనింగ్ ఇప్పించి, ఎవ్వరెవ్వరికి 50 శాతం ఉద్యోగాలివ్వాలనే గౌ. సభ్యులు తీసుకున్న కృషిని ముందుకు సాగిస్తూ , ఈ రెండు డిపార్ట్‌మెంట్స్‌తోనూ, కేంద్ర ప్రభుత్వంతోను మాట్లాడి, వాళ్ళకు ఏ రూపంలో అయినా ఎంప్లాయిమెంట్ దొరకాలనే ఆశతో ఉద్యోగాలు కావలసిన స్థానిక ప్రజలకు, పెద్దలు రాజశేఖర రెడ్డి గారు ప్రవేశ పెట్టిన రాజీవ్ ఉద్యోగ శ్రీ పథకం ద్వారా ట్రైనింగ్ ఇప్పించి, వాళ్ళకు ఏ విధంగా ఎంప్లాయిమెంట్ దొరకుతే బాగుంటుందని ప్రత్యేకంగా ఒక మీటింగ్‌ను ఆయన నియోజక వర్గంలోనే విశాఖపట్టణంలోనే పెట్టించి, ఆయన అడిగినటువంటి రిక్వెస్ట్‌ను ఫుల్‌ఫిల్ చేయడానికి, అక్కడున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చేయడానికి ప్రయత్నిస్తామని తెలియచేస్తున్నాను. తరువాత, వారు అడిగిన 3 వందల ఎకరాల పేమెంట్‌కు సంబంధించి కూడా ఆయా డిపార్ట్‌మెంట్ అధికారులతో మాట్లాడి వారికి కావలసిన అలవెన్స్‌లు ఇప్పించి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: That is enough. It is already 10.30 a.m. I am sorry.

(INTERRUPTIONS)

Rest of the questions are deemed to have been answered(అనుబంధము-1). Now, we will have only the postponed questions. On Postponed questions, Question No.61(9904) has been withdrawn at the request of the Member. Next Postponed Question No.6(9792) Minister for Sarva Siksha Abhiyan. మినిస్టర్ గారూ, మీది పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ నెం. 9792. గురుమూర్తి రెడ్డి గారూ ఇంకాఏమైనా వుంటే మంత్రిగారికి రిటెన్‌గా ఇవ్వండి.

(ప్రతిపక్ష పార్టీల నుండిఅంతరాయం.)

**రాజీవ్ విద్యామిషన్ క్రింద పని చేస్తున్న రిసోర్స్ టీచర్ల క్రమబద్ధీకరణ**

ప్రశ్న నెం. 62(9792)

సర్వశ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), నోముల నర్సింహయ్య , ఎం.ఏ.గఫూర్ (కర్నూలు) టి. వీరభద్రం (ఖమ్మం)సున్నం రాజయ్య(భద్రాచలం),కె. లక్ష్మణ మూర్తి (నాగూరు), కె. వెంకట నరసయ్య (మధిర),ఎం. నర్సింహ (ఇబ్రహీం పట్నం) - గౌరవనీయులైన సర్వశిక్షా అభియాన్, వయోజన విద్య, పౌర గ్రంథాలయాలు, ఎస్.ఐ.ఇ.టి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో రాజీవ్ విద్యా మిషన్ క్రింద మూగ, బధిర, మానసిక వైకల్యం కలిగిన పిల్లలకు బోధించే రిసోర్స్ ఉపాధ్యాయుల సర్వీసులను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన వుందా;

ఆ) అయినట్లయితే, ఆ వివరాలేమిటి, ఎప్పటిలోగా చర్య తీసుకొని పూర్తి చేయడమవుతుంది.

ఇ) బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో సమానంగా గౌరవవేతనాలను పెంచేందుకు కూడా ప్రభుత్వం యోచిస్తున్నదా?

**సర్వశిక్షా అభియాన్, వయోజన విద్య, పౌర గ్రంథాలయాలు శాఖా మంత్రి(శ్రీ ఎం. హనుమంతరావు ) :**

అ) లేదండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) 5-8-2008 నాడు జరిగిన రాజీవ్ విద్యా మిషన్ (ఎస్.ఎస్.ఏ) ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో విద్యా రీసోర్స్ ఉపాధ్యాయులతో సహా గౌరవ వేతనాన్ని రూ.5000/- నుండి రూ.6000/-లకు పెంచాలని నిర్ణయించడమయింది,

Mr. Speaker: Sri J. Ranga Reddy garu. This is the postponed question on Sarva Siksha Abhiyan. Any one of you. మీరెవ్వరైనా..

శ్రీ నోముల నరసింహయ్య: సర్వశిక్షా అభియాన్ మంత్రిగారు చెప్పినట్లు దీనిలో పనిచేస్తున్న బోధకులు పెద్ద ఎత్తున ఆందోళనలో వున్నారు. వాళ్ళను ఉపాధ్యాయులు అనాలో? ఉపాధ్యాయులు అన కూడదో? వాళ్ళకు అన్ని అర్హతలు పెట్టారా లేదా అనేది వేరే మాట. కాని ఇప్పుడున్న పరిస్థితులలో దీనికి సంబంధించినటువంటి..

మిస్టర్ స్పీకర్: నరసింహయ్య గారూ, ఒక్క నిమిషం కూర్చోండి. రంగారెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, సర్వ శిక్షా అభియాన్ రాజీవ్ విద్యామిషన్ కింద ప్రత్యేకంగా ప్రతి మండలానికి ఒక స్కూల్ ఏర్పాటు చేసి, ఒకరిద్దరు చొప్పన టీచర్లను తీసుకుని వీరికి కూడా రెగ్యులర్ టీచర్లకు ఇస్తున్నట్లే శాలరీలు ఇవ్వాలి. ఎందుకంటే, వీళ్ళల్లో కూడా బి.ఇడీ చేసినటువంటి వారు చాలా మంది వున్నారు. ఇంటింటికి తిరిగి చెవిటి, మూగ వికలాంగులకు ప్రత్యేకంగా విద్యను బోధించడం వల్ల పూర్తి స్థాయిలో వాళ్ళకు న్యాయం జరగడం లేదు. అందువలన, మండల స్థాయిలోనే ఒక యూనిట్‌గా ఒక స్కూల్‌ను ఏర్పాటు చేసి ఇద్దరు ముగ్గురు టీచర్లను నియమించి రెగ్యులర్ టీచర్లకు ఇస్తున్నట్లే వేతనాలు ఇచ్చి వాటిని అభివృద్ధి చేసినట్లయితే సర్వశిక్షా అభియాన్‌ను ఏ వుద్దేశ్యంతో అయితే ప్రారంభించారో ఆ ఉద్దేశ్యం నెరవేరడానికి అవకాశం వుంది. ఈ రోజు నాలుగు వేల రూపాయల శాలరీ మాత్రమే ఇస్తున్నారు. వాళ్ళు 9 సంవత్సరాలనుండి పనిచేస్తున్నా కూడా వారి యొక్క సర్వీస్‌ను క్రమబద్ధీకరించలేదు. సంవత్సరం పొడవునా వీళ్ళకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆరు మాసాలుగా వాళ్ళకు జీతాలు ఇవ్వకపోయేటప్పటికి ఆ టీచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇది మంచి ప్రాజెక్టే సార్. కాని ఈ ప్రాజక్ట్ ద్వారా చెవిటి, మూగ వికలాంగులకు న్యాయం జరగాలంటే టీచర్స్ రెండు, మూడు రోజులకు ఒకసారి ఇంటింటికి వెళ్ళి పాఠాలు చెప్పితే వికలాంగులకు అర్థం కాని పరిస్థితి వుంటుంది. అప్పుడు ఉద్దేశ్యం నెరవేరదు కాబట్టి మండల స్థాయిలోనే ప్రత్యేకంగా ఒక స్కూల్ ఏర్పాటు చేసి ప్రతి స్కూల్‌కు ఇద్దరు, ముగ్గురు టీచర్లను నియమించి, రెగ్యులర్ టీచర్ల లాగానే వాళ్ళకు వేతనాలు ఇచ్చి వాళ్ళ సర్వీసులను క్రమబద్ధీకరణ చేసినట్లయితే చాలా బాగుంటుంది. దీనికి కావలసిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్నవి కాబట్టి కేంద్ర ప్రభుత్వంతోపాటు స్టేట్ గవర్నమెంట్ కూడా బాధ్యత తీసుకుని వీటిని అభివృద్ధి చేసినట్లయితే చెవిటి, మూగ వికలాంగుల పిల్లలకు చాలా న్యాయం చేసిన వారమౌతామని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాలా సంవత్సరాల నుండి ఈ సమస్య పెండింగ్‌లో వున్నది. వందలాది మంది టీచర్స్ ప్రభుత్వం న్యాయం చేస్తుందనే ఆలోచనలో వున్నారు. అదే విధంగా వికలాంగులు కూడా ఆశతో వున్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి వీరి యొక్క సమస్యలను పరిష్కారం చేయడంతోపాటు, ఈ స్కూల్స్‌ను మరింతగా అభివృద్ధి పరచడానికి మండల స్థాయిలో స్కూల్స్‌ను ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.10.40

శ్రీ ఎం. హనుమంత రావుః అధ్యక్షా, రాష్ట్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఉద్దేశించిన కార్యక్రమము ఇది. ఇది ఒక ప్రాజెక్టు సార్, రాష్ట్రం మొత్తం మీద 743 మంది రిసోర్స్ టీచర్స్ వున్నారు. వీళ్ల కాల పరిమితి 10 మాసాలకు నియమించడం జరుగుతుంది. అయితే జిల్లాల వారీగా కుడా బ్రేకప్ వుంది. టీచర్స్ మొత్తం ఈ ప్రత్యేక అవసరం గల పిల్లల కోసం అందరితో విద్య అనే కార్యక్రమానికి సర్వ శిక్షా అభియాన్‌లో భాగంగా 2002-03వ సంవత్సరం నుంచి ఇది అమలు జరుగుతున్నది. మండల స్థాయిలో నిర్వహించబడిన వైద్య శిబిరాల్లో వైద్యుల సిపారసు చేసిన అవసరమైన పిల్లల కోసం మూడు చక్రాల సైక్కిల్, అలాగే వీల్ ఛైర్స్, వినికిడి యంత్రాలు, సంకకర్రలు, చేతి కర్రలు, కృత్రిమ అవయవాల అమరిక, కంటి అద్దాలు వంటి సహాయ పరికరాలు ఉచితంగా అందజేయబడుతుంది. అయితే ఈ కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు సంవత్సరాల వారిగా చూస్తే, రాష్ట్రంలో మొత్తం 1,76,344 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన బడి ఈడు పిల్లలు వున్నారు. అందులో 1,65, 284 మంది పిల్లలకు వివిధ రకాలైన సేవలను అందజేయడం జరుగుతుంది. ఇది ఒక రకమైన సేవా భావంతో చేస్తున్నటువంటి ఎడ్యుకేషన్. జిల్లా స్థాయిలో రిసోర్స్ టీచర్స్‌ను అవసరం మేరకే కలెక్టర్ అధ్వర్యంలో తీసుకొనడం జరుగుతుంది. వారిని 10 మాసాలకు అవసరం మేరకు మాత్రమే తీసుకోవడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం కూడా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వాళ్లకు పత్రిక ప్రకటన ద్వారా ఒక కమిటీ వేసి, వీళ్లను వీళ్ల అర్హత స్పెషల్ ఎడ్యుకేషన్ డిగ్రీ లేదా స్పెషల్ డిప్లమా అయినా వుండాలి. అలాంటి వాళ్లనే టీచర్స్‌గా తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జె. రంగా రెడ్డిః అధ్యక్షా, నేను అడిగినవంటి ప్రశ్నకు, మంత్రి గారి సమాధానమునకు సంబంధం లేకుండా వుంది. రాష్ట్రంలో రాజీవ్ విద్యా మిషన్ క్రింద మూగ, బధిర, మానసిక వైకల్యం కలిగిన పిల్లలకు బోధించే రిసోర్స్ ఉపాధ్యాయుల సర్వీసులను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన వుందా అని, అదే విధంగా బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో గౌరవ వేతనాన్ని కూడా అక్కడ పెంచారు. వారి సమస్యలను కూడా చాలా వరకు పరిష్కారించారు. మన రాష్ట్రంలో కూడా ప్రక్క రాష్ట్రాలలో ఏ విధంగానైతే గౌరవ వేతనం పెంచి, వాళ్లతో సర్వీసు తీసుకుంటున్నారు. మన రాష్ట్రంలో కూడా పెంచడం అనేది జరుగుతుందా అని అడగం జరిగింది. దానితో పాటుగా ఉప ప్రశ్నలుగా ప్రాజెక్టు వికలాంగులకు, మానసిక వికలాంగులకు చాలా ఉపయోగపడే ప్రాజెక్టు కాబట్టి మండలానికి ఒక యూనిట్‌గా తీసుకొని, మండలానికి ఒక స్కూల్ ఏర్పాటు చేసి, ఇద్దరినో, ముగ్గురినో టీచర్స్‌ను నియమించి ఆ రకంగా నడిపించినట్లైతే, వారికి న్యాయం జరుగుతుంది. ఈ టీచర్స్ ఇండ్లకు పోయి రెండు రోజులు, మూడు రోజులు చెప్పడం వల్ల, ఆ పిల్లలకు ఉపయోగం లేదు. ఈ పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. వాళ్లకు వేతనాలు ఆరు నెలలకు ఒకసారిగానీ ఇవ్వడం లేదు. వాళ్ల సర్వీసును క్రమబద్దీకరించి, వాళ్లకు రెగ్యులర్ టీచర్స్‌లాగే వేతనాలు ఇవ్వాలని నేను అడిగాను. గౌరవ మంత్రి గారేమో నేను అడిగినటువంటి ప్రశ్నలకు, వారు చెప్పినటువంటి సమాధానమునకు సంబంధం లేదు. చాలా ముఖ్యమైనటువంటి ప్రాజెక్టు సార్, దీనిని మంత్రి గారు అర్థం చేసుకొని, ఈ సమస్యను పరిష్కరించడానికి ఆలోచించాలి. ప్రభుత్వం ముందుకు వచ్చి దీనిని పరిష్కారం చేస్తే న్యాయం జరుగుతుంది.

శ్రీ ఎం. హనుమంత రావు (మంగళగిరి)ః అధ్యక్షా, ఇది ఒక ప్రాజెక్టులాంటిది, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి చేస్తున్నటువంటి ప్రాజెక్టు, 2010వ సంవత్సరములో ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది.

అయితే వీరిని పర్మినెంట్ చేయాలి, క్రమబద్ధీకరించాలనేది ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం తీసుకొనేటటువంటి ప్రాజెక్టు కాబట్టి దానికి తేదీ నిర్ణయించడం జరిగింది. ఆ అవకాశాన్ని పరిశీలించడానికి కూడా అవకాశం లేనటువంటి విషయం ఇది. అయితే ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఎంత మంది పిల్లలు వున్నారో. వీళ్లకు సేవా భావంతో చేసే కార్యక్రమము ఇది. కనుక బీహార్, ఒరిస్సా, రాష్ట్రాల మాదిరిగా మాకు కూడా వేతనాలను పెంచాలనే మాట అనుకున్నప్పుడు బీహార్‌లో గాని, ఒరిస్సా రాష్ట్రాలలో 6, 500 రూపాయలు ఇస్తున్నారు. మనం ఇంతకు ముందు 5,000 రూపాయలు ఇస్తున్నాము. అయితే ఒరిస్సాలో 4,500 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అందుకనే మన రాష్ట్రంలో ఇంతకు ముందు 5,000 రూపాయలు ఇస్తే, ముఖ్యమంత్రి గారికి ఈ టీచర్స్ అంతా రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. మొన్న మీటింగ్‌లో ముఖ్యమంత్రి గారు 6,000 రూపాయల వరకు ఇచ్చేటటువంటి తీర్మానం చేయడం జరిగింది. ఒకొక్కరికి 6,000 రూపాయలు ఇచ్చేటటువంటి ఏర్పాటు చేయడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంలో మీకు తెలియజేస్తున్నాను. ఒక మండలానికి ఒక యూనిటుగా ఏర్పాటు చేసినట్లైతే మూగ, చెవిటి, వికలాంగులు అయినటువంటి విద్యార్థులు వుంటే రెగ్యులర్‌గా అవకాశం వున్నంత వరకు వాళ్లను స్కూళ్లల్లో చేర్పించడం జరుగుతుంది. ఏ మండలానికి ఆ మండలం. అట్లాకాకుండా, అసలు తిరగలేనటువంటి వాళ్లకు, నడవలేనటువంటి వాళ్లకు చక్రాల బండ్లు ఇచ్చి, వాళ్లు స్వంతంగా వాళ్ల పని వాళ్లు చేసుకునేందుకు ఈ టీచర్స్ వాళ్ల ఇళ్ల వద్ద పని నేర్పించే కార్యక్రమము చేస్తుంటారు. అంతేగాని మండల లెవల్‌లో స్కూల్ పెట్టి, ఆ స్కూల్‌లో వీళ్లందరిని చేర్పించేటటువంటి పరిస్థితులు వుండదు. అవకాశం వుండి చదువుకోవడానికి వచ్చేటటువంటి విద్యార్థులను అందరిని కూడా ఆయా మండల స్థాయిలలోని స్కూళ్లల్లో వారిని చేర్పించే ఏర్పాటు ఈ టీచర్స్ అంత కూడా చేస్తుంటారు.

శ్రీ ఎం.ఏ. గఫూర్: అధ్యక్షా, మేము అడిగేదేమిటంటే, ఈ పిల్లలకు ఇళ్ల వద్దకు వెళ్లి ట్రైనింగ్ ఇచ్చేందుకు కొంత మంది టీచర్స్‌ను నియమించారు. వారికి జీతాలు సరిగా ఇవ్వడం లేదు. జీతాలు పెంచుతారో లేదా అన్నది మొదటి విషయం. రెండవ విషయం ఏమిటంటే ఇటువంటి పిల్లలు అక్కడక్కడ గ్రామాలలో వున్నారు. మూడు రోజులకు, నాలుగు రోజులకు ఒకసారి ఈ టీచర్స్ వారి దగ్గరికి వెళ్లి నేర్పించడం కష్టమైన పని. ఈ విద్యార్థులు నేర్చుకోలేరు. కాబట్టి మండలానికి ఒక ప్రత్యేకమైన స్కూల్ మూగ వారికి బ్రిడ్జ్ స్కూల్ అంటారా, ఇంకా ఏదైన కాని, అంగవైకల్యం వున్నటువంటి వాళ్లకు గాని, మానసిక వైకల్యం వున్నటువంటి వాళ్లకు ఒక ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేయండి. ఇప్పుడు మంత్రి గారు ఏమి అంటున్నారంటే ఇది సెంట్రల్ గవర్నమెంట్ ప్రాజెక్టు, 2010వ సంవత్సరముతో ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుందని అంటున్నారు. సెంట్రల్ గవర్నమెంటా? స్టేట్ గవర్నమెంటా? అనేది ప్రాబ్లమ్ కాదు ఇక్కడ.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు ఇప్పుడు చెప్పిన పాయింట్ ఏమిటంటే ఇటువంటి పిల్లలను మండల స్థాయికి తీసుకొని రావడంలో ఇబ్బందులు వుంటాయనేది వారి సూచన.

శ్రీ ఎం.ఏ. గఫూర్: అధ్యక్షా, ఇప్పుడు స్కూల్ వరకే కాదు. రెసిడెన్షియల్ స్కూల్ క్రింద దీన్నీ మీరు కన్వర్టు చేయగలిగితే, ఈ సమస్యనే వుండదు. ఇది మన బాధ్యత సార్. వాళ్లు మన పిల్లలు. సమాజం యొక్క బాధ్యత. డబ్బు సెంట్రల్ గవర్నమెంట్‌దా? స్టేట్ గవర్నమెంట్‌దా? అనేది రెండవ విషయం.

మిస్టర్ స్పీకర్: మంచి సజెషన్ ఇచ్చారు.

శ్రీ ఎం. హనుమంత రావు: అధ్యక్షా, మండల స్థాయిలో బ్రిడ్జ్ కోర్సు చెప్పేటటువంటి రెసిడెన్షియల్ స్కూల్‌లు వున్నాయి. అందులో చాలా మందిని చేర్పించడం జరిగింది. కాకపోతే, అసలు నడవలేనటువంటి వాళ్లు వాళ్ల పనులు వాళ్లు చేసుకోలేనటువంటి వాళ్లు ఇందులో చాలా మంది వున్నారు. వాళ్ల పనులు వాళ్లు చేసుకునే విధంగా టీచర్స్ ఇళ్ల దగ్గరికి వెళ్లి వాళ్లకు తర్ఫీదు ఇస్తారు. అలాంటి కార్యక్రమం జరుగుతుంది తప్ప, ఇది విద్యాపరంగా ఆయా స్కూళ్లల్లో చేర్పించడం జరుగుతుంది. లేదు, ఇలాంటి స్కూళ్లు ఏదైన ఏర్పాటు చేసే అవకాశం వుందా అంటే దానిని తప్పనిసరిగా పరిశీలిస్తాం. కొన్ని జిల్లాలలో అయితే తక్కువ మంది పిల్లలు వున్నారు. ఎక్కువ మంది పిల్లలు వుండేటటువంటి జిల్లాలలో ఆ అవసరం ఉంటే పరిశీలిస్తామనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, let us take up Short Notice Questions.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## శంషాబాద్ విమానాశ్రయంలో యూజరు ఛార్జీల తగ్గింపు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 90-ఎ(9908-ఎల్)

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి, శ్రీ పి. శంకర్ రావు, శ్రీ మల్‌రెడ్డి రంగా రెడ్డి – గౌరవనీయులైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఓడరేవుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రంగారెడ్డి జిల్లా, శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధి అంతర్జాతీయ విమానాశ్రయంలో యూజర్ ఛార్జీల నిమిత్తం అంతర్జాతీయ విమాన ప్రయాణికుల నుండి జి. ఎం.ఆర్. అధికార వర్గాలు రూ. 1,000/- లు వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) జి.ఎం.ఆర్. అధికారులు దేశీయ ప్రయాణికుల నుండి యూజర్ ఛార్జీలుగా 375 రూపాయలను వసూలు చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) యూజర్ ఛార్జీలను తగ్గించేందుకు జి.ఎం.ఆర్. పై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఓడ రేవుల శాఖ మంతి ( శ్రీ ఎం. వెంకటరమణరావు ) :**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి, నిర్మాణం, అమలు, నిర్వహణ కోసం పౌర విమానయాన మంత్రిత్వ శాఖ హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయ లిమిటెడ్ 20.12.2004 తేదీన కన్సెషన్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయం ఒక

ఉమ్మడి రంగ కంపెని.  ఈ ప్రాజెక్టు అమలు కోసం కంపెనీల చట్టం క్రింద దీనిని ఏర్పాటు చేయడమయింది.  కన్సెషన్ ఒప్పందంలోని 10.1 ఖండం ప్రకారం యూజర్ డెవలప్‌మెంట్ ఫీజుతోపాటు ( యుడిఎఫ్ ) ఛార్జీలను విధించే హక్కు ఆ పార్టీలకు ఉంది.

కన్సెషన్ ఒప్పందంలోని 10.2.1 ఖండం ప్రకారం, ప్రయాణికుల సదుపాయాలు, సేవలు, సౌకర్యాలు కోసం విమానాశ్రయాన్ని ప్రారంభించిన తేదీ నుండి దేశ విదేశ ప్రయాణికులపై యూజర్ డెవలప్‌మెంట్ ఫీజును ( దేశ, విదేశ) విధించేందుకు హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయ లిమిటెడ్‌ను అనుమతించడమయింది. షెడ్యూలులో పేర్కొన్న విధంగా ఇన్‌ప్లేషను ఇండెక్సుతో తరువాతి సంవత్సరాలలో ఈ ఫీజును తగురీతిగా పెంచవచ్చును.

హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయ లిమిటెడ్ తన అసలు వ్యాపార ప్రణాళికలో ప్రయాణికులపై ఒకే విధంగా 725 రూపాయల యూజర్ డెవలప్‌మెంట్ ఫీజును విధించాలని ప్రతిపాదించింది.  తాత్కాలిక ప్రాతిపదికపై విదేశీ ప్రయాణికులపై రూ. 1,000/-లు, దేశీయ ప్రయాణికులపై 375 రూపాయలు విధించేందుకు పౌర విమానయాన మంత్రిత్వశాఖ అనుమతించింది.

హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయ లిమిటెడ్ కన్సెషన్ ఒప్పందం ప్రకారం యూజర్ డెవలప్‌మెంట్ ఫీజును వసూలు చేస్తున్నది.  ఈ ఒప్పందంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక పార్టీ కాదు.  " పౌర విమానయాన " అంశం ఒక కేంద్ర అంశం అయినందున యూజర్ డెవలప్‌మెంట్ ఫీజును విధించేందుకు కేంద్ర ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అనుమతించింది.
ఉ.10.50

శ్రీ ఇ. ప్రతాపరెడ్డిః అధ్యక్షా,  మంత్రివర్యులను మీ ద్వారా అడిగేది ఏమిటంటే, డొమెస్టిక్ ప్రయాణికుల మీద యూజర్ చార్జెస్ వేస్తున్నది వాస్తవమా, కాదా?  డొమెస్టిక్ ప్రయాణికుల మీద ఎందుకు భారం వేస్తున్నారు?  ఇంటర్నేషనల్ ప్రయాణికులు, డొమెస్టిక్ ప్రయాణికుల ద్వారా ఎంత మొత్తంలో యూజర్ చార్జీలు వసూలవుతున్నాయి?  ఈ రోజు ప్రయాణికుల మీద యూజర్ చార్జెస్ వేయడానికి గల కారణాలు ఏమిటి? ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో  కనీస అవసరాలు కూడా లేవు.  ప్రయాణీకుల మీద ఎనలేని భారం పడుతోంది.  ఎయిర్‌పోర్టుకు 5500 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది.  ఒకవేళ వారికి భారం పడితే వారికి కేటాయించిన భూమిలో ఒక వెయ్యి లేక రెండు వేల ఎకరాల భూమిని అమ్ముకొని భారం తీర్చుకోవలసిందిగా నేను వారికి ఒక సలహా మాత్రం ఇస్తున్నాను.  యూజర్ చార్జీలు ఎప్పటి వరకు వేస్తారు?  వారికి ఉన్నటువంటి ఇన్‌కమ్ ఎంత?  ప్రయాణీకులు రోజుకు ఎంతమంది వస్తు న్నారు?  అనే విషయాలకు సమాధానం చెప్పమనండి.  వారు వాటికి సమాధానం చెప్పిన తర్వాత మళ్లీ కొన్ని ప్రశ్నలు అడుగుతాను.

మిస్టర్ స్పీకర్ ః మళ్లీ తర్వాత ఏమి అడుగుతారు?  మీరు అడగవలసిన ప్రశ్నలన్నీ ఇప్పుడే అడగండి .

శ్రీ ఇ. ప్రతాపరెడ్డిః అధ్యక్షా,  ఈ రోజు ఏమి చెపుతున్నారంటే the inflation induction as set out of this schedule for embarkig the domestic and international passengers for provision of passengers amenities and services and faciltiies. డీజిల్ చార్జీలు పెరిగినా, ఇన్‌ప్లేషన్ పెరిగినా

వారికి వచ్చే నష్టం ఏమీ లేదు. అక్కడి వారే అవి చూసుకుంటారు. ఏ రకంగా వీరు ప్రయాణీకుల మీద భారం వేస్తున్నారు? ఇన్‌ఫ్లేషన్‌కు దీనికి ఏమీ సంబంధం లేదు. అది వాస్తవం. వారు కొనేది లేదు. అమ్మేది లేదు. వారు కన్సెషన్ అగ్రిమెంట్ అన్నారు. అగ్రిమెంట్ ఎలా అయ్యిందో వారిని ఒకసారి చెప్పమనండి. ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌పాన్షన్ కోసం 2011 వ సంవత్సరంలో చేయవలసిన డెవలప్‌మెంట్స్ 2009 సంవత్సరంలోనే చేస్తున్నారు. అసలు కన్సెషన్ అంటూ పెట్టింది ఎందుకంటే వారు పెట్టినటువంటి ఇన్వెస్ట్‌మెంట్‌లో లాస్ వస్తే, ఆ లాస్‌ను రికవరీ చేసుకోవడానికి ప్రయాణీకుల నుండి వసూలు చేయడమనేది ఒక ప్రొవిజన్‌గా మాత్రమే పెట్టుకున్నారు. దానిని ఆసరాగా చేసుకుని ఈ రోజు ప్రయాణికుల మీద భారం వేస్తు న్నారు. ఈ రోజున ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌పోర్ట్‌లా లేదు. బస్టాండ్‌లా ఉంది. ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. ప్రతి ఒక్కరూ కూడా విమానాలలో ప్రయాణం చేస్తున్నారు. సమయాన్ని ఆదా చేసుకునేందుకు మరియు విమానాల చార్జీలు తగ్గడమే ప్రయాణీకుల పెరగడానికి కారణం . హాండిలింగ్ చార్జీలు, యాంకరింగ్ చార్జీల వలన ఎయిర్‌పోర్ట్‌కు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. దీనిని ఒక క్లాజ్‌గా తీసుకుని ప్రయాణికుల మీద భారం వేస్తున్న విషయం వాస్తవమా, కాదా? ప్రయాణికుల నుండి వసూలు చేస్తున్న భారాన్ని ఎప్పుడు ఆపుతారు? లేకపోతే ప్రయాణికులపై యూజర్ చార్జీలను ఇలా పెంచుతూ పోతారా? వీటికి సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటరమణారావు : సార్, జి.ఎం.ఆర్. సంస్థ ఏయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారితో 20-12-04వ తేదీన కనెసెషన్స్ అగ్రిమెంట్ చేసుకున్నది. దాని ప్రకారం శంషాబాద్ ఏయిర్‌పోర్టులో జరిగే వ్యాపారాన్ని దృష్టిలో పెట్టుకుని, క్వార్టర్లీ వచ్చే రిటర్న్ కాని, టార్గెట్‌లో గాని ఒకవేళ నష్టం వచ్చినట్లయితే, దాన్ని భర్తీ చేసుకోవడానికి గాను ప్రయాణీకుల నుండి యూజర్ ఛార్జెస్ వసూలు చేసుకోవచ్చు. దాని ప్రకారం మొదటి మూడు నెలల్లో షంషాబాద్ ఏయిర్‌పోర్టు ద్వారా వచ్చిన క్వార్టర్లీ రిటర్న్సును ఆడిట్ చేసినపుడు రూ. 64 కోట్ల నష్టం వచ్చినట్లుగా తేలింది. కాబట్టి ఆ నష్టాన్ని భర్తీ చేసుకునే అవకాశం ఇవ్వవలసిందిగా జి.ఎం.ఆర్. సంస్థ సివిల్ ఏవియేషన్ వాళ్లకు వ్రాయడం జరిగింది. దాని మీద, ఇంటర్నేషనల్ ప్యాసింజర్స్ నుండి రూ. వేయి, డొమెస్టిక్ ప్యాసెంజర్స్ నుండి రూ.375 లు వసూలు చేసుకునేందుకు సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంట్ పర్మిషన్ ఇవ్వడం జరిగింది. దాని ప్రకారమే యూజర్ ఛార్జెస్ ఇప్పుడు వసూలు చేయడం జరుగుతోంది. అయితే గౌ.సభ్యులు ప్రతాపరెడ్డిగారు మాట్లాడుతూ, ఏయిర్‌పోర్టులు బస్ స్టాండులు మాదిరిగా తయారయ్యాయి, ట్రాఫిక్ పెరిగిపోయింది, అంటే ప్రయాణికుల సంఖ్య పెరిగింది, అటువంటప్పుడు ఎందుకు యూజర్ ఛార్జెస్ వసూలు చేస్తున్నారని అడిగారు. వాస్తవానికి బేగంపేట ఏయిర్‌పోర్టును 22-3-08వ తేదీన మూసేనాటికి, ఇప్పుడు షంషాబాద్ ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టు ఏర్పడిన తర్వాత రాకపోకలు జరుపుతున్న విమానాల సంఖ్యను, ప్రయాణికుల సంఖ్యను పోల్చి చూసినట్లయితే రాకపోకలు బాగా తగ్గాయి. బేగంపేట ఏయిర్‌పోర్టు మూసే నాటికి 239 విమానాలు రాకపోకలు సాగిస్తూ ఉండేవి. అదే విధంగా అక్కడి నుండి 3400 మంది ఇంటర్నేషనల్ ప్యాసెంజర్స్, 14 వేల మంది డొమెస్టిక్ ప్యాసెంజర్స్ మొత్తం 17 ,400 మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేవారు. కాని శంషాబాద్ ఏయిర్‌పోర్టు ప్రారంభించిన తర్వాత, ప్రతి రోజు కేవలం 208 విమానాలు రాకపోకలు సాగించడం మొదలుపెట్టాయి. అంటే 31 విమానాల రాకపోకలు తగ్గిపోయాయి. అలాగే ఇంటర్నేషనల్ ప్యాసెంజర్స్ 4 వేల మంది, 12,400 మంది డొమెస్టిక్ ప్యాసెంజర్స్ మొత్తం కలిపి 16,400 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అంటే ప్రయాణికుల సంఖ్య తగ్గింది. విమానాల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణం ఫ్యూయల్ ఛార్జీలు పెరగడం, ఆ భారం ప్రయాణికుల మీద అదనపు భారం పడటం వల్ల, కనెక్టివిటీ కూడా తగ్గడం వల్ల వ్యత్యాసాలు ఏర్పడ్డాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని

వచ్చిన నష్టాన్ని పూడ్చుకోడానికి గాను ప్రయాణికుల మీద యూజర్ ఛార్జెస్ వసూలు చేయడం జరుగుతోంది.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, ప్రయాణికుల సంఖ్య తగ్గింది కాబట్టి వసూలు చేస్తున్నామని మంత్రిగారు చెపుతున్నారు. మీరు ఇలా వసూలు చేయడం వల్ల ప్రయాణికుల సంఖ్య మరింత తగ్గే ప్రమాదం ఉంది. బేసిక్‌గా రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో కట్టిన ఈ ప్రాజక్టుకు కనెసెషన్స్ ఈ స్టేజ్‌లో ఇవ్వడం గురించి మనం ఒకసారి ఆలోచించుకోవాలి. గవర్నమెంట్ Viability Gap Funding ఇచ్చే ఆలోచన ఏమైనా చేస్తుందా? ఈ రోజు మెట్రో రైల్వేకు ఎంత అయితే నష్టం వస్తుందో, ఆ నష్టాన్ని కేంద్రం గాని, రాష్ట్రం గాని బడ్జెటరీ సపోర్టు ద్వారా లాస్ట్ పోర్షన్ ఎంత అయితే ఉంటుందో దాన్ని Viability Gap Funding గా ఇస్తున్నారు. అటువంటి దాన్ని ఇవ్వడం వల్ల ప్యాసెంజర్స్ మీద అదనపు భారం పడకుండా, రిలీఫ్ వస్తుంది. దాని వల్ల మన స్టేట్‌లో కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ అయ్యే అవకాశం ఉంటుంది. రెండవది, వాళ్లకు రూ.64 కోట్లు నష్టం వచ్చిందని అంటున్నారు. అయితే మనం జి.ఎం.ఆర్. వాళ్లకు ఈ ఏయిర్‌పోర్టు నిర్మాణం నిమిత్తం ఎంత ల్యాండ్ ఇచ్చాము, వాస్తవంగా ఎంత భూమి వినియోగించబడుతున్నది ? అయిదారు వేల ఎకరాల భూమి ఇచ్చినట్లుగా నాకు గుర్తు ఉంది. కాబట్టి అందులో నుండి 100,200 ఎకరాల భూమిని అమ్మేస్తే, 50 per cent of their cost equity వారు రీ-పే చేసుకునే పరిస్థితిలో ఉన్నప్పుడు అడిషనల్‌గా మనమెందుకు మొబిలైజ్ చేసి ఇవ్వాలి? ఈరోజున ప్రభుత్వమే భూముల్ని అమ్మి బడ్జెటరీ సపోర్టులో ఇన్‌క్లూడ్ చేసుకుంటున్నప్పుడు, ఆ ఏయిర్‌పోర్టుకు నష్టం వస్తుందనుకుంటే, వారి దగ్గర ఉన్న ఎక్సెస్ ల్యాండ్‌ను పెరిగిన రేట్లకు అమ్మి, ఎందుకు ఆ గ్యాప్‌ను పూడ్చుకోకూడదు? సాధారణ ప్రజానీకం మీద ఎందుకు ఆ భారం పడాలి? ఒక బిజినెస్ సంస్థ నిలబడటం కోసం ఆ రకమైన చర్యల్ని ప్రభుత్వం ఎంకరేజ్ చేయడం కరక్టేనా? దానికి ఉన్న ప్రత్యామ్నాయాల గురించి ప్రభుత్వం వెరిఫై చేయాలి, సాధారణ ప్రజానీకం మీద భారం పడని దిశగా ఆలోచనలు ఉండాలి. ఆ రెండింటి విషయాల మీద మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఉ.11.00

శ్రీ ఎం.ఏ. గఫూర్ : అధ్యక్షా, జి.ఎం.ఆర్. సంస్థ నిలువు దోపిడి చేసే సంస్థగా మారింది. అన్ని విధాలుగా ఇందాకే మిత్రులు కేశవ్‌గారు చెప్పినట్లుగా, వేల ఎకరాల భూమిని వారికి ఇవ్వడం జరిగింది. సార్ అక్కడకు పోతే బస్సు వాళ్లదే, ట్యాక్సీలు వారివే. ప్రయాణికుల నుండి విపరీతమైన ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఆ ఛార్జీలను చూసే, ప్రయాణికుల సంఖ్య తగ్గింది. కాబట్టి కేశవ్‌గారి సూచనను మేము బలపరుస్తున్నాము. దాన్ని దృష్టిలో పెట్టుకోండి. రెండవది, ముస్లిం సోదరులు హజ్‌కు వెళ్లేందుకు, క్రైస్తవ సోదరులు జెరూసలెం వెళ్లేందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయి. వాళ్ల నుండి కూడా వేయి రూ.ల చొప్పున యూజర్ ఛార్జెస్ వసూలు చేస్తున్నారు. వాళ్లు మత విద్యుక్త ధర్మాల్ని నిర్వర్తించేందుకు వెళ్లుతుంటే, వారికి సబ్సిడీ ఇచ్చేందుకు ప్రభుత్వాలు ముందుకు వస్తే, జి.ఎం.ఆర్. ఏయిర్‌పోర్టు మాత్రం వాళ్ల దగ్గర నుండి కూడా వసూలు చేయడం శోచనీయం. కాబట్టి వారి విషయంలో మినహాయింపు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుందా?

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు స్పెసిఫిక్‌గానే సమాధానం ఇచ్చారు. బేగంపేట ఏయిర్‌పోర్టు ఉన్నప్పుడు, షంషాబాద్‌లో ఏయిర్‌పోర్టు ఏర్పడిన ఇప్పుడు ప్రయాణికుల సంఖ్య, విమానాల రాకపోకల సంఖ్య తగ్గాయని చెప్పారు. అందుకే ఆనాడు చాలా మంది ప్రయాణికులు బేగంపేట ఏయిర్‌పోర్టు మూసివేయవద్దని

డిమాండ్ చేశారు. జి.ఎం.ఆర్. సంస్థకు చాలా తక్కువ ధరలకు అంటే ఎకరం రూ.10 వేలకే మనం కట్టబెట్టాము. కాని ఇప్పుడు నష్టం వస్తున్నదనే పేరుతో ప్రయాణికులు ఒక్కొక్కరి నుండి 1000 రూ.లు, 375 రూ.లు వసూలు చేస్తున్నారు. ఏమైనప్పటికీ మనం ఇచ్చిన రాయితీలతో ఏయిర్‌పోర్టు ఏర్పడింది కాబట్టి, ఆ కంపెనీతో మాట్లాడి ప్రయాణికుల మీద ఈ అదనపు భారం పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, there was an agreement which was taken place between the GMR and the Ministry of Civil Aviation, Government of India. According to the agreement, GMR has the right to collect an amount of Rs.1,000/- from International passengers and an amount of Rs.375/- from domestic passengers. This is the issue pertaining to the Central Government. Through you, I would like to request the Government to move a Resolution in this regard to the Central Government and ask the Central Government to waive of at least Rs.1,000/- on International flyers going to pilgrimages like Umrah and Haj. There is no doubt that the Central Government and the State Government provide subsidy for Haj pilgrims. The State Government can request the GMR to give subsidy to travellers who are going for Haj.

Another matter which I would like to bring to your notice was that the Hon'ble Minister was mentioning that an extent of Ac.5000 of land has been given to GMR. But Sir, the total extent of land given to GMR is Ac.10,000 of land. Out of that, an extent of Ac.1,600 land is the wakf land. Now, the Hon'ble Member is mentioning that the Government can issue orders where the GMR can sell the land and compensate the loss. They can sell the land which is not wakf.

Lastly Sir, I would like to say that an issue was raised in this House about a mosque which was demolished in the International Airport. The concerned Minister has given an assurance that the mosque would be reconstructed. It has been six months but the Goverment has not fulfilled its promise of reconstructing the mosque. It should be taken up.

In conclusion, I would say that a Resolution should be moved requesting the Central Government and another one is re-construction of mosque by the State Government.

డా.కె. నగేష్ : అధ్యక్షా, బేగంపేట ఏయిర్‌పోర్టు మరియు షంషాబాద్ ఏయిర్‌పోర్టుల నుండి జరిగిన రాకపోకల్లో కేవలం వేయి మంది ప్రయాణికులు మాత్రమే తగ్గారు. ఆ వేయి మంది తగ్గారు కాబట్టి వేయి రూ.ల చొప్పున అదనంగా యూజర్ ఛార్జీల పేరుతో వసూలు చేస్తామని చెప్పడం కరెక్టు కాదు. మూడు నెలలకే వారికి ఆ అవకాశం ఇవ్వడం తప్పు. సాధారణంగా ఏదైనా ఒక ప్రాజక్టుకు రాయితీలు ఇచ్చినపుడు, కొంత కాలం వరకు అవి ఎటువంటి ఛార్జీలను పెంచకూడదు. కాని ఇక్కడ మూడు నెలలకే ఆ అవకాశం ఇచ్చాం. అంతేకాకుండా ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టుకు వెళ్లే మార్గంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు కట్టడం లేటు కావడం వల్ల, దూరం కావడం వల్ల ప్రయాణికుల సంఖ్య తగ్గుతోంది తప్ప పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగాయి కాబట్టి, నష్టం వస్తుందని చెప్పి, ఈ విధంగా యూజర్ ఛార్జీలు వసూలు చేయడం కరెక్టు కాదు. కాబట్టి దీన్ని రెక్టిఫై చేయవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : సార్, మంత్రిగారు మేము అడిగిన వాటికి కరెక్టుగా సమాధానాలు చెప్పలేదు. ఏమిటంటే, యూజర్ ఛార్జెస్ పేరుతో ఇంటర్నేషనల్ ప్యాసెంజర్స్ నుండి, డొమెస్టిక్ ప్యాసెంజర్స్ నుండి వసూలు చేస్తున్న సొమ్ము ఎంత? ఎందుకంటే, మంత్రిగారు రూ. 64 కోట్లు నష్టం వచ్చిందన్నారు. అంటే యూజర్

ఛార్జెస్‌తోనే వాళ్లు తమ ఖజానాను నింపదలచుకున్నారా? రెండవది, ఈ రోజు 5500 ఎకరాలు ఇచ్చిన తర్వాత, గ్రామ పంచాయితీలకు చెల్లించవలసిన సొమ్మును కూడా వాళ్లు చెల్లించని మాట వాస్తవమేనా? ఒక్కొక్కరికి 25,30 కోట్ల రూ.లు కూడా చెల్లించాలి. అది కూడా చెల్లించమని మాట వాస్తవమేనా? మూడవది, అక్కడి ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీస్ అన్నింటిని జి.ఎం.ఆర్. మోనోపలి చేసేసింది. వాళ్లు రేడియో క్యాబ్స్ అని చెప్పేసి, ఏరో ఎక్స్‌ప్రెస్ అని చెప్పేసి. ప్యాసింజర్స్ తగ్గాయని మంత్రిగారు చెపుతున్నారు. దానికి కారణం అక్కడ ఉన్న ఫెసిలిటీస్ చూసి. అవన్నీ చూసి, కష్టాలు పడే దాని కన్నా , కార్లో పోవడం మంచిదని ప్రజలు అనుకుంటున్నారు. తర్వాత అధ్యక్షా, ఫ్లయిట్ల సంఖ్య తగ్గింది, బేగంపేటలో ఎక్కువ తిరిగేవి, ఇక్కడ తక్కువ తిరుగుతున్నాయని అన్నారు. అయితే బేగంపేటలో రన్‌వే చిన్నగా *ఉండటం వల్ల చిన్న విమానాలు వచ్చేవి, షంషాబాద్‌లో మాత్రం రన్‌వే పెద్దగా ఉండటం వల్ల పెద్ద ఫ్లయిట్లు* వచ్చి, ఎక్కువ మంది ప్రయాణికుల్ని తీసుకుని వెళ్లుతున్నాయి కాబట్టి, విమానాల రాకపోకల సంఖ్య తగ్గింది. తర్వాత ఫ్యూయల్ ఛార్జెస్ పెరిగాయన్నారు. గవర్నమెంట్ tax exemption ఇచ్చింది. కాబట్టి దానికి, దీనికి సంబంధం లేదు. ఈరోజు వాళ్లకు ఉన్న వెహికల్స్ మాత్రమే టెర్మినల్స్ వరకూ పోతాయి. మిగతా వెహికల్స్ పోవడానికి అవకాశం లేదు. ఒక కిలో మీటరు దూరం నడిచి వెళ్లి అక్కడ వేయిట్ చేయవలసిన పరిస్థితి ఉంది. అంతేకాకుండా అక్కడ స్థానికంగా ఉండే వారికి ఎంప్లాయిమెంట్ వస్తుందనుకుంటే, ఆ అవకాశం కూడా లేకుండా, 700,800 కార్లను ఆ సంస్థే ఆపరేటు చేస్తోంది. కాఫీ తాగాలన్నా లోపలకి పోయి రూ. 200 లు చెల్లించవలసి వస్తోంది. బయట ఎక్కడా క్యాంటీన్ ఫెసిలిటీస్ లేవు. వీటన్నింటని దృష్టిలో పెట్టుకుని, దీనిమీద ఒక హౌజ్ కమిటీ వేయాలి.

(అంతరాయం)

ఎందుకంటే, సార్ same question is also raised in Karnataka Assembly. బెంగళూరులో ఎల్ అండ్ టి వారిచే నిర్మించబడిన ఏయిర్‌పోర్టు విషయమై అక్కడ కూడా సభ్యులు ఆవేదనతో అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, హౌజ్ కమిటీ వేయమంటే , అక్కడ వేయడం జరిగింది. కాబట్టి ఇక్కడ కూడా హౌజ్ కమిటీ వేసి, విషయాల్ని బయటకు తీసుకుని రావాలని కోరుతున్నాను.

ఉ. 11 . 10

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు యూజర్‌చార్జీలకు సంబంధించి వయబుల్‌గా ఉందని అన్నారు . అలాగే ల్యాండ్ తీసుకున్నారు అని చెప్పారు . జిఎంఆర్ ఎయిర్‌పోర్టుకు సంబంధించి 5400 ఎకరాలు కేటాయించారు . నష్టాలు వస్తున్నాయి కాబట్టి ఆ భూమిని అమ్మి నష్టాలు భర్తీ చేసుకునే అధికారం ఆ సంస్థకు లేదు . వయబుల్ కాస్ట్ ఎంత అనేదానిపై చెప్పారు . ఇప్పటికే డెవలప్‌మెంటల్ చార్జీల క్రింద స్టేట్ గవర్నమెంట్ నుండి రు . 107 కోట్లు ఇవ్వడం జరిగింది . రు . 314 కోట్లు వడ్డీ లేకుండా ఆ ప్రాజెక్టు ప్రారంభించిన నాటి నుండి గత 16 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల లోపు ...... .

( అన్నిపార్టీలకు సంబంధించిన ప్రతిపక్ష గౌరవసభ్యులు వెల్‌వద్దకు వచ్చి నిరసన తెలుపసాగారు )

గవర్నమెంట్ ఇచ్చిన ఆ డబ్బును తిరిగి చెల్లించే విధానాన్ని అందులో పొందుపరచడం జరిగింది . అలాగే గౌరవసభ్యులు గఫూర్‌గారు, వెంకటరెడ్డిగారూ మాట్లాడుతూ, యూజర్‌చార్జీలకు సంబంధించి అక్కడ ట్రాఫిక్ తగ్గినంత మాత్రాన యూజర్‌చార్జీలు ఒక్కరికి రు . 1000 చేయడం కరక్టు కాదని చెప్పారు . ప్రతాపరెడ్డిగారు మాట్లాడుతూ యూజర్‌చార్జీలు పెంచడం వలన

ఎయిర్‌పోర్టు వారికి ఎంత వసూలు అవుతున్నది వివరించాలని కోరారు . ఈ విధంగా పెంచడం వలన నెలకు రు . 12 కోట్లు మేనేజ్‌మెంట్‌కు లభిస్తుంది . క్వార్టర్లీ రు . 36 కోట్లు మేనేజ్‌మెంట్‌కు వచ్చే పరిస్థితి ఉంది . ఒవైసీగారు, గఫూర్‌గారు మాట్లాడుతూ, హజ్‌యాత్రీకులకు కొంత సబ్సిడీ ఇవ్వాలని అన్నారు . అయితే ఈ యూజర్ చార్జీలకు సంబంధించి ప్రయాణీకులకు ఇచ్చే రాయితీలు కావాలంటే ఇది కేంద్రప్రభుత్వ పరిధిలోని సివిల్ ఏవియేషన్ కార్పొరేషన్ వారు చేయాలి గానీ రాష్ట్రప్రభుత్వ పరిధిలో లేదు . మాస్క్ (Mosque) విషయం గౌరవసభ్యులు ఒవైసీగారు ప్రస్తావించడం జరిగింది, దానికి సంబధించి ప్రత్యేక సమాచారం తెప్పించుకుని తగువిధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Sir, one Resolution can be moved.

MR. SPEAKER: (addressing the Members standing) What is that you want to say? They have not agreed to the House Committee.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, నా నియోజకవర్గంలోని 2000 ఎకరాలు ఈ ఎయిర్‌పోర్టుకు సంబంధించి జిఎంఆర్ వారు తీసుకున్న పరిస్థితి ఉంటే, యూజర్‌చార్జీలు విపరీతంగా పెంచడం వలన మాకు అక్కడ వున్న గ్రామపంచాయతీలకు చాలా ఇబ్బంది వస్తున్నది . చిన్న హోటల్ అక్కడ పెట్టుకున్నా కూడా లైసెన్సు కావాలని అంటున్నా రు . ఇంటర్నేషనల్ స్టాండర్డ్‌లో ఉండాలని అంటున్నారు . అక్కడ నిర్మాణాలు గ్రామపంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా ఉంది .

మిస్టర్ స్పీకర్ : మీకు కావలసింది ఏమిటి చెప్పండి ?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, చట్టప్రకారంగా ఇది గ్రామపంచాయతీ ద్వారా జరగాలి . గ్రామ పంచాయతీకి రావలసిన చెల్లింపుల విషయంలో మంత్రిగారు ఎటువంటి చర్యలు తీసుకుంటారు ? నిబంధనలకు విరుద్ధంగా ఇటువంటి సంస్థలు పనిచేస్తే, ప్రభుత్వం వూరుకుంటే ఎట్లా సార్ ? వెంటనే దీనిపై హౌస్‌కమిటీ వేయండి .

MR. SPEAKER: There is a request for exemption of user charges for Haj pilgrims. ఇది పిలిగ్రిమేజ్‌కు సంబంధించి యూజర్‌చార్జీ తీసివేయాలని మీరు రిజల్యూషన్ ద్వారా టేకప్ చేయాలని సభ్యులు కోరుతున్నారు . లేకపోతే మీరు మీ మినిస్ట్రీ నుండి టేకప్ చేస్తారా ?

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు : అధ్యక్షా, జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించినంతవరకు ఇప్పుడు జరుగుతున్న ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి యూజర్‌చార్జీలు తగ్గించడానికి ఎటువంటి అధికారం లేదు కనుక, ఇది ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు సంబంధించిన కన్‌స్ట్రక్షన్ అంశాలలో పొందుపరచడం జరిగింది . దీనికి సంబంధించి గౌరవసభ్యులు లేవనెత్తిన అంశాలు, తమరు చెప్పినట్లుగా తీర్థయాత్రలకు వెళ్లే ప్రయాణీకుల మీద విధించే యూజర్‌చార్జీలు తగ్గించే విషయంలో తప్పకుండా సంబంధిత మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి

ఇక్కడ ఉన్న విషయం తీవ్రతను సివిల్ ఏవియేషన్ అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటానని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(All the Members of M.I.M., CPI, CPM approached near the Podium demanding for moving a Resolution)

(interruptions)

MR. SPEAKER: Yes, you made your point now. (addressing to the Minister for Infrastructure and Investments, Ports). Minister garu, there is a request for exemption of Rs.1,000/- towards User Charges for Haj pilgrims. What is the Government's view on this?

(interruptions)

…I request the Members to please go back to your seats.

(interruptions)

…The Minister has assured the House that he will take up the matter with the competent authority. The Competent Authorities are the G.M.R., Airport Authority and also the Civil Aviation Ministry. The Hon'ble Minister said, he will take-up the matter.

SRI M.A.GAFOOR: Sir, let us take up the Resolution. Let the Government move the Resolution. …

(interruptions)

MR. SPEAKER: While acknowledging and reciprocating the demands and sentiments in the House, the Minister has come forward and assured the House that he will take up the matter with the competent authority.

SRI AKBARUDDIN OWAISI: We can move a Resolution Sir….

MR. SPEAKER: You have to understand one thing. Now, there are two issues. If it is dealt directly with the Civil Aviation Ministry, the sanctity of the Resolution can be moved. But, the Resolution with private management does not look appropriate. To overcome this hurdle, the Minister has come forward and assured the House that he will take up the matter through his Ministry with the private Organization which is G.M.R. and also take up the matter with Civil Aviation Ministry, which is part of the Union Ministry. He has assured that he will take up.

SRI AKBARUDDIN OWAISI: Sir, what is wrong in moving a resolution? We can recommend to the Govt. of India who is giving subsidy to the Haj pilgrims.

MR. SPEAKER: See, the matter will be settled. The issue is, the House cannot move a Resolution requesting a Private Party. Because, there is private party involvement, Minister has told that he will have a meeting. Whatever you wish, you can tell one by one.

SRI AKBARUDDIN OWAISI: Sir, it is an agreement signed by the Civil Aviation Ministry. It was also assured by the concerned Hon'ble Minister in this House that Masjid Omar Farooq, which was demolished at the International Airport, would be rebuilt, but no action whatsoever has been taken in this regard so far.

మిస్టర్ స్పీకర్ : మినిస్టరుగారూ, ఇప్పుడు ఈ హౌస్‌లో ఎక్స్‌ప్రెస్ కాబడిన వ్యూస్‌ను దృష్టిలో పెట్టుకుని స్థానిక అథారిటీస్‌తో ఒక మీటింగ్ ఏర్పాటుచేయండి . కేంద్రప్రభుత్వానికి కూడా ఈ విధంగా అభిప్రాయం వచ్చింది కాబట్టి, మీరు కూడా ప్రభుత్వం తరపున స్పందించి ముందుకు వచ్చారు కాబట్టి కేంద్రప్రభుత్వానికి కూడా లెటరు రాయండి .

ఉ.11.20

ఇక్కడ స్థానిక ఆర్గనైజర్స్‌తో మంత్రిగారు ఒక సమావేశం ఏర్పాటు చేస్తారు. You try to resolve the matter.

శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు : ఆ మసీదుకి సంబంధించిన సమాచారం క్లియర్‌గా లేదు. గౌరవసభ్యులు తెలియచేసింది మసీదు విషయం. ఆ విషయ ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఏదయినా డిస్టబెన్సెస్ ఉంటే తప్పకుండా సంబంధిత మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తాను. దీనికి సంబంధించి ఏ విధమైన హౌజ్ కమిటిని వేయవలసిన అవసరం లేదు. కారణం ఏమంటే , దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ పాత్ర నామినల్ రోల్. ఎయిర్‌పోర్ట్‌కి సంబంధించిన అంశాలలో అక్కడ వసూలుచేస్తున్న యూజర్ ఛార్జెస్ మొదలైన అంశాలలో ఏ విధమైన చర్య తీసుకోవాలన్నా ఇది పూర్తిగా సివిల్ ఎవియేషన్ అంశంతో కూడుకున్నది. సభలో గౌరవ సభ్యులు లేవనెత్తిన సమస్యల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని త్వరలో మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెకమెండ్ చేయడంలో తప్పకుండా సాధ్యమైనంత త్వరలో చర్యలు తీసుకుంటాము.

( అంతరాయం )

MR. SPEAKER: SNQ No.90-B(9908-G) deemed to have been Answered . All the papers listed in the agenda are deemed to have been laid/placed on the Table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

1. A copy in each of the Audit Certificate and Annual Accounts of Khadi & Village Industries Board, Khadi-N-Crafts, Khadi Gramodyoga Mahavidyalaya for the years 1995-1996, 1996-1997 and 1997-1998, as required under Section 22 (2) of the Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958, along with reasons for delay.

2. A copy of the Statutes of the Andhra Pradesh Horticultural Uni9versity, as required under Section 55 (6) of the Andhra Pradesh Horticultural University Act, 2007,

3. A copy in each of the Notifications issued in G.O. Ms. No. 307, Panchayat Raj and Rural Development (RD-II) Department, dated 12th August, 2008 and G.O. Ms. No. 317, Panchayat Raj and Rural Development (RD-II) Department, dated 22nd August, 2008 as required under Section 21 (1) of National Rural Employment Guarantee Act, 2005 and

4. A copy of the 45th Annual Report of the Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 2005-06, as required under Section 619 (2) of the Companies Act, 1956.

## సమితుల నివేదికల సమర్పణ

1. A copy of the First Report of the Committee on Wild Life.

2. A copy of the Fourth Report of the Committee of Privileges on the case relating to the breach of Privilege against the Revenue Divisional Officer, Vizianagaram.

3. A copy of the Fourth and Fifth Reports of the Committee on Estimates (2006-2008) on Agriculture Department and Home Department.

(Interruption)

## స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.90-ఎ(కొనసాగింపు)

SRI AKBARUDDIN OWAISI: Sir, an assurance was given that the Masjid Omar Farooq, which was demolished to make runway for the International Airport, would be rebuilt, but the same has not been rebuilt yet. Is there any sanctity of this House? Yesterday also it was told that we would be given a chance for clarification after the Hon'ble Chief Minister's speech, but the same was not given, and the House was adjourned abruptly. Sir, what is wrong in requesting the Central Government for exemption of Rs.1000/- towards User Charges for Haj pilglrims?

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మామూలుగా ఈ అంశాన్ని నేను ఎప్పుడూ పరిశీలన చేయలేదు. నాకు తెలిసినది కూడా కాదు. నేను అర్థం చేసుకున్నంతవరకూ సభ్యులందరూ ఆవేదన చెందుతున్నది, కొత్తగా వచ్చిన ఎయిర్‌పోర్ట్ వద్ద డొమెస్టిక్, ఇంటర్నేషనల్ ప్రయాణీకుల నుండి యూజర్ ఛార్జీల పేరుతో అబ్‌నార్మల్‌గా డబ్బు కలెక్ట్ చేస్తున్నారు. దానిని విరమించుకుంటే మంచిదని అన్నారు. ప్రయాణీకులందరికి సంబంధించి ఒక అంశమయితే, మరొక అంశం, యాత్రా స్థలాలకు వెళ్లే యాత్రికులకు సంబంధించి అంటే హజ్ కానివ్వండి, హిందు దేవాలయాలు కానివ్వండి, క్రిస్టియన్లు కానివ్వండి, ఎవరయినా కూడా. అసలు జిఎంఆర్.,కి పవర్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందా? కేంద్ర ప్రభుత్వంలో దానిని సివిల్ ఏవియేషన్ వారు చూస్తున్నది. అది కేంద్ర ప్రభుత్వం అగ్రిమెంట్‌లోనిది. నాకు ఈ వివరాలు తెలియదు కాబట్టి వారి అందరి ఆందోళనను దృష్టిలో పెట్టుకొని వాటన్నింటిని లోతుగా చూచి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయబోయే ముందు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ని పిలిపించి మాట్లాడి వారి సలహాలు తీసుకొని ప్రభుత్వం ఎలా ప్రొసీడ్ కావాలో పరిశీంచడం జరుగుతుంది.

( అంతరాయం )

MR SPEAKER: (addressing towards Sri Akbaruddin Owaisi and other floor Leaders) Either you speak or let me speak. Now they want the House Committee, you want a Resolution.

(Interruption)

…I am coming to the same subject. Let us listen to Government's view on that.

డా. కె. రోశయ్య: నేను ఏమి మాట్లాడతాను? అటునుండి అది ట్రై పార్టీ అగ్రిమెంట్‌అని అంటున్నారు. నాకు సమాచారం ఉన్నంతవరకూ. It is an agreement between G.M.R. Board and Civil Aviation Ministry…..

(SRI P. KESAV: It is a Tripatriate agreement. We are a party to it. The State Government is a party to it.)

అక్బర్‌గారు, మిగిలిన స్నేహితులు అక్కడ మసీదు ఉండేదనీ, మసీదు రీకన్‌స్ట్రక్షన్ గురించి మాట్లాడారు. అది బహుశా, రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా జియంఆర్.,తో మాట్లాడి దానిని పునఃనిర్మించడానికి కాలవ్యవధిలోపల చేయడానికి అవకాశం ఉంటుంది. దానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గరకు వెళ్లవలసిన అవసరం లేదు.అది ప్రభుత్వం చేయిస్తుంది. ఆ విధంగా చేయించమని నేను ముఖ్యమంత్రిగారి నోటీసుకి తీసుకువెళతాను. అన్ని విషయాలకు హామీ ఇవ్వడం నా వల్ల కాదు. నాకు సమాచారం లేదు. ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశం ఏర్పాటు చేయించి తప్పకుండా సమస్యను పరిష్కారం చేసుకుందామని చెప్పాను. It is an agreement between Government of India, G.M.R. and Airport Authority on 20th April, 2008.

MR SPEAKER: (addressing towards Sri Akbaruddin Owaisi and other floor Leaders) The Government will have a meeting with the floor leaders in this regard as assured.

SRI AKBARUDDIN OWAISI: Sir, can we not move the Resolution? Masjid Omar Farooq has also not been reconstructed yet.

MR SPEAKER: (addressing towards Sri Akbaruddin Owaisi) Owaisi Sab, you please listen. Minister has said that he will have a meeting with floor leaders. When the Minister said, he will have a meeting with floor leaders, it means, it covers all ambits of today's discussions.

Now, I have an announcement to be made to the House.

## ప్రకటనలు

### 1. నక్షత్రపు గురుగల, గుర్తులేని మరియు స్వల్పవ్యవధి ప్రశ్నలు సభా సమక్షము నందు ఉంచుట గురించి

I am to announce to the House that as per the proviso to Rule 41 and also sub rule (7) of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to **26** Starred Questions, **30** Un-starred Questions and **11** Short Notice Questions, which were not included in the lists till 06.09.2008 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Un-starred and Short Notice Questions and Notice under Rule 74 and 344, which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

ఉ. 11.30

## శాసన మండలికి పంపిన బిల్స్ తిరిగి శాసనసభకు వచ్చిన అంశం గురించి

MR.SPEAKER: I have received a message from the Chairman of Andhra Pradesh Legislative Council in accordance with Rule 147 of adhoc Rules & procedure and conduct of business of the A.P. Legislative Assembly, "I return herewith the following bills as passed in A.P. Legislative Assembly in its sitting on 1.9.2008 and transmitted to the A.P. Legislative Council for its recommendations. The bills are sent back as this House has no recommendations to make to the A.P. Legislative Assembly in accordance with the bills passed by the Legislative Council on 4.9.2008 (Bill Nos. 1, 2, 3 & 4).

1. The Andhra Pradesh University of Law (Amendment) Bill, 2008 (L.A. Bill No. 26 of 2008)
2. The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2008 (L.A. Bill No.27 of 2008)
3. The Hyderabad Metropolitan Development Authority (Amendment) Bill, 2008 (L.A. Bill No.28 of 2008) and
4. The Andhra Pradesh Municipal Tramways, (Construction, Operation and Maintenance) Bill, 2008 (L.A. Bill No.30 of 2008)."

MR SPEAKER: Now, let us take up the Government Bill.

## ప్రభుత్వ బిల్లు

## 2008, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI K. ROSAIAH (Deputising the Hon'ble Minister for Major and Medium Irrigation): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2008."

MR SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## ప్రకటన

## 3. పంచాయితీరాజ్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతభత్యముల చెల్లింపు గురించి

శ్రీ కె.రోశయ్య: స్పీకర్ సర్, తమ జీతభత్యాలు ఇకపై ట్రెజరీల ద్వారా 010 పద్దు క్రింద చెల్లించాలన్న పంచాయితీరాజ్ ఉద్యోగ సంఘాల అభ్యర్థనను పరిశీలించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు వారి కోరికను మన్నించి, వారు కోరిన విధంగా ప్రొవిన్సియలైజ్డ్ ఉద్యోగుల జీతభత్యాలు 010 పద్దు ద్వారా చెల్లించడాన్ని 01.04.2009 నుండి అమలు పరచడానికి ఆమోదించినారు.

దీనివలన ప్రొవిన్సియలైజ్డ్ పంచాయతిరాజ్ ఉద్యోగులకు కూడా ఇతర ప్రభుత్వోద్యోగుల లాగా వారి నెలసరి జీతాలు చెల్లించబడతాయి.

ఈలోపు అలాంటి చెల్లింపులు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవలసిందిగా ఫైనాన్స్ మరియు పంచాయతీరాజ్ శాఖలను ఆదేశించారు.

SRI AKBARUDDIN OWAISI: Sir, Urdu translated copy of the Statement has not been distributed. Such a sweet language is finishing and is on the verge of extinction. I always tell the Government to furnish an Urdu translated copy along with Telugu copy of the Statement, but it is never given in Urdu. Sir, you are also well-versed in Urdu language.

MR SPEAKER: Owaisi Sab, I have taken a note of it. From next time onwards, the same will be arranged. Now there are two options. Either we can have a Tea Break and then Zero Hour or we can take-up Zero Hour first….

## 4. టి.డి.పి. డెప్యూటీ లీడర్ మరియు సెక్రటరీల ఎన్నిల గురించి

"A per the communication received from Sri Nara Chandrababu Naidu, Leader, Telugu Desam Party, Sri Kadiam Srihari has been nominated as the Deputy Leader and Sri Talasani Srinivasa Yadav has been nominated as Secretary of the Telugu Desam Party."

Both are very active. I wish them all the success. Now the Home Minister is here. (addressing to the Members of Telugu Desam Party and T.R.S.). I am asking one Minister to make a note. I think, Home Minister would be proper. Now please make a brief mention.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ కడియం శ్రీహరిః సార్, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పది లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ఆందోళన చేయడం జరుగుతున్నది. కాని దురదృష్టం ఏమిటంటే వారు ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నోరకాలుగా ఆందోళన చేస్తున్నాపట్టించుకోవడం లేదు. ప్రధానంగా నిన్నటిరోజున వెటర్నరీడాక్టర్లు పిఆర్సి అనామలీస్‌కు సంబంధించిన కమిషన్ చైర్మన్ రంగాచారి గారి రిపోర్టు అమలు చేయమని ఆందోళన చేస్తూవుంటే నిర్దాక్షిణ్యంగా లాఠీఛార్జ్ చేశారు. మరొకవైపు ఉపాధ్యాయులు ఏకీకృత సర్వీసు కొరకు, బదిలీలు, ప్రమోషన్లు తదితర చట్టబద్దమైన డిమాండ్ల సాధన కొరకు ఆదోళన చేస్తూవుంటే, వారి పైన నిర్దాక్షిణ్యంగా లాఠీఛార్జ్ చేశారు. రాష్ట్రంలో మరొకవైపు జెఎసి వారు ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ధోరణికి నిరసనగా ఆందోళనాపథంలో వెళ్లబోతున్నామని, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టబోతున్నామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వాన్ని మేం డిమాండ్ చేసేదేమంటే పేరివిజన్ కమీషన్‌ను అయితే వేశారు కాని ఇంటెరిం రిలీఫ్‌ను ఇంతవరకు ప్రకటించలేదు. ఇంటెరిం రిలీఫ్ కొరకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కాబట్టి పేరివిజన్ కమీషన్‌తో పాటు ఇంటె రిం రిలీఫ్‌ను 40 శాతంప్రకటించాలని తెలుగుదేశం పార్టీ పరంగా మేం డిమాండ్ చేస్తున్నాము. రెండవది, వెటర్నరీ డాక్టర్లు ఆందోళనాపథంలో వున్నందున వారితో చర్చలు జరిపి వేతనాల అనామలీస్ కమిటీ చైర్మన్ రంగాచారి గారి కమిటీ నివేదిక ప్రకారం వారి వేతనాలను సవరించాలని మేం డిమాండ్ చేస్తున్నాము. మూడవది, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ లేకపోవడం వలన ఒకవైపు డిఎస్సి నిర్వహించలేకపోతున్నారు. మరోవైపు బదిలీలు, ప్రమోషన్లు చేయలేకపోతున్నారు. కాబట్టి ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌కు వెంనే ఆమోదం చేసుకొని డిఎస్సిని

కాండక్ట్ చేయాలని, బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని ఈ ప్రభుత్వాన్ని మేం డిమాండ్ చేస్తున్నాము. పది లక్షల మంది ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఈప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము. మరొకవైపు అసంఘటిత రంగ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఆందోళనను కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కాబట్టి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి వారి యొక్కన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: స్పీకర్ సర్, ఇది చాలా పెద్ద సబ్జెక్టు. ఆ డీటెయిల్స్‌లోకి పోము. సార్, ఈ రాష్ట్రం మొత్తం కాంట్రాక్టులమయమై పోయింది. కాంట్రాక్ట్‌టీచర్లు, కాంట్రాక్ట్ లెక్చరర్లు, కాంట్రాక్ట్ పంచాయతిరాజ్ ఉద్యోగులు. ఇవ్వాళ పది లక్షల పైచిలుకున్న ఉద్యోగులు ఎప్పుడు ఉద్యోగం వూడిపోతుందో అన్న అభద్రతా భావంతో వున్నారు.

ఉ.11.40

ప్రైవేటు కంపెనీలలో ఎక్కువ జీతభత్యాలున్నప్పటికీ కూడా ప్రభుత్వోద్యోగాలలో జాయిన్ కావాలని కోరుకుంటారు . ఎందుకంటే ప్రమోషన్స్ ఇతరత్రా సౌకర్యాలుంటాయి కాబట్టి . అన్నింటికంటె మించి భద్రత వుంటుంది కాబట్టి . ఈరోజు ఉద్యోగులకు భద్రత కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలది. ఆవిషయంలో ఈరోజు అవి వైఫల్యం చెందాయి. అనేక సంఘాలు, అనేక సంవత్సరాలుగా మమ్ములను పర్మనెంట్ చేయమని వేడుకుంటున్నప్పటికీ కూడా అది అమలు కావడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరోజు పాదయాత్ర చేస్తున్న సందర్భంలో లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారు. అనేక డిపార్టుమెంట్లలో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. నాలుగున్నర సంవత్సరాలు గడచినప్పటికీ కూడా అది అమలు కాలేదు. నిన్న జరిగిన ఇష్యూ మీకు తెలుసు . జీవక్రాంతి, పశుక్రాంతి, పియం ప్యాకేజీ, సియం ప్యాకేజీ ల అమలులో పశువైద్యులు ప్రధానపాత్ర పోషిస్తున్నారు. జయతీఘోష్ కమిషన్ రిపోర్టులో ఏముంది? రైతుల ఆత్మహత్యలు ఆపాలని , వెటర్నరీ డిపార్టుమెంటును బలోపేతం చేయాలని చెప్పడం జరిగింది. మమ్ములను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం మాకు అన్యాయం చేస్తోందని, మాకు అసిస్టెంట్ సివిల్ సర్జన్స్‌తో సమానంగా pay fixation జరగాలని గత 40 రోజులుగా వెటర్నరీ డాక్టర్స్ శాంతియుతంగా ఉద్యమాలు చేస్తున్నారు. చేస్తామని చెప్పిన ప్రభుత్వం చేయకపోగా, ఉల్టా 20 వ స్థానంలో వున్న అసిస్టెంట్ సివిల్ సర్జన్సను 22 వ స్థానంలో బెట్టి, వెటర్నరీ డాక్టర్స్‌ను మాత్రం 13 వ స్థానంలో ఉంచడం అన్యాయమైంది. క్రింది స్థాయిలో వుండే వాళ్లను తీసుకొచ్చి వాళ్లకు సమానంగా పెట్టడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు, భరించలేకపోతున్నారు. ఈరోజు పంజాబు, హర్యానా లాంటి రాష్ట్రాలే గాకుండా ఎంతో బీద రాష్ట్రమైనా బీహార్ రాష్ట్రంలో కూడా అసిస్టెంట్ సివిల్ సర్జన్స్‌కు సమానంగా వెటర్నరీ డాక్టర్స్‌ను గుర్తించి జీతభత్యాలు ఇస్తున్నారు. వెటర్నరీ డాక్టర్స్ తమ డిమాండ్ల మీద గత 40 రోజులుగా శాంతియుతంగా ఆందోళనలు రకరకాల పద్ధతుల్లో చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోతే, నిన్న డైరెక్టరేటును ముట్టడి చేసి, తమ డిమాండ్లు పరిష్కారానికి నోచుకోవడం లేదని వేడుకుంటే, వారి మీద దౌర్జన్యం చేశారు. వారి మీద దౌర్జన్యం చేయడమే గాకుండా దాదాపు రెండు వందల పైచిలుకు వెటర్నరీ డాక్టర్లను అరెస్టు చేశారు. దాదాపు 14 మంది మీద ఆరు నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి, నిన్నటి నుంచి కోర్టులో వారిని ప్రొడ్యూస్ చేయకుండా పోలీసు లాకప్‌లోనే ఉంచిన పరిస్థితి దుర్మార్గమైన పరిస్థితి. ఇది ఆక్షేపణీయమైంది, ఖండించదగింది. ఇది మంచి చర్య కాదని నేను భావిస్తున్నాను అధ్యక్షా, ఒకటి – ఆ వెటర్నరీ డాక్టర్ల మీద పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. రెండు– వారిని తక్షణమే విడుదల చేయాలి. మూడు –

గత 40 రోజుల నుంచి ఏవైతే గతంలో ప్రభుత్వం ఒప్పుకున్నా అమలు కాని డిమాండ్ల మీద ఉద్యమం చేస్తున్నారో, ఆ డిమాండ్లను వెంటనే అమలు చేయాలి . ఐదు – టీచర్స్‌కు సంబంధించిన ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. కాంట్రాక్ట్ లెక్చరర్స్ విషయంలో గానీ, పాలిటెక్నిక్ లెక్చరర్స్ విషయం లేదా ఇతరత్రా వాటిల్లో ప్రభుత్వం ఒక విధానం ప్రకటించాలి. కనీసం ఒక సంవత్సరమైనా గ్యారంటీ ఉంటుంది, ప్రభుత్వపరమైన బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించవలసిన అవసరం వుంది. అధ్యక్షా, మీకు తెలుసు, భద్రత లేనిదే ఏమీ చేయలేం . చాలా మంది పెరిగిన ధరలతో సతమతమవుతూ జీవనం కొనసాగించలేకపోతున్నారు. కనీస వేతనాలను ఉల్లంఘించే ప్రైవేటు కంపెనీల మీద చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి వుంటుంది. కానీ ఇక్కడ ప్రభుత్వం తనకు తానే కనీస వేతన చట్టాన్ని ఉల్లంఘించడమన్నది క్షమించరాని నేరం . కాబట్టి మంత్రిగారు దీని పై కూడా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇప్పటికే ఫ్లోర్ లీడర్స్ చెప్పిన అంశాలలో ఒక ప్రధానమైన భాగం ఏమంటే, నోరు లేనటువంటి జంతువులకు వైద్యం చేసే వాళ్లు వెటర్నరీ డాక్టర్లు, తమరికి ఆ విషయం బాగా తెలుసు . వాళ్లు ఏ రకమైన రిపోర్టు లేకుండా వైద్యం చేస్తున్నారు. నోరుండే వారికి వైద్యం చేసే వైద్యుల మాదిరిగా మాకు కూడా వేతనాలు ఇవ్వమని అడుగుతున్నారు వెటర్నరీ డాక్టర్లు . ఈవిధంగా వేతనాలు ఇవ్వడానికి సంబంధించి చర్చించే నిమిత్తం ప్రభుత్వం ఒక మీటింగును ఏర్పాటు చేస్తుందేమోనని చూశాం, కానీ అది జరగలేదు. ఆందోళన చేస్తూ డైరెక్టరేటుకు వెళ్లారు వెటర్నరీ డాక్టర్లు . వారితో బాటుగా గోపాల మిత్ర, ఇతరత్రా వాళ్లు కూడా వెళ్లారు. పై నుంచి గొడవ జరుగుతోందనే పేరుతో నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు ఆ గజిటెడ్ ఆఫీసర్స్ మీద . వారిని excuse చేయవలసిన బాధ్యత మీమీద వుంది. ఎందుకంటే బీహార్ లాంటి రాష్ట్రంలో కూడా అసిస్టెంట్ సివిల్ సర్జన్స్‌తో సమానంగా ఈ వెటర్నరీ డాక్టర్స్‌కు వేతనాలు ఇస్తున్నారంటే విషయం మీరు అర్థం చేసుకోవాలి. అధ్యక్షా, ప్రత్యేకంగా మీ ద్వారా హోం మినిస్టర్‌గారిని రిక్వెస్ట్ చేసేదేమంటే, మీరు వారిమీద ఆ పరిస్థితుల్లో నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపడం వల్ల మీ కీర్తి పతాకస్థాయికి పెరగదు. ఇంకా అది తగ్గుతుంది. అవసరమైతే మీరు ఆ యూనియన్ల వారిని పిలిపించి మాట్లాడండి. తప్పని తేలితే apology చెప్పించుకోండి. మీ వాళ్ల మీద మీరే కేసులు పెడితే, మీ కళ్లు మీరే పొడుచుకున్న వాళ్లవుతారు . వచ్చే కాలం గడ్డు కాలమని చెప్పదలుచుకున్నాను. హోం మినిస్టర్‌గారు స్పెసిఫిక్‌గా ఈ విషయంపై చెప్పాలి, మిగతా విషయాలు ప్రభుత్వానికి సంబంధించినవి. ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు సరిపోవడం లేదు. పంచాయితీ రాజ్ స్వీపర్లు ప్రతిరోజూ గొడవ చేస్తున్నారు. ఒక్క పైసా కూడా పెంచడానికి మీరు సిద్ధంగా లేరు. వాళ్లు చచ్చిపోతే వారి స్థానంలో మరొకరిని నియమించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. అది ఒప్పుకున్నటువంటి అంశమే. నిన్న ముఖ్యమంత్రిగారు తమ మేనిఫెస్టో గురించి చెబుతూ, ఇది గీత, బైబిల్, ఖురాన్ కంటె తక్కువది కాదని చెప్పారు. ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల విషయంలో ఏమి చేస్తారు? మీరు అంత గొప్పగా చెప్పిన దాని మీద ఏమి చేస్తారు? అందుకోసం వారి బాగోగులు చూడండి. కార్మిక శాఖామంత్రిగారు సభలో లేరు, బయటకు వెళ్లారు. ఆయన ఈ సమావేశాలు మొదలైన రెండో రోజే చెప్పారు, ఈ సమావేశాలు ముగిసే నాటికి అసంఘటిత కార్మికులకు సంబంధించి ఒక సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు. ఇప్పటి వరకూ దీనికి దిక్కూ, దివాసం లేదు. అధ్యక్షా, దయచేసి ఈ ఉద్యోగులు, కార్మికులకు సంబంధించిన విషయాలలో ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించమని చెప్పండి. అనేక రకమైన వారి ఇబ్బందులను చూడాలి. గేటు దగ్గర కాపలా వుండే వాళ్లలా వీళ్లంతా రేపు పోలింగ్ డబ్బాల వద్ద కాపలా వుండేవారు. అధ్యక్షా, టీచర్స్‌కు సంబంధించి, గురుపూజకు ముందు రోజే రామయ్యగారిని అరెస్టు చేశారు. గురువులను మాత్రం పూజిస్తారు

తెల్లారగానే,  అంతకు ముందు రోజు మాత్రం అరెస్టు చేస్తారు .  టీచర్లకు సంబంధించిన ఏకీకృత సర్వీసు రూల్స్ విషయం మీకు తెలుసు .   పార్లమెంటు అక్కడే వుంది, రాష్ట్రపతి భవన్ కూడా అక్కడే వుంది.    మీరు కన్‌విన్స్ చేయండి ఆ విషయంలో .    ఎంఇఓలు అసలే లేరు,  ఒక పది శాతం మంది మాత్రమే వున్నారు,  హెడ్‌మాస్టర్స్ లేరు,  సబ్జెక్టు టీచర్స్ అసలే లేరు .  ఈ విషయాలన్నింటిపై దయచేసి గవర్నమెంటుకు ఒక క్లియర్ డైరెక్షన్ ఇవ్వాలని ఈ సందర్భంగా మిమ్ములను కోరుతున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి ః  అధ్యక్షా,  మీరు కొంచెం నిదానంగా మా ఆవేదన వింటే ప్రజలకు న్యాయం జరుగుతుందని ముందుగా మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను.    ఎందుకంటే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి వారి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకరావాలనుకుంటారు.   మన అసెంబ్లీ మీద, మన మీద  ప్రజలకు లేదా ఉద్యోగులకు చాలా మందికి  నమ్మకం, విశ్వాసం, భ్రమలున్నాయి.   అందుకే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నపుడు ఇందిరా పార్కు దగ్గర ధర్నాలు చేస్తుంటారు.   మీరు వాటిని ప్రత్యక్షంగా చూడకపోయినా, బహుశా టివి లలో చూస్తూ వుంటారు.    మా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తాం, మా బాధలను ప్రభుత్వానికి విన్నవించుకుంటామని వేలాది మంది  ఛలో అసెంబ్లీ  పేరుతో ధర్నాలు చేస్తుంటారు, మన అసెంబ్లీ మీద, మన మీద ప్రజలకు ఇంకా కాన్ఫిడెన్స్ వుండే ఆవిధంగా చేస్తున్నారు.    కానీ దురదృష్టమేమంటే, సభలో  జీరో  అవర్ కూడా ఉపయోగించుకోలేని పరిస్థితులున్నాయి.    అయినా మీరు ఇప్పుడు కొన్ని విషయాలు మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు, సంతోషం, మీకు నా ధన్యవాదాలు .

ఈరోజు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం చాలా  సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం వుంది.   ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి అంతా కాంట్రాక్ట్‌మయమైపోయింది. ఎక్కడ చూసినా కాంట్రాక్టీకరణే.  అంతా ప్రైవేటైజేషన్ మోజులో ఈ ప్రభుత్వాలు పని చేస్తున్నాయి.   కాలేజీలలో కాంట్రక్ట్ లెక్చరర్స్, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ పద్ధతిలో మెడికల్ సిబ్బంది,  *చివరికి టూరిజం శాఖ నుంచి* అన్ని శాఖలలో కాంట్రాక్ట్ ఉద్యోగాలే వచ్చేశాయి.   ఉద్యోగ భద్రత లేకుండా,  పోస్టు గ్రాడ్యుయేట్లు అయి వుండి కూడా,  పెళ్లి చేసుకోలేని పరిస్థితుల్లో  నిరాశతో కొట్టుమిట్టాడుతున్నారు.   భవిష్యత్తుండే యువత ఆవిధమైన మానసిక  ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న విషయాన్ని మనం అర్థం చేసుకోవాలి.   కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని గతంలో  ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలు చేయలేదు కాబట్టి ఇప్పటికైనా ఆ హామీని అమలు చేసి వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

అలాగే టీచర్స్‌కు సంబంధించి ఏకీకృత సర్వీసు రూల్స్ విషయం ఇంకా బర్నింగ్ ఇష్యూగానే వుంది. దాన్ని పరిష్కారం చేయడానికి ప్రభుత్వపరంగా ప్రయత్నం జరుగుతుందని అనుకున్నాం, జరగడం లేదు. ఈమధ్య ఉపాధ్యాయులు తీవ్రమైన ఆందోళన చేస్తే  వారి మీద లాఠీ ఛార్జ్ చేసి, చివరికి చుక్కా రామయ్య లాంటి  విద్యావేత్తతో సహా చాలా మందిని అరెస్టు చేసిన పరిస్థితిని మనం చూస్తున్నాం .   అందువల్ల ఉద్యోగ వర్గాలలో తీవ్రమైన అసంతృప్తి, ఆవేదనలున్నాయి.   ప్రధానంగా వెటర్నరీ డాక్టర్స్‌కు సంబంధించి  రాష్ట్ర వ్యాప్తంగా 2023 పోస్టులుంటే అందులో నిజంగా 15వందల మంది మాత్రమే వున్నారు.

ఉ 11.50

అంటే ఇంకా 23 పోస్టులు ఖాళీగా వున్నాయి. కనీసం వాళ్లకు రక్షణ లేని పరిస్థితి వుంది. వాస్తవంగా మెడికల్ డిపార్టుమెంట్ ఏదైతే వుందో, సివిల్ అసిస్టెంట్ సర్జన్‌కు ఏ స్కేలు వుందో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్‌కి కూడా ఆ స్కేలు వుండాలి. కనీసమైనటువంటి ఆలోచన వుంటే ఇది అర్థమవుతుంది. వాళ్లకు పిఆర్‌సిలో అన్యాయం జరిగిందని చెప్పి గవర్నమెంటుకు మొరపెట్టుకున్నారు. గవర్నమెంటు కూడా రంగాచారి కమిటీ, అనామలీస్ కమిటీకి రంగాచారి గారు ఛైర్మన్‌గా వారు కూడా గుర్తించారు. వాస్తవికంగా అది ప్రభుత్వ పరిశీలనలో వుంది. వారు అనేక సందర్భాలలో కూడా ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు, ప్రతిపక్ష నాయకులందరికీ కూడా ఇచ్చారు. మేము కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. అయినా కూడా పరిష్కారంలో విఫలం అయినందు వల్ల ''ఛలో అసెంబ్లీ''కి వచ్చారు. డైరెక్టరేట్ ముట్టడికి పోయారు ఏదో వారి ఆవేదన, బాధలో. ఇలాంటి పరిస్థితులలో ఇప్పుడు రైతులకు ఎరువుల కొరత వల్ల అక్కడ, ఇక్కడ ధర్నాలు జరిగాయి, ఆందోళనలు జరిగాయి, లాఠీ ఛార్జ్ జరుగుతా వుంది. అలాగే ఇక్కడ కూడా డైరెక్టరేట్ దగ్గర సంఘటన జరిగింది. వాళ్ల ఆవేదనలో వాళ్లు వున్నారు. వెటర్నరీకి సంబంధించి అనేకమైన పశువులకు సంబంధించి పశుక్రాంతి మొదలైనవి అమలుచేస్తున్నారు. అసలు ఇప్పటికే డాక్టర్ల కొరత వుంది. నిజంగా పశువులు చచ్చిపోయే పరిస్థితి వుంది. ఇలాంటి దశలో ఆ పశువుల డాక్టర్ల పైన నిజంగా పశువుల కంటే ఎక్కువగా లాఠీ ఛార్జ్ జరిగింది. అసలు నిజంగా శిక్ష జరిగిపోయింది ఇప్పుడు. అందువల్ల ఇప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వం ఆలోచించి, హోం మినిస్టర్ సీరియస్‌గా మానవతా దృక్పథంతో ఆలోచించి పెట్టినటువంటి కేసులు ఉపసంహరించుకొని, నిజంగానే వారు కోరుతున్నటువంటి అనామలీస్ కమిటి, రంగాచారి గారు వున్నారు. ఆ పిఆర్‌సిని సవరించి, వాళ్ల సమస్యలు పరిష్కారం చేసి ప్రభుత్వం నిజంగానే ఒక రకమైనటువంటి ఔన్నత్యాన్ని చాటుకోడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాము. ఉద్యోగులకు ప్రభుత్వం తల్లిదండ్రుల లాంటిది. అందువల్ల మన్నించి వెటర్నరీ డాక్టర్ల సమస్యలు పరిష్కారం చేయడానికి చొరవ చూపెట్టాలని తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియపరచిన విషయాలు, సూచించిన విషయాలను నేను దృష్టిలో వుంచుకొని, తగిన విధంగా వ్యవహరించడానికి ఏర్పాటు చేస్తున్నాను. మీరు ఇంకా జరిగిన విషయం మీద ఏదైనా సమాధానం చెప్పాలని మీరు అనుమతిస్తే లేదా ఈ యొక్క సూచనలను దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ : పరిష్కారం చేయమని కోరారు.

( అంతరాయం )

శ్రీ ఈ. రాజేందర్ : వెటర్నరీ డాక్టర్లు ఇప్పటికీ లాకప్‌లో వున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీరంతా జరిగినటువంటి ఇష్యూను హౌస్ ద్వారా గవర్నమెంటు నోటీసుకు తెచ్చారు. Minister has reacted in that regard.

( అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరి : డాక్టర్లు పోలీస్ స్టేషన్‌లో వున్నారు.

శ్రీ ఈ. రాజేందర్ : కేసు విత్‌డ్రా చేయమని అన్నారు వాళ్లను.

MR. SPEAKER : మీరు అడిగారు. మీరు మెన్షన్ చేశారు. దానిపైన ఇమ్మీడియట్‌లీ గవర్నమెంటు అన్ని వివరాలు చర్చించి మీకు సమాధానం చెప్పాలంటే దానికి టైం పడుతుంది.

( అంతరాయం )

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్(సికింద్రాబాద్) : ఒక్క లైన్‌లో చెప్పారు సార్ మినిష్టరు గారు. వాళ్లు పోలీసు కస్టడీలో వున్నారు.

MR. SPEAKER :అది ఇప్పుడిప్పుడే పరిష్కారం అయ్యే ఇస్యూ కాదు. మీ ఆవేదన, మీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇం ........

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు వారు చెప్పిన విషయాలు అర్థం చేసుకొని ప్రభుత్వం వ్యవహరించినటువంటి, వివరించవలసినటువంటి అవసరాన్ని దృష్టిలో వుంచుకుంటుంది అని మాత్రమే తెలియపర్చాము. కాని సభ దృష్టికి జరిగినటువంటి బాధను వ్యక్తపరుస్తూ వెంటనే రెమెడీని కూడా వారు సూచిస్తున్నారు. కానీ దౌర్జన్యాన్ని సహించవచ్చునా? ఆందోళన చేయడంలో ప్రజాస్వామ్యయుక్తమైన ఆందోళన చేస్తే ఫరవాలేదు. ప్రజా ఆస్తికి నష్టం కలిగిస్తూ అధికారులను లేదా పోలీసులను కొట్టేటటువంటి పరిస్థితి వస్తే చట్టబద్ధంగా వ్యవహరించాలా, వద్దా? ఈ విషయాన్ని సభ్యులు గమనించాలి. అయినప్పటికీ ప్రభుత్వానికి సానుభూతి, సహాయం చేయాలనేటటువంటి ఉద్దేశ్యం వుంది కాబట్టే వచ్చినటువంటి మూడు వందల మంది, నాలుగు వందల మందిలో అందరినీ వదలి పెట్టి, 220 మంది డాక్టర్లను వెంటనే వదలిపెట్టి, కేవలం పదమూడు, పధ్నాలుగు మంది పైన మాత్రమే కేసులు పెట్టడం, ఆల్‌రెడీ రిమాండ్‌కు పంపడం, ఆల్‌రెడీ కోర్టులో ప్రవేశపెట్టడం జరిగింది. కానీ మీరు చెప్పినటువంటి విత్‌డ్రాయల్ కానీ, లేక జరిగిన పరిస్థితిని చూసి కేసును, దాని శిక్షను రెడ్యూస్ చేయడం గానీ వస్తే వాస్తవమైన పరిస్థితిని అర్థం చేసుకొని మీరు చెప్పినట్లుగా అపాలజీ, ఇతర విషయాలు అన్నీ వచ్చినప్పుడు అంశాలు పూర్తిగా పరిష్కరిస్తాము. కానీ సభ ద్వారా అక్కడి వెటర్నరీ డాక్టర్స్‌కు నా విజ్ఞప్తి ఏమంటే ఇంతటి విద్యావేత్తలు ఇటువంటి పరిస్థితికి దిగజారకూడదు అనేటటువంటి అంశాన్ని కూడా ప్రతిపక్షాల నుండి సందేశం వారికి పోవాలి. ప్రభుత్వం వైపు నుండి కూడా పరిష్కరించేదానికి తగిన విధంగా స్పందించాలి. ఈ రెండు విషయాలు పరస్పరం గమనించవలసిన అవసరం వుందని చెప్పి మీకు, వారికి మనవి చేస్తున్నాను.

AKBARUDDIN OWAISI : This issue is the.......

మ. 12.00

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : గౌరవసభ్యులు ఒవైసి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఆ విషయాన్ని రెవెన్యూ మినిస్టర్ గారి దృష్టికి తీసుకెళ్తాను. ఎక్కువ రేటుకిస్తే ఎక్కువ రేటుకిచ్చామని అంటారు, తక్కువ రేటుకిస్తే ఇందులో ఏదో మతలబుందని అంటారు. వారికి ఎటు వీలుంటే అటు మాట్లాడతారు. ఈ విషయాన్ని పరిశీలిస్తాము.

MR. SPEAKER: Owaisi Saheb, your sentiments have been well received and he will inform the Minister concerned and he will get back you in this regard.

శ్రీ జి. కిషన్‌రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, నేను గత మూడు సంవత్సరాల నుండి ఈ విషయం చెబుతున్నాను. రాష్ట్రప్రభుత్వాల విధానం వల్ల కల్లు గీత వృత్తి .....

MR. SPEAKER: We should give a definition as to what is happening in the House. ఇది జీరో అవర్ కాదు, స్పెషల్ మెన్షన్స్ చెప్పమని అన్నాను. ఇక్కడ చూస్తుంటే స్పెషల్ మెన్షన్ అవర్ లాగ కూడా అనిపించడం లేదు. ఫ్లోర్ లీడర్స్ అవర్ లాగ అనిపిస్తుంది. వారే మాట్లాడుతున్నారు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, కల్లుగీత వృత్తి రోజురోజుకీ కుంచించుకుపోతుంది. బహుళ జాతి కంపెనీలైన ఐ.ఎం.ఎఫ్.ఎల్. కంపెనీల లాభం కోసం, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కల్లు గీత వృత్తిని చావు దెబ్బ తీసింది. చీప్ లిక్కర్‌ని, నాటు సారాని, బెల్టు షాపులను ఈ ప్రభుత్వం అరికట్టడం లేదు. గీత కార్మికులకు చాలా అన్యాయం జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు ఏప్రిల్, 10, 2007 నాడు నల్గొండ జిల్లాలోని యాదగిరిగుట్టలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, గీత కార్మిక పారిశ్రామిక సహకార సంఘానికి ఇచ్చినటువంటి 15 కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేస్తామని చెప్పారు. దానికి సంబంధించి ఇంతవరకూ నిర్ణయం తీసుకోలేదు. గీత కార్మికులు చాలా ఆందోళన చెందుతున్నారు. బి.సి, ఎస్.సి, ఎస్.టి లకు చెందిన వారు ఎవరైతే ఒక లక్ష రూపాయల లోపు లోన్లు తీసుకున్నారో వాటిని మాఫీ చేస్తామని చెప్పారు. గీత కార్మికులకు కూడా, గీత కార్మిక పారిశ్రామిక సహకార కార్పోరేషన్ ద్వారా బి.సి కార్పోరేషన్‌కి ఇచ్చినటువంటి 15 కోట్ల రూపాయల రుణాలను, 80 లక్షల మంది పేద గీత కార్మికులను దృష్టిలో పెట్టుకొని వెంటనే మాఫీ చెయ్యాలని నేను కోరుతున్నాను. అదే విధంగా గీత వృత్తి చేసుకునేటువంటి యాభై సంవత్సరాలకు పైబడినటువంటి వృద్ధులకు వృద్ధాప్య పించన్లను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రంలో గీత కార్మిక ఆర్థిక సహకార సంక్షేమ సంఘాన్ని దృష్టిలో ఉంచుకొని, వెంటనే వంద కోట్ల రూపాయల నిధిని గీత కార్మికుల సంక్షేమం కోసం, వనాల సంరక్షణ కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చెయ్యవలసిందిగా కోరుతున్నాను. జీ.ఓ.యం.ఎస్. నెం. 767, 1228 లను రద్దు చెయ్యాలని కోరుతున్నాను. ఆ జీవోల ద్వారా గీత కార్మికులకు సంబంధించి 1440 దుకాణాలను మూసివేశారు. ఆ జీవోలను రద్దు చేసి గీత కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నాను. గీత కార్మికుల పై కక్ష కట్టినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోంది. గీత కార్మికలకు న్యాయం చెయ్యాలని, వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, అధ్యక్షా ......

MR. SPEAKER: Kindly bear with me. Immediately after Tea Break, we will have a Zero Hour. You will be given an opportunity.

The House is adjourned for tea.

(The House then adjourned at 12.06 Noon for Tea)
(THE HOUSE RE-ASSEMBLED AT 12-27PM AFTER TEA BREAK)
(HON'BLE THE DEPUTY SPEAKER IN THE CHAIR)

## జీరో అవర్

MADAM DEPUTY SPEAKER : Now, Zero Hour.

శ్రీ పి. రాజన్న దొర (సాలూరు): అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం రెవిన్యూ శాఖకు సంబంధించింది. భారతదేశంలో అటవీహక్కుల చట్టం 2006ను మొట్టమొదటగా మన రాష్ట్రమే అమలుచేస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. విజయనగరం జిల్లా సాలూరు నియోజకవర్గంలోని పాచిపెంట, సాలూరు మండలాల్లో సుమారు 50 గ్రామాల్లో గిరిజనులు నివసిస్తున్నారు. తరతరాలుగా వారు అటవీ భూములు సాగుచేసుకుంటున్నా కానీ వారికి ఆ భూములపై ఎటువంటి హక్కులు లేవు. వారు సాగుచేసుకుంటున్నట్లు రెవిన్యూ రికార్డులలో గానీ, అటవీశాఖ వద్దగానీ నమోదు కావడంలేదు. అందువలన ఎటువంటి రికార్డులు లేవు. గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములను సర్వే చేయించి, ఆ భూములపై గిరిజనులకు హక్కులను కల్పించాల్సిందిగా మీద్వారా రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధింత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.
మ.12.30

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ : అధ్యక్షా, ప్రతి రోజూ రాష్ట్ర ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యను నేను ప్రస్తావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలు ఉదయం నిద్ర లేచిన దగ్గరనుంచి పెరిగిన ధరలతో సతమతమవుతున్నారు. బియ్యం, పప్పుల ధరలతో బాటు నిత్యావసర వస్తువుల ధరలు గడచిన నాలుగు సంవత్సరాలుగా మూడు వందల శాతం పెరిగాయని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. పెరిగిన ధరలవలన సామాన్య ప్రజలు, మరీ ముఖ్యంగా పేదలు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలను నియంత్రించలేని పరిస్థితిలో ఉండడం చాలా దురదృష్టకర పరిణామం. ధరలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం మరీ దురదృష్టకరం. ఈరోజు ప్రధానంగా చెప్పాలంటే సాధారణ ఉద్యోగి తనకు వచ్చే జీతంలో 85 శాతం నిత్యావసర వస్తువులకు ఖర్చు పెట్టే పరిస్థితి ఉంది. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఉన్నారు. వారికి ఆర్థికపరమైన ఇబ్బందుల విషయంలో ఈ రోజు తినడానికి తిండి లేక కంటి నిండా నిద్ర లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ మీద కూడా ఈ ప్రభుత్వానికి కంట్రోలు లేదు. పౌర సరఫరా షాపులకు వెళ్లినప్పుడు పంచదార దొరకడం లేదు, కిరోసిన్ దొరకడం లేదు. నేరుగా ఆ పాయింటు నుంచే ఎవరైతే బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారో వారి దగ్గరకే ఈ ప్రభుత్వానికి సంబంధించిన కొంత మంది ఏజెంట్లే పంపించే దుర్మార్గమైన పరిస్థితిలో ఈ రోజు ప్రజా పంపిణీ వ్యవస్థ ఉంది.

రైతు బజార్లలో ఏడు రూపాయలకే చింతపండు దొరుకుతుందని మంత్రి గారు చెప్పడం జరిగింది. ఈరోజు రు.12/- నుంచి రు.15/- రూపాయల వరకు చింతపండు ధర ఉండడం అక్కడకి వెళితే రైతు బజార్లలో స్టాకు లేదని చెప్పడం ఇంత కంటే సాక్ష్యం ఏమి కావాలో ఈ ప్రభుత్వం ఒకసారి గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. డీజిల్ రేట్లు కానివ్వండి, పెట్రోల్ రేట్లు కానివ్వండి సుమారు 8 సార్లు పెరిగిన విషయాన్ని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా సామాన్య మానవుడు ఇల్లు కట్టుకోవాలంటే స్టీల్ కానివ్వండి, సిమెంటు కానివ్వండి, ఇసుక, మెటల్ కానివ్వండి 300 శాతం పెరిగి పోయింది. నేను ఈ ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసేదేమంటే 2003 సంవత్సరంలో బియ్యం ధరలు మార్కెట్‌లో కేజీ రు.12/- ఉంటే ఈ రోజు రు.25/- ఉంది. కందిపప్పు ఆ రోజు రు.25/- ఉంటే ఈరోజు రు.50/- ఉంది. మినపప్పు ఆరోజు రు.22/- ఉంటే ఈ రోజు

రు.55/- ఉంది. పెసరపప్పు ఆరోజు రు.24/- ఉంటే ఈరోజు రు.56/- ఉంది. శెనగపప్పు రు.22/- ఉంటే ఇప్పుడు రు.38/- ఉంది. చింతపండు ధర రు.20/- ఉంటే ఈరోజు రు.45/- అయింది. ఎండు మిర్చి రు.24/- ఉంటే ఈరోజు రు.70/- అయింది. ఉల్లిపాయల ధర రు.85/- ఉంది. వేరుశెనగ నూనె రు.45/- ఉంటే రు.90/-, పామోలిన్ నూనె రు.35/- ఉంటే ఇప్పుడు రు.72/-, చక్కెర ధర రు.13/- ఉంటే ఈరోజు రు.25/- ధర ఉంది. గ్యాసు ధర రు.265/- ఉంటే ఈరోజు రు.310/- ఉంది. పెట్రోలు ధర 2003లో రు.36/- ఉంటే ఈరోజు రు.56/-, డీజిల్ ధర రు.24/- ఉంటే ఈరోజు రు.38/- ఉంది. సిమెంటు కొందామంటే రు.100/- ఉంటే ఈరోజు రు.225/- అయింది. స్టీల్ ధర టన్నుకి రు.19000/- ఉంటే ఈరోజు రు.58000/- నుంచి రు.60000/- కి పెరిగింది. ఈ విధంగా దోచుకున్న పరిస్థితి ఉంటే ప్రభుత్వం బాధ్యత ఏమున్నది? ఈ ధరలను నియంత్రించవలసిన అవసరం ఉంది. నిద్ర లేవగానే మనకు టీ కావాలి, టిఫిన్‌కావాలి, మధ్యాహ్నం భోజనం కావాలి. ప్రతి రోజూ వస్తువులు ఉండే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందనే విషయాన్ని నేను ఈరోజు ఈ రాష్ట్రం దృష్టికి తీసుకువస్తున్నాను. దయచేసి ఇప్పటికైనా ధరలను నియంత్రించడానికి ప్రయత్నించాలి. ధరల పెరుగుదలపై ప్రజలు గగ్గోలు పెడుతున్న పరిస్థితి ఉంది. మేము బస్తీలలో గానీ, గ్రామాలలో తిరుగుతూ ఉంటే పేద ప్రజల ఇబ్బందులు తెలుస్తున్నాయి. ఎక్కడ చూసినా ధరలు పెరిగిపోయిన పరిస్థితి. వాళ్ల ఉద్యోగాలలో వారి ఆదాయం పెరగలేదు, ఏదన్నా వ్యాపారం చేస్తుంటే వారి ఆదాయం పెరగలేదు. అదే విధంగా నిరుద్యోగులు కూడా రకరకాల ఇబ్బందులకు గురవుతున్నారు. బ్లాక్ మార్కెట్‌ని కూడా అరికట్టలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. బ్లాక్ మార్కెట్ల విషయంలో గౌరవ శాసన సభ్యులు కూడా గోడౌన్లకెళ్లి కొంత మందిని పట్టించినా కూడా కేసులు పెట్టలేనటువంటి చేతగాని ప్రభుత్వం ఇది. ప్రజా పంపిణీ వ్యవస్థ ఈ విధంగా ఉంటే ముఖ్యమంత్రి గారు ఇందిరమ్మ రాజ్యం అంటారు. ఇంటింటికీ సౌభాగ్యం అంటారు. మీరొచ్చిన తరువాత ఈ రాష్ట్రానికి దౌర్భాగ్యం వచ్చింది. ఇంత కంటే హీనమైన పరిస్థితి ఎక్కడా లేదు. కాబట్టి పేద ప్రజలకు సరైన న్యాయం చేయాలంటే నిత్యావసర వస్తువుల విషయంలో ప్రభుత్వం కంట్రోల్ చేయవలసిన అవసరం ఉంది. వంద కోట్ల రూపాయల కార్పస్ ఫండు ఏర్పాటు చేసుకొని, గోడౌన్లలో మీరు మొదటే స్టాకు పెట్టుకొనే పరిస్థితి వస్తే ఇది కంట్రోలు చేయడానికి అవకాశం ఉంటుంది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఇది జీరో అవర్ కదా, చర్చ లాగా పెడుతున్నారు ఏమిటి?

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, జీరో అవర్ అయినప్పటికీ ఇది చాలా ప్రధానమైన అంశం. ఈ ప్రభుత్వానికి చెవులు వినబడడం లేదు. కళ్లు కనిపించడం లేదు. ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతున్నది. కాబట్టి చెప్పడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం. ఇది రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి సంబంధించినటువంటిది. కాబట్టి నేను ఇక్కడ ఉన్న గౌరవ మంత్రులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉన్నది ఆరు నెలల కాలమే. ఆరు నెలల తరువాత మీరు ఎక్కడకి పోతారో తెలిసే పరిస్థితి లేదు. దయచేసి ఇప్పటికైనా ఈ మంచి పని చేశామన్న పేరన్నా తెచ్చుకోవాలని నేను ఈ ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి : గౌరవ శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : గుమ్మడి నరసయ్య గారూ...

శ్రీ ఎం.ఎ.గఫూర్ : జీరో అవర్‌కి పద్ధతి ఉంటుంది మేడమ్.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అటువంటివన్నీ మనం కూడా ఆచరించాలండి. పద్ధతి మీరు చెబితేనే మేము అవలంబించాలంటారా? పద్ధతులు మాట్లాడేవాళ్లకు చెప్పండి.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : మా పార్టీ తరపున మేము నోట్ ఇచ్చాము మేడమ్.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : జీర్ అవర్‌లో ఫ్లోర్ లీడర్స్‌కి వరుసగా ఇచ్చేది కాదు. మెంబర్లు ఎవరి పేరిస్తారో వారి పేర్లు పిలుస్తాను. మిమ్మల్ని కూడా పిలుస్తాను. వెనుక బెంచీల వాళ్లకు అవకాశం ఇవ్వవద్దంటారా? మీకు అవకాశం ఇవ్వనప్పుడు మీరడగాలి. మీ పేరు పిలుస్తాను, మీరు వెయిట్ చెయ్యండి. దయచేసి సహకరించండి. వెనుక బెంచీల సభ్యులు కూడా పేర్లు ఇచ్చారు. జీరో అవర్‌లో ఆర్డరులో పిలవాలని లేదు. పేర్లు ఇచ్చిన వరుసలో వారి పేర్లు పిలుస్తాము. నరసయ్య గారూ మాట్లాడండి.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు) : మేడమ్, మా నియోజక వర్గం ఇల్లెందులో 2005, 2006 లో కురిసిన వర్షాలకు చెరువులకు, రోడ్లకు గండ్లు పడ్డాయి. మొన్న ఆగస్టు నెలలో కురిసిన వర్షాలకు అవి ఇంకా పెద్దవయినాయి. వాటిల్లో కొన్నిటికి నిధులు మంజూరయ్యాయి, కొన్నింటికి నిధులు మంజూరు కాలేదు. నిధులు మంజూరయిన పనులకు ఇప్పటి వరకూ 5 నుండి 10 సార్లు టెండర్లు పిలిచారు. టెండర్లకు ఎవరూ రావడం లేదనేసమాధానం చెబుతున్నారు. మన గవర్నమెంటు జీఓ నెం.95 ప్రకారం రెండు సార్లు టెండర్లకు పిలిచినప్పుడు ఎవరూ రాకపోతే మూడవసారి ఎవరికన్నా నామినేషన్ మీద ఇచ్చి, పని చేయించాలని ఉంది. కానీ ఆ డబ్బులను కాన్సిల్ చేయడానికి, పనులను రద్దు చేయడానికి చూస్తున్నారు తప్ప పనులు చేయించాలనే ఆలోచన ఇప్పటి దాకా చేయలేదు. 2005 నుంచి మొదలుకొని ఆ పనులు అలాగే పెండింగులో ఉన్నాయి. అందుకనే మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే మంజూరు కాని పనులకు నిధులు మంజూరు చేయమని, నిధులు మంజూరు అయిన పనులకు సత్వరమే నామినేషన్ మీద పనులను చేపట్టే చర్యలు చేపట్టమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. మంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాను.

మ. 12.40

SMT. CHRISTINE LAZARUS : Madam Deputy Speaker, with a heavy heart I need to bring to your notice and through you to the Government that BHEL, Ramachandrapuram, a public enterprise has prepared guidelines for common code of worship. That has interfered with the church itself. Madam, this interference was in the rights of administration of minorities especially the Christian community. The church door was closed, locked and sealed. The community is really agitated and their feelings are wounded. Mdam, while the other places of worship were constructed by the BHEL, this christian community spent nearly a crore of rupees and constructed thier own church. Now the BHEL management want to take it over. Madam, this I belive is not right the society over there is running for 26 years and Madam there are ugly scenes happenning every sunday in Ithe Church. Women are also beng pulled and their sarees are also being pulled and they are harassed. It is really a sad situation . I appeal to the

Government to please see that something is being done about this. This is affecting the community very much in that area and they are very deeply wounded madam. Thank you very much madam.

శ్రీమతి పి. సబితా రెడ్డి ః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు చెప్పిన విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

SRI. DARA SAMBAIAH (Santhanuthalapadu): Madam Speaker, this is about implementation of quota SC/ST autrocities Act in the State. మేడమ్ ఈ చట్టాలను ఎంతో పవిత్రమైన ఆశయంతో ప్రభుత్వం తీసుకువచ్చినప్పటికీ, ఇక్కడ ఈ చట్టాన్ని అమలుచేయడంలో చాలా లోపాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో సామాజిక న్యాయం కోసం, లేక కూలీ రేట్లను పెంచమని అడిగినప్పుడు, చిన్న, చిన్న విషయాల్లో కూడా ఈ ఎస్సీ, ఎస్టీ అమాయకులను, అవిద్యావరుల్ని, వీళ్లందరినీ కూడా భయంకరంగా సామాజిక న్యాయమనే దృక్పధాన్ని కూడా మర్చిపోయి, తిట్టడం, కొట్టడం, బాధించడం, వేధించడం జరుగుతూ వుంటుంది. అలాంటి సందర్భాల్లో, ఈ యాక్టు అమలుచేయవలసిన యంత్రాంగం కొన్ని, కొన్ని సందర్భాలలో చిత్త శుద్ధితో అమలుచేయడం లేదు. ముఖ్యంగా ఈ చట్టం అమలు విషయంలో లోపాలు మా దృష్టికి వచ్చినవి. ఒకటేమంటే, ఈ నేరం జరిగిన వెంటనే, immediately after the occurrence of the crime, the District Magistrate i.e., the District Collector and the District S.P., have to visit the place of offence and console the victims and provide them necessary assistance for taking them to hospital, SHO, Court, etc. But, neither the S.P., nor any Collector is visiting the scene of offence within 24 hours of occurrence of the crime. This is one lapse that is noticed in these case. The 2nd is, these casese are beng entrusted to the DSP for investigation. The Investigating agency has to investigate and file chargesheet within 30 days. ఇక్కడ 30 రోజుల్లో ఛార్జ్‌షీట్ ఫైల్ చేయవలసి వుంటే, కొన్ని రోజులు, నెలల పర్యంతం ఛార్జ్‌షీట్ ఫైల్ చేయకపోవడం వల్ల, న్యాయం జరగడం లేదు. ఇంకొకటేమంటే, ఈ చట్టం ప్రకారం, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అని ఏర్పాటు చేసారు. ప్రతి నెలా ఈ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమీక్షా, సమావేశాలు చేసి, ఈ యాక్టులో వున్నటువంటి రూల్స్, నియమనిబంధనలను, తూ.చ. తప్పకుండా యంత్రాంగం అమలుచేయాలని, పాటించాలని చెప్పడం జరుగుతుంది. కానీ సమావేశాలు సరిగ్గా జరగడం లేదు, ఇంకా కొన్ని సందర్భాలలో కొంతమంది స్వార్థపరులు ఈ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇవన్నీ కూడా నివారించవలసిన అవసరం వుంది. సమయానుకూలంగా యాక్టులో ఎంతైతే మనకు సమాచారమిచ్చారో ఆ విధంగా 24 గంటల్లోపు మేజిస్ట్రేట్ సంఘటనా స్థలికి వెళ్లాలి. ముప్ఫై రోజుల్లోపు ఇన్వెస్టిగేషన్ పూర్తవ్వాలి, ఛార్జ్‌షీట్ ఫైల్ చేయాలి, ప్రతి నెలా ఈ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మీటింగ్‌లు జరగాలి, ఈ యాక్టును మిస్‌యూజ్ కాకుండా చూడాలి మొదలైన విషయాలన్నీ కూడా యంత్రాంగం గుర్తుంచుకుని, డిజీపీ లెవల్‌లో, హోం మినిస్టరు లెవల్‌లో ఈ సమీక్షలు జరిపి, ఎక్కడెక్కడైతే మిస్ యూజ్ జరిగిందో ఆ ఉదాంతాలను కూడా తీసుకువచ్చి, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లలో ఏమన్నా లోపాలుంటే ల్యాప్సెస్ వుంటే, అటువంటి వాళ్లను కూడా ఛార్జ్‌షీట్ చేసి, ఈ యాక్టుని ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేయాలని, మీ ద్వారా హోం మంత్రిని కోరుతున్నాను.

శ్రీ ఎం. హనుమంతరావు ః మేడమ్, గౌరవ సభ్యులు శ్రీ దారా సాంబయ్య గారు ప్రస్తావించిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది, హోం మినిస్టరు ద్వారా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం.ఏ. గఫూర్ ః మేడమ్ స్పీకర్ మీకు ధన్యవాదాలు. ఇది గౌరవ పెద్దలు ఎండోమెంట్స్ మినిస్టర్ గారికి సంబంధించింది. వారు ఇక్కడే వున్నారు. తుంగభద్ర నదికి, 2008 డిసెంబరులో పుష్కరాలు రానున్నాయి. పుష్కరాలు ప్రజల యొక్క నమ్మకం, లక్షలాది మంది జనం వస్తారు. ప్రధానంగా తుంగభద్రా నది పొడవునా వుండేటువంటి, మంత్రాలయం, కర్నూలు, ఆలంపూర్, సంగమేశ్వరం మొదలైన వాటిని ప్రజలు సందర్శిస్తారు. ఒక్కసారిగా జనమంతా వస్తారు కాబట్టి, వారికి తగిన ఏర్పాట్లు చేయడం ప్రభుత్వం యొక్క విధి. ఆ రకంగా జిల్లా కలెక్టరు గారు కర్నూలులో అనేక సమావేశాలు జరిపారు. సమావేశాలు జరిపి, ఈ పుష్కర రద్దీని తట్టుకోవడానికి మనం ఏయే పనులు చేయాలి, ప్రజలకు సౌకర్యాలు ఎట్లా కల్పించాలనే వివరాలను రూపొందించారు. అన్ని శాఖలు కలిసి ఎస్టిమేట్స్ రూపొందించాయి. గవర్నమెంట్‌కు ప్రతిపాదనలు పంపి రెండు, మూడు మాసాలైపోయింది గాని ప్రభుత్వం నుంచి స్పందన లేదు. జిల్లా మంత్రి గాని, జిల్లా ఇంచార్జ్ మంత్రి గాని దఫదఫాలుగా సమావేశాలు జరిపారు. మేడమ్, సమావేశాలు జరపడంలో మాత్రం ఈ ప్రభుత్వం ముందుంటుంది గాని, ఆచరణలో మాత్రం ఆ పథకాలు రూపొందించి, అమలుచేయడంలో మాత్రం నిధులు లేవని చెబుతున్నారు. మీరు కర్నూలులో ఏ శాఖకైనా వెళ్లండి, ఒక స్నానఘట్టం కట్టాలన్నా, ఒక చోట మెట్లు నిర్మించాలన్నా, టాయ్‌లెట్స్ గాని, పారిశుద్యానికి సంబంధించి గాని, పోలీసు వాళ్లకు ఆ సదుపాయాలకు సంబంధించి గాని, ఏ డిపార్టుమెంట్‌కు వెళ్లినా, సాంస్కృతిక వ్యవహారాలకు సంబంధించిన విషయాలు గాని, వీటన్నింటికి ప్రణాళికలు చాలా చక్కగా వున్నాయి గాని, ఒక్క పైసా నిధులు లేనందువల్ల ప్రతి డిపార్టుమెంట్ కూడా చేతులెత్తేసిన పరిస్థితి వుంది. ఒక శాసనసభ్యుడిగా నేను , గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చి, అయ్యా, కృష్ణా, గోదావరి నదులకు పుష్కరాలు వస్తాయి, పుష్కరాలకు సంబంధించి ఒక సంవత్సరం ముందునుంచే ఆ నగరాల అలంకరణకు గాని, ఆ నది పొడవున వున్న స్నానఘట్టాలకు గాని, అన్ని ఏర్పాట్లకు, ఒక సంవత్సరం ముందునుంచే ప్రణాళికలు రూపొందిస్తారు. మరి రాయలసీమలో వుండే ఏకైక పెద్ద నది ఈ తుంగభద్ర నది. దానికి సంబంధించి మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలకు పుష్కరాలు వస్తున్నాయి. మరి, ఈ రెండు జిల్లాల్లో ఈ కార్యక్రమాలను చేపట్టడానికి ప్రభుత్వంవైపు నుంచి స్పందన లేకపోవడం , మరి వెనుకబడ్డ జిల్లాలా ఈ నిర్లక్ష్యం? వెనుకబడిన జిల్లాలలోని ప్రజలం రెండవ తరగతి పౌరులమా?, మాకు అర్థం కావడం లేదు. కావున, నేను కోరేదేమంటే, ఇప్పుడు ఈ సమావేశాలు కాదు, మా కర్నూలు జిల్లాకు సుమారు రు. 100 కోట్లన్నా రిలీజ్ చెయ్యకపోతే, ఈ పుష్కరాలు మాత్రం చాలా అధ్వాన్నంగా వుంటాయి, ప్రభుత్వానికి చెడ్డ పేరొస్తుంది. మరి ప్రభుత్వం కర్నూలు జిల్లాలోని, తుంగభద్ర పుష్కరాలను గుర్తించిందా? లేదా? గుర్తిస్తే, ఈ పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లకు గాను వివిధ శాఖల యొక్క డిమాండ్ల మీద ప్రభుత్వం ఏమనుకుంటుంది? తక్షణం ఒక వంద కోట్ల రూపాయలు ....

(అంతరాయం)

ఈ పుష్కరాల కోసం కర్నూలు జిల్లాకు రు. 100 కోట్లు విడుదలచేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకర్ రావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్లు, సమావేశాలు కాదు, వారు కోరినట్లుగా సుమారు రు. 75 కోట్లకు ప్రతిపాదనలు వచ్చాయి. రేపు ఉ. 11 గంటలకు ముఖ్యమంత్రి గారి దగ్గర మీటింగ్ వుంది, తప్పకుండా పరిశీలిస్తాం, తగిన చర్యలు తీసుకుంటాము.

(సార్ డబ్బులివ్వాలి అని సీపీఎం గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఏ. గఫూర్ గారు అన్నారు )

డబ్బులు వచ్చేవే. రు. 75 కోట్లకు ప్రతిపాదనలు వచ్చాయనే చెబుతున్నాం, తప్పకుండా ఇస్తాం, ఇవ్వనటువంటి సందర్భం ఎప్పుడూ లేదు, ఈసారి కూడా ఇస్తాం.

శ్రీ టి. లక్ష్మీనాయుడు (తెర్లాం)ః మేడమ్ స్పీకర్, విజయనగరం జిల్లా తెర్లాం మండలంలో కుమ్మరిపేట అని ఒక చిన్న కుగ్రామం వుంది. ఆ గ్రామంలో సుమారు 450 మంది నివసిస్తున్నారు. కానీ, ఆ గ్రామం పక్కనే ఒక చిన్న గడ్డ ప్రవహిస్తున్నది. పక్క గ్రామం సహాయంతో, వారందరూ కూడా భూములిస్తే, ఆ గడ్డ వరకూ రోడ్డు ఫార్మేషన్ జరిగింది. అయితే ఆ గడ్డ వుండటం వల్ల, ఎక్కువగా వర్షా కాలంలో వర్షపునీరు ప్రవహించడం వల్ల, ఆ ఊరికి ఎవరూ కూడా చేరలేని పరిస్థితి వుంది. మెడికల్ ఎమర్జెన్సీలో ఆంబులెన్స్ వెళ్ళే పరిస్థితి లేదు. ఫైర్ యాక్సిడెంట్ల సమయంలో ఫైర్ ఇంజిన్ వెళ్ళే పరిస్థితి లేదు. రోడ్డు అక్కడ వరకు ఫార్మేషన్ అయ్యింది కాబట్టి, ఆ గడ్డ నుంచి, ఆ ఊరికి చిన్న బ్రిడ్జి గాని, లేకపోతే ఒక కాజ్‌వే గాని ప్రభుత్వం మంజూరు చేసి కడితే, ఆ గ్రామస్తులందరికీ మిగతా ప్రపంచంతో సంబంధాలు ఏర్పడతాయని, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా రెడ్డి ః గౌరవ శాసన సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాము.

మ. 12.50

శ్రీ ఎస్. రామలింగారెడ్డి(దొమ్మాట): మేడమ్, డెప్యూటీ స్పీకర్, ఇది దొమ్మాట నియోజకవర్గంలో 3 లక్షల ప్రజల బ్రతుకు తెరువుకు సంబంధించిన అంశం. ముఖ్యంగా దొమ్మాట అంటేనే రాష్ట్రంలో రైతుల ఆకలి చావులు, ఆత్మహత్యలకు కేంద్రంగా ప్రథమ స్థానంలో వున్న నియోజక వర్గం. ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న రైతులకు ప్రకటించిన కాంపెన్‌సేషన్స్ లో కూడా మొట్టమొదటి కాంపెన్‌సేషన్ దొమ్మాట నియోజక వర్గానికే వచ్చింది. అంటే అక్కడ ప్రభావం ఎట్లా వున్నదో మీరే అర్థం చేసుకోవాలి. ఇంత పేద ప్రాంతానికి గతంలో దేవాదుల నుండి ఈ ప్రాంతానికి నీరు ఇస్తామన్నారు. అది ఒట్టి మాటలే అయ్యాయి. ఈ సారి చేవెళ్ళ-ప్రాణహిత ప్రాజెక్ట్ నుండి లక్ష ఎకరాలకు నీరు ఇస్తామన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన ఎంఎల్ఏ దొమ్మాట నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందువలన మరల రీ-సర్వే పేరుతో ఆయకట్టును తగ్గించి ఈ ఆయకట్టును వేరే ప్రాంతానికి మార్చడానికి ప్రభుత్వం కుట్ర చేస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఇప్పటికే, ఈ నియోజక వర్గంలో ఐదు మండలాలు వుంటే నాలుగు మండలాలను చేవెళ్ళ ప్రాజెక్ట్‌లో కవర్ చేసి ఒక మండలాన్ని డిలీట్ చేశారు. ఆ మండలాన్ని కూడా దీనిలో కలపాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఏదైతే 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇస్తామన్నారో, దానిలో ఒక్క సెంటిమీటరు ఆయకట్టును తగ్గించినా ఆత్మహత్య చేసుకున్న రైతుల తరపున నేనే స్వయంగా ఒక మానవ బాంబుగా మారి భారీ నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారి ఎదుటనే డైరక్ట్‌గా ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధంగా వున్నాను. దొమ్మాట నియోజక వర్గాన్ని ఏ మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని మీ ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎం. హనుమంతరావు: మానవ బాంబుగా వర్ణించడం కరెక్ట్ కాదు. తప్పని సరిగా ఈ విషయాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి తగు చర్య తీసుకోవడం జరుగుతొంది.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్(అమరచింత): ముఖ్యమంత్రి డా. రాజశేఖర్ రెడ్డి గారు అధికారం చేపట్టిన తరువాత రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి వాళ్ళ జీవితాల్లో వెలుగు నింపారు. మా అమరచింత నియోజక

వర్గంలో అమరచింత, ఆత్మకూరు రెండు చోట్ల కూడా జనాభా చాలా ఎక్కువగానే వున్నారు. అయితే, మాకు గద్వాల్ మరియు మహ బూబ్‌నగరులోని రెండు సబ్‌స్టేషన్ల నుండి కరెంట్ వస్తోంది. కాని, ఇక్కడ జరుగుతుందేమిటంటే గద్వాల్ నుండి కాని మహబూబ్‌నగర్ నుండి లోడ్ రిలీజ్ కావాలంటే అమరచింతలో కట్ చేస్తున్నారు. డొమెస్టిక్ పర్పస్‌లో కూడా కరెంట్ సరిగ్గా రావడం లేదు. కనీసం రోజుకు ఐదారు గంటలు కూడా విద్యుత్ రావడం లేదు. ఇప్పుడు ముస్లిమ్స్ అందరికి ఉపవాస దీక్షా సమయం కాబట్టి విద్యుత్ లేక మంచినీటి సరఫరా లేక చాలా ఇబ్బంది పడుతున్నారు కాబట్టిఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. హెడ్ క్వార్టరైన ఆత్మకూరు, అమరచింతలో కూడా విద్యుత్ సప్లయ్ సరిగ్గా జరిగేటట్లు చూడవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: గౌరవ సభ్యురాలు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి విషయం తెలియచేస్తాను.

శ్రీ కె. సత్యనారాయణ(తాడేపల్లిగూడెం): అధ్యక్షా, ఈ మధ్య కురిసిన వర్షాల మూలంగా కొల్లేరు ప్రాంతానికి సంబంధించిన ఆయకట్టు, ఎర్ర కాల్వ కింద వున్న ఆయకట్టు, అలాగే బోడపాడు డ్రైన్‌కు సంబంధించి వున్న ఆయకట్టు అంతా పూర్తిగా మునిగిపోవడం జరిగింది. దీనికి సంబంధించిన ఎన్యుమరేషన్‌లో ఎన్ని వేల ఎకరాలు మునిగి పోయిందనే లెక్కలు అధికారులు తేల్చారు. ఎకరానికి రూ.1800 లు ఇన్‌పుట్ సబ్సిడి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా , ఆ ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేటప్పటికి రెండున్నర ఎకరాలకు మించి వున్న రైతులకు ఇచ్చే పరిస్థితి కనబడడం లేదు. ఎందుకంటే, పోయిన మార్చి, ఏప్రిల్ నెలల్లో వర్షాలు కురిసి పంటలు దెబ్బతిన్నప్పుడు ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ రెండున్నర ఎకరాల లోపు వున్న రైతాంగానికి మాత్రమే ఇచ్చారు తప్ప మూడు, నాలుగు ఎకరాలు వున్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వడానికి అక్కడున్న అధికారులు లెక్కలు చూపడం లేదు. ముఖ్యంగా కోల్లేరు , ఎర్ర కాల్వ ప్రాంత రైతులు రెండు పంటలు కూడా వరద ముంపుకు గురై ఆర్థికంగా నష్టపోతున్నారు. అక్కడ వున్న కుటుంబాలన్నీ వ్యవసాయం మీద వచ్చే ఫలసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. ఈ పరిస్థితుల్లో వాళ్ళకు నాలుగైదు ఎకరాలు వుందని ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకపోతే అక్కడున్న రైతాంగం రోడ్డున పడే పరిస్థితి వుంది. గతంలో ఐదు ఎకరాల వరకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే పరిస్థితి వుండేది. ఈ మధ్య కాలంలో రెండున్నర ఎకరాలకు కుదించడం మూలానా వేలాది కుటుంబాలు నష్టపోతున్నాయి. మా ప్రాంతంలో నూటికి 75 శాతం కౌలుదారులే వ్యవసాయం చేసే పరిస్థితులున్నాయి. అటువంటి కౌలుదార్లకు సెల్ఫ్ డిక్లరేషన్ మీద ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చినట్లయిచే వారికి న్యాయం చేసినట్లవుతోంది కాబట్టి మంత్రి గారు దీని మీద తగిన ఆదేశాలు ఇచ్చి అటు కౌలుదారుని, ఇటు ఐదు ఎకరాల లోపు వున్న రైతులందరికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే విధంగా చేయమని కోరుతున్నాను. వచ్చే రబీ నాటికి ఎవ్వరైతే రైతులు పంట నష్టపోయారో వారికి విత్తనాలు, ఎరువులు సబ్సిడీ మీద సరఫరా చేసే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖామాత్యులు చేపట్టి వారికి న్యాయం చేయవలసిందిగా కూడా మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: మేడమ్ డెప్యూటీ స్పీకర్, సత్యనారాయణ గారు చెప్పిన విషయం జీరో అవర్‌లో ప్రస్తావన చేశారు కనుక నేను అన్సర్ చెప్పడానికి అవకాశం వుండదు. మీరు, ఎలాగైనా ఫ్లడ్స్ మీద ,రీసెంట్‌గా వచ్చినటువంటి calamities మీద సమాధానం చెప్పడానికి ఎలౌ చేస్తామన్నారు కాబట్టి గౌ. సభ్యుడు చెప్పిన అంశాలకు ఆ సందర్భంలో పూర్తి వివరాలు ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ బి. జనార్ధన్ గౌడ్(ఎల్లారెడ్డి): మేడమ్ డిప్యూటీ స్పీకర్, 1966 వ సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా నాగారెడ్డిపేట మండలంలో మూడు జిల్లాలకు సంబంధించి 802 ఎకరాల విస్తీర్ణంలో విత్తనాభివృద్ధి క్షేత్రాన్ని స్థాపించడం జరిగింది. ఆ రోజుల్లో హార్టికల్చర్‌కు 45 ఎకరాలు, సోషల్ ఫారెస్ట్‌కు ఐదు ఎకరాలు ఇవ్వడం జరిగింది. 112 ఎకరాల్లో వరిని పండించి విత్తనాలను అభివృద్ధి చేసే విధంగా వుండేది. మరియు డ్రై క్రాప్‌లకు సంబంధించి డెవలప్ చేయడానికి 57 ఎకరాలు కేటాయించారు. అప్పటి పరిస్థితుల్లో అక్కడ 22 పోస్టులు వుండేవి. ఇప్పుడు నాలుగు పోస్టులు మాత్రమే వున్నాయి. 18 పోస్టులు వేకెన్సీ వున్నాయి. పోచారం ప్రాజెక్ట్‌నుండి 30 హార్స్ పవర్‌తో రెండు పంపులతో అప్పుడు సేద్యం చేసే పరిస్థితి వుండేది. 10 సంవత్సరాల నుండి అక్కడ విస్తీర్ణం తగ్గిపోయింది. తగినంత స్టాఫ్ లేక అక్కడ విత్తనాన్ని పండించడం లేదు. ఇది మూడు జిల్లాలకు సంబంధించిన విషయం. ఈ 802 ఎకరాల్లో తగిన సెక్యూరిటీ లేక 200 వందల ఎకరాలు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించడం జరిగింది. ఇప్పుడు దానిలో ఒక అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్, ఒక వాటర్ మాన్, ఇద్దరు హెల్పర్లు మొత్తం నలుగురు సిబ్బంది మాత్రమే వున్నారు. సెక్యూరిటీ లేక అక్కడ విత్తనాన్ని అభివృద్ధి చేయడం కాని, వ్యవసాయం చేయడం కాని లేదు. ఐదు సంవత్సరాల క్రితం అక్కడ రెండు కోట్ల రూపాయలతో తెలంగాణ ఏరియాకు సంబంధించి రీసెర్చ్ ట్రైనింగ్ సెంటర్‌ను పెట్టడం జరిగిందని మీ ద్వారా మంత్రి గారి దృ ష్టికి తీసుకువస్తున్నాను. కాని ఆ రీసెర్చ్ సెంటర్ కూడా ఇప్పుడు పని చేయడం లేదు. దానిని చూడడానికి తగిన సిబ్బంది లేనట్లయితే, వున్నటువంటి భూమిని ప్రైవేట్ వాళ్ళు కబ్జా చేయడం జరుగుతోంది కాబట్టి దీనిని రక్షించి మూడు జిల్లాలకు కావలసిన విత్తనాలను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి: గౌరవ శాసన సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్ళి తగు చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.
మ.1.00

శ్రీ పి. విష్ణువర్ధన్ రెడ్డి(ఖైరతాబాద్): అధ్యక్షా, పంజాగుట్టలో వున్న ఉర్దూ మిడియం స్కూల్ చాలా పాత స్కూల్ ఈ యొక్క స్కూల్‌ను ఎవరో ప్రైవేట్ బిల్డర్ రాత్రికి రాత్రే demolish చేయడం జరిగింది. Without police protection అర్ధ రాత్రి వచ్చి demolition చేసారు. అకడమిక్ ఇయర్ ప్రారంభము అయినప్పుడు అక్కడికి విద్యార్థులు, టీచర్స్ ప్రొద్దున వస్తే అక్కడ స్కూల్ లేదు. Demolition అయిపోయింది. కోర్టు తీర్పు వాళ్లకు అనుకూలంగా వచ్చిందంటా, కాబట్టి demolition చేసారని చెప్పుతున్నారు. ఇందులో ఇంకొక్కటి గమ్మత్తు అయిన విషయం ఏమంటే జిల్లా విద్యాధికారి జూన్, 5 సాయంత్రం 4 గంటలకు నోటీసు ఇచ్చారు. మరుసటి రోజు 2 గంటల వరకు జూన్, 6న వారికి హాండోవర్ చేయ్యమని, అంత తొందరగా అవసరం ఏమి వచ్చింది? మినిమమ్ 15 రోజులు అయినా ఇస్తే, ఆ ఉర్దూ మీడియం స్కూల్ విద్యార్థులకు వేరే స్కూల్‌లో అయిన అకామడేషన్ చేయడానికైనా అవకాశం వచ్చి వుండేది. ఎక్కడ ఆ విద్యార్థులకు అకామడేషన్ చేయనందుకు ఆ విద్యార్థులు అంతా ఎటూ కాకుండా అయిపోయినారు. అది కాకుండా ఇంకొక్క విషయం ఏమిటంటే 349/A స్కూల్ హౌజ్ నెంబర్, నోటీస్ వచ్చిందేమిటంటే 352/1 దానికి వచ్చింది. అక్కడ Loft show room అని ఒక బట్టల షాపు వుంది. దానికి ఈ నోటీస్ వస్తే, స్కూల్ demolition చేసారు. అక్చువల్‌గా చూస్తే అది ఒక ట్రస్టు ల్యాండ్. ఆ ట్రస్టు ల్యాండ్‌ను ఎట్లా ప్రైవేట్ వాళ్లు రెగ్యులరైజేషన్ చేస్తారు? దానికి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లేదు. నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ వుంటేనే రెగ్యులరైజేషన్ చేసుకోవచ్చు. నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లేదు. కాని, రెగ్యులరైజేషన్ చేసుకున్నారంటే ఎట్లా? మరల తర్వాత ECలో చూస్తే మాత్రం ట్రస్టు

ల్యాండ్ అని వుంది. Mirza Karim Baig అని అతని పేరు మీద ఇది వుంది. నేను కోరేదేమిటంటే స్వయంగా నేను, స్థానికులతో పోలీసు స్టేషన్‌కు వెళ్లి అక్కడ కంప్లైంట్ ఇచ్చాం. ఇంత వరకు వాళ్ల మీద ఏమి యాక్షన్ తీసుకోలేదు. అధికారులు ఏమి యాక్షన్ తీసుకోలేదు. జిల్లా విద్యాధికారికి ఫోన్ చేస్తే, ఫోన్ ఎత్తడం లేదు. అక్కడ వున్న A.C.P. and C.I., గారు రోజు వాళ్లను ఆ బిల్డర్ వస్తున్నాడు, ఏదో ఒకటి మాట్లాడండి అని వాళ్లను పిలిపించడం జరుగుతున్నది. సిటీ సెంటర్‌లో, పంజాగుట్టలో ముఖ్యమంత్రి గారు ఉన్న ఏరియాలోని చిన్న పోలీసు స్టేషన్‌నే ఇట్లా వున్నదంటే, ఊరుల్లో వున్న పోలీసు స్టేషన్స్ ఎట్లా వుంటాయో నాకు తెలువదు. కాబట్టి నేను ఎడ్యుకేషన్ మినిస్టర్ గారిని కోరుతున్నాను. అక్కడ వెంటనే స్కూల్ నిర్మాణం చేపట్టాలి. ఆ పేద విద్యార్థులకు న్యాయం చేయాలి. ఇంతకు ముందు కూడా పడవ స్కూల్ అని అక్కడ వుండే రోడ్డు వైడెనింగ్‌లో పోయింది. దాన్ని కూడా చూస్తామని చెబుతున్నారు. వేరే దగ్గర అకామడేషన్ చేస్తామని అన్నారు. అది కూడా చేయలేదు. ఎర్రమంజిల్ స్కూల్ అని నిమ్స్‌కు ప్రక్కన వుంది. ఆ నిమ్స్ వాళ్లు లీజ్‌కు ఆ గవర్నమెంట్ స్కూల్‌కు ఇచ్చారంటా. గవర్నమెంట్‌కు ఇచ్చినప్పుడు ఆ ఎర్రమంజిల్ స్కూల్‌ను తీసుకున్నారు. ఇంత వరకు ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు ఆ స్కూల్‌కు ల్యాండ్ చూపించలేదు. స్వయంగా నేను కూడా అక్కడికి వెళ్లాను. నిమ్స్ వాళ్లు కన్‌స్ట్రక్షన్స్ కడుతున్నారు, బిల్డింగులు కడుతున్నారు. మిగతా ఆసుపత్రికి సంబంధించినవి అన్నీ కడుతున్నారు. రోజు పిల్లలు ఇంటర్‌వెల్‌లో ఆటలు ఆడుతున్నప్పుడు తలలకు దెబ్బలు తగడం, సీకులు కుచ్చుకొనడం జరుగుతోంది. కాబట్టి నేను మంత్రి గారిని కోరేదేమిటంటే తొందరుగా ఈ స్కూళ్లలను మీరు అక్రమముగా కూలగొట్టిన వాళ్ల మీద చర్యలు తీసుకోవాలి. వెంటనే అక్కడ స్కూల్ నిర్మాణం చేపట్టాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎం. హనుమంత రావుః సభ్యులు విష్ణువర్థన్ రెడ్డి గారు, రెండు, మూడు విషయాలు చెప్పారు. ఉర్దూ స్కూల్‌కు సంబంధించినది వివరంగా నాకు వ్రాత పూర్వకంగా ఇచ్చినట్లైతే, ఆ జిల్లా విద్యాధికారిని, వారిని పిలిపించి వెంటనే వాళ్ల మీద చర్య తీసుకునే ఏర్పాటు చేస్తాను.

శ్రీమతి ఏ. శ్రీదేవి(ఆసిఫాబాద్)ః అధ్యక్షా, కైరిగూడ, డొర్లి, బిపిఏ ఎక్స్‌టెన్షన్ II OC ల కోల్‌ను గురించి శాంతిఖని సి.యస్.పి.,కి కోల్ లింకేజీ గురించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము అధ్యక్షా, సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి డివిజన్‌లోని శాంతిఖని సి.యస్.పి.,కి ఉజ్వల భవిష్యత్తు ఉంది. శాంతిఖని మైన్‌ను మెగా ప్రాజెక్టుగా అభివృద్ధి చేయడానికి, మరియు శాంతిఖని గనిలో ఉన్న అపారమైన బొగ్గు నిక్షేపాలను వెలికి తీయడానికి నాలుగు వందల కోట్ల రూపాయలను ప్రభుత్వం వెచ్చించిది. కొద్ది రోజులలోనే సింగరేణి సంస్థలోనే అతి పెద్ద గనిగా రూపాంతరం చెందుతున్న శాంతిఖని గనికి ఆనుకొని వున్న శాంతిఖని సి.యస్.పి.,ని కావాలని, సింగరేణి అధికారులు అనాలోచితంగా మూసివేత నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి చాలా చింతిస్తున్నాం. సింగరేణి అధికారులు ఏ మాత్రం కూడా సి.యస్.పి.,ని గతంలో మాదిరిగా నడిపించకుండా, ఒక రోజుకు నాలుగు లారీల కోల్‌ను మాత్రమే సరఫరా చేస్తూ, మరి సి.యస్.పి.,లో కార్మికులకు పని కల్పించకుండా, ఏమి చేయలేని నిస్సహాయత స్థితిలో కార్మికులను ఉంచడం జరుగుతుంది. మరి గతంలో ఒక రోజుకు 170 నుంచి 200 లారీల బొగ్గు సరఫరా అయ్యేది. మరి సి.యస్.పి., కార్మికులు ఒక రోజుకు (ఒక రేకు) రైల్వే వ్యాగన్లు లోడ్ చేసి, కోల్‌ట్రాన్స్‌పోర్టు చేసే వారు. మరియు బెల్లంపల్లి డివిజన్‌లోని కైరిగూడ, డొర్లి బిపిఏ ఎక్స్‌టెన్షన్ II OC ల నుండి రోజుకు 320 లారీల కోల్‌ను బెల్లంపల్లి సి.యస్.పి., కంటే 20 కిలో మీటర్ల దూరంలో వున్నటువంటి R.K.1 C.S.P., S.R.P C.S.P.లకు కోల్ ట్రాన్స్‌పోర్టు చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఒక సంవత్సరానికి 23,86,17, 600 రూపాయల కోల్ ట్రాన్స్‌పోర్టు యాజమానులకు సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుంది. కాబట్టి

కైరిగూడ, డొర్లి, బెల్లంపల్లి. O.C.2 ల నుండి శాంతిఖని సి.యస్.పి.,కి కోల్ ట్రాన్స్‌పోర్ట్ చేసి సి.యస్.పి.,ని నడిపించటం ద్వారా కార్మికుల వేతనాలు, ఇతర మెయింటనెన్స్ ఒక సంవత్సరమునకు 3,28,52,000 రూపాయల ఖర్చు అవుతుంది. సింగరేణి అధికారులు అవలంబిస్తున్న తీరు వల్ల శాంతిఖని సి.యస్.పి.,కి కోల్ లింకేజీ ఇవ్వకుండా R.K.1, R.K.5, C.S.P లకు బొగ్గును ట్రాన్స్‌పోర్ట్ చేయడం వల్ల ఒక సంవత్సరానికి 20 కోట్ల రూపాయల అదనపు ఖర్చు అవుతుంది. సింగరేణి చరిత్ర కలిగినటువంటింది ఈ బెల్లంపల్లి మరి కార్మికులను పనిలో కంటిన్యూ చేయాలని, నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. బెల్లంపల్లి పట్టణాన్ని నిర్వీర్యం చేసే సింగరేణి అధికారుల కుట్రల నుండి, ఈ పట్టణాన్ని పరిరక్షించడానికి కైరిగూడ, డొర్లి, బిపిఏ ఎక్స్‌టెన్షన్ II OC ల నుండి (E గ్రేడ్ కోల్‌ను లింకేజీ) కల్పిస్తూ బెల్లంపల్లి పట్టణంలో నడి బొడ్డున ఉన్న శాంతిఖని సి.యస్.పి.,ని నడిపించడానికి ఆదేశాలు ఇవ్వవలసిందిగా తమరి ద్వారా నేను మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నా.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డిః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు చెప్పింది, నోట్ చేసుకోవడం జరిగింది. కార్మికుల సమస్యను సంబంధిత మంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరుగుతుంది.

మ.1.10

శ్రీ షేక్ నాజర్ వలీ (విజయవాడ-పశ్చిమం)ః అధ్యక్షా, నేను రెవిన్యూ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన అంశం గురించి మాట్లాడతాను. విజయవాడ నగరంలో సుమారు నెల రోజుల క్రితం పడిన భారీ వర్షాల వల్ల బుడమేరుకు వరద వచ్చి, దాని ముంపు కారణంగా 16 డివిజన్ల ప్రజానీకం 10 రోజులుపాటు నీట మునిగి జీవనం సాగించారు. ఇప్పటివరకూ ఎన్ని సర్వేలు జరిపినా, వారికి ఎలాంటి ఆర్థిక సహాయం అందించలేదు. కనీసం కిరోసిన్, బియ్యం, ఇల్లు కూలిపోయిన వారికి నష్టపరిహారం అందించలేదు. ఈ సంఘటన జరిగి నెల రోజులు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు వారికి ఎలాంటి ఆర్థిక సహాయం జరగలేదు. బుడమేరు ముంపు వల్ల న్యూ రాజరాజేశ్వరపేటకు చెందిన కనకారావు, ఏసుపాదం అనే ఇద్దరు నీటిలో కొట్టుకునిపోయి చనిపోవడం జరిగింది. కనకారావు మృతదేహం వెలికితీయడం జరిగింది కాని, ఇప్పటివరకు ఏసుపాదం మృతదేహం లభించలేదు. వారికి ఎలాంటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు. ముఖ్యంగా విజయవాడ నగరాన్ని నష్టపరుస్తున్న బుడమేరు ముంపును శాశ్వతంగా నివారించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే, 2005వ సం.లో బుడమేరుకు వరద వచ్చినపుడు, మంత్రిగారు వచ్చి కోట్ల రూ.లతో శాశ్వత నివారణ పనులు చేపడతామని మనవి చేశారు. ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదు, నివారణ చర్యలు తీసుకోలేదు. కాబట్టి భవిష్యత్తులో ఇటువంటి ముంపు తలెత్తకుండా శాశ్వతమైన చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. దీన్ని నివారించాలంటే, ముఖ్యంగా వెలగలేరు రెగ్యులేటర్ నుండి దాదాపు 37 వేల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి పంపించ వచ్చు. కాబట్టి ఆ దిశగా చర్య తీసుకొని, భవిష్యత్తులో విజయవాడ నగరానికి బుడమేరు ముంపు వల్ల నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముంపు వల్ల పాక్షికంగానూ, పూర్తిగాను ఇళ్లు కోల్పోయిన వారికి, నీట మునిగిన వారికి వెంటనే ఆర్థిక సహాయం ప్రకటించాలి. అదే విధంగా వారికి బియ్యం, కిరోసిన్, బట్టలు వంటి నిత్యావసర వస్తువులు వెంటనే పంపిణీ చేయాలి. ఇప్పటికే నెల రోజులు దాటిపోయింది, కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మేడమ్ డిప్యూటీ స్పీకర్, ఇంతకు ముందు కొట్టుసత్యనారాయణగారు మాట్లాడినపుడు చెప్పాను. ఎలాగూ మీరు ఇప్పుడు ఇదే అంశంపై రిప్లయ్ ఇచ్చేందుకు అవకాశం ఇస్తారు, ఆ సందర్భంగా వారికి డిటేల్డ్‌గా ఆ విషయం గురించి కూడా చెప్పడం జరుగుతుంది. అయితే వారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, ఒకవేళ రిప్లయ్‌కు అవకాశం రాకపోతే, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

جناب محمد معظم خاں: میڈم اسپیکر صاحبہ! میں اردو میڈیم اسکولس کے بارے میں آپ سے کہنا چاہ رہا ہوں کہ آج شہر حیدر آباد اور سارے آندھرا پردیش میں اردو میڈیم اسکولس بہت بری طرح سے متاثر ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہ رہا ہوں کہ آج شہر حیدر آباد اور آندھرا پردیش میں جتنے اردو میڈیم اسکولس ہیں، ان میں مناسب فرنیچر نہیں ہے، کسی طرح کی کوئی سہولت نہیں ہے، کئی اردو میڈیم اسکولس ایسے ہیں جن میں لائٹس نہیں ہیں۔ جو لوگ اپنی عمارتیں اردو میڈیم اسکولس کے لئے کرائے پر دے چکے تھے، متعلقہ محکمہ سے ان کو کرایہ صحیح طریقہ سے حاصل نہ ہونے کی وجہ سے وہ لوگ اپنی ذاتی عمارتیں بھی اسکولس کو نہیں دینا چاہ رہے ہیں۔ آج حیدر آباد اور سارے آندھرا پردیش میں مسلمانوں کی آبادی کے تناسب سے جتنے اردو میڈیم اسکولس ہونے چاہئیں، اتنے نہیں ہیں۔ تو میں آپ کے ذریعہ کہنا چاہ رہا ہوں کہ طلباء کی سہولت کے لئے آپ فوراً مزید اسکولوں کا اضافہ کیجئے۔ حال ہی میں کلکٹر، حیدر آباد اور ڈی ای او نے اسکولوں کو upgrade اور merge کرنے کے لئے جو مہم چلائی تھی، اس وقت جناب اسد الدین اویسی، ممبر آف پارلیمنٹ اور ہمارے سارے ایم ایل ایز نے کلکٹر حیدر آباد کے ساتھ پورے اردو میڈیم اسکولس کا دورہ کیا، اور ہم نے کلکٹر صاحب کو proposals بھی دئے۔ ہمارے proposals لینے کے بعد کلکٹر، حیدر آباد نے ہم کو assurance بھی دیا، لیکن اس کے باوجود upgradation کے بہانے کئی اردو میڈیم اسکولس کو بند کر دیا گیا ہے۔ بار کس میں ایک ہی بلڈنگ کے اندر ایک پرائمری اسکول، ایک ہائی اسکول، ایک ڈگری کالج اور ایک ہاسٹل چل رہا ہے۔ ایک ہی بلڈنگ میں چار چار چیزیں کیسے چل سکتے ہیں؟ اسپیکر میڈیم، گورنمنٹ نے ہاسٹلس قائم کرنے کے لئے ایک فنڈ allocate کیا ہے، مگر وہ ہاسٹلس کے لئے جگہ حاصل کرنے میں ناکام ہے، جس کی وجہ سے وہ فنڈس lapse ہو رہے ہیں۔ میں آپ کے ذریعہ یہ کہنا چاہ رہا ہوں کہ آج میری constituency میں، فرسٹ لانسر میں ایک اسکول ہے۔ ہم نے کوشش کرکے land grabbers سے بچا کر اس اراضی کو گورنمنٹ کی جانب سے acquire کروایا۔ کلکٹر صاحب سے کئی مرتبہ نمائندگی کرنے کے باوجود ابھی تک اس اسکول کی تعمیر نہیں کی گئی ہے۔ اس طرح کا مسئلہ شہر میں کئی مقامات پر جیسے فرسٹ لانسر، یاقوت پورہ، چارمینار اور چندرائن گٹہ میں ہے، اور آندھرا پردیش کے مختلف علاقوں جیسے کرنول، ادونی، کریم نگر، نظام آباد وغیرہ میں ہے، جہاں اردو میڈیم اسکولس متاثر ہو رہے ہیں۔ تو میڈم، میں آپ سے کہنا چاہ رہا ہوں کہ آپ اس سلسلہ میں حکومت کو ہدایت دیں۔ چھ مہینے پہلے جب ہماری پارٹی کے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے اردو میڈیم اسکولس کے تعلق سے ایک سوال raise کیا تھا، تو اقلیتی بہبود کے منسٹر صاحب نے تیقن دیا تھا کہ اس سلسلہ میں جلد ایک میٹنگ بلائی جائے گی، لیکن مجھے افسوس کے ساتھ کہنا پڑ رہا ہے کہ چھ مہینے گذر جانے کے بعد بھی آج تک کوئی میٹنگ منعقد نہیں کی گئی ہے۔ اس لاپرواہی کی وجہ سے آج شہر حیدر آباد اور آندھرا پردیش میں اردو میڈیم اسکولس کئی ایک مسائل سے دو چار ہیں۔ تو میں آپ سے کہنا چاہتا ہوں کہ آپ متعلقہ منسٹر صاحب کو ہدایت دیں کہ وہ مائناریٹی اسکولس اور اردو میڈیم اسکولس کے تعلق سے فوراً ایک میٹنگ طلب کریں جس میں شہر کے ایم پیز اور ایم ایل ایز کو بلایا جائے، تاکہ ان مسائل کی یکسوئی ہو سکے۔ شکریہ۔

శ్రీ ఎం.హనుమంతురావు : మేడమ్, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వారు చెప్పినట్లుగా హైదరాబాద్ సిటీకి చెందిన ఎమ్.ఎల్.ఏ.లతో ఒక సమావేశం నిర్వహించి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి. దేముడు(చింతపల్లి) : అధ్యక్షా, నేను ప్రస్థావించబోయే అంశం మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్‌కు సంబంధించినది. ఏజెన్సీ ప్రాంతంలో ముఖ్యంగా విశాఖ ఏజెన్సీలో మలేరియా జ్వరాలు వచ్చి, కామెర్ల వ్యాధి సోకుతున్నది. సకాలంలో వైద్య సౌకర్యాలు అందక, దాని వల్ల చాలా మంది రోగులు చనిపోతున్నారు. నేను కూడా బాధితుడినే. అయితే ప్రభుత్వం ముందుకు వచ్చి, నాకు వైద్య సౌకర్యం కల్పించి బతికించారు. అయితే ఆర్థిక స్థోమతు లేని పేద గిరిజనులు సకాలంలో వైద్యం అందక చనిపోతున్నారు. అనాఫిలిస్ అనే ఆడ దోమ మనుష్యుల్ని కుట్టడం వల్ల ఈ వ్యాధి సోకుతోంది. ఈ వ్యాధి నివారణ కోసం ఈ దోమల్ని నిర్మూలిస్తామన్నారు. అందులో భాగంగా కొంత మందికే దోమ తెరలు ఇచ్చారు. కొంత మంది ఇవ్వలేదు. అలాగే ఈ దోమ నివారణకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోలేదు. అదే విధంగా కలుషిత నీరు వల్ల కూడా డయేరియా సోకి చాలా మంది చనిపోతున్నారు. స్వచ్ఛమైన మంచి నీటిని అందరికీ అందిస్తామన్నారు. ఈ విషయమై రెండున్నర సంవత్సరాల కిందట ప్రభుత్వం హామి ఇచ్చింది, ఎట్టి పరిస్థితుల్లోనూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసించే గిరిజనులందరికీ మంచి నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. కొన్ని చోట్ల నిధులు కేటాయించినా, ఇప్పటి వరకు ఆ నిధులు కూడా ఖర్చు పెట్టని పరిస్థితి ఉంది. కొన్నింటికి అయితే నిధులే మంజూరు చేయలేదు. ఇప్పటికీ ఆ ప్రాంతంలో వర్షాలు పడుతున్నాయి. ఆ విధంగా పడిన వర్షపు నీటిని డైరక్టుగా తాగడం వల్ల డయోరియా సోకి, జనాలు చనిపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే హెల్త్ వర్కర్లు గాని, ఇతర డిపార్టుమెంట్ల సిబ్బంది కాని ఈ వ్యాధి సోకి చనిపోతున్నారు. దీనికి సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక రిపోర్టు ఇచ్చింది. ఇప్పుడు వరకు వాడుతున్న మందులు సరైనవి కాదు, వాటిని మార్చాలని చెప్పినప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ రిపోర్టును పక్కకు పెట్టి, పాత పద్ధతుల్లోనే వైద్యం చేయిస్తున్నారు. ఇప్పటికైనా ఏ మందులు వాడితే వ్యాధి పూర్తిగా నివారించబడుతుందో ఆలోచించి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మ.1.20

దాని మీద ఇంతకు ముందే స్టడీ చేసి ఉంచారు. ఇప్పుడు పక్కాగా ఆలోచించి చర్యలు తీసుకోవాలి. ఇంతకు ముందు మలేరియా డిపార్టుమెంట్ మరియు హెల్త్ డిపార్టుమెంటు సెపరేట్‌గా ఉండేది. ఇప్పుడు రెండింటిని కలిపేసి, రోగులకు వైద్యం అందిస్తున్నారు. కాబట్టి భవిష్యత్తులో మరింత మంది చనిపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఏ దోమ వల్ల అయితే మలేరియా వ్యాధి వ్యాపిస్తున్నదో దాన్ని నిర్మూలించడమే కాదు, మంచినీటి వల్ల కూడా చనిపోతున్నార, దీన్ని కూడా దృష్టిలో పెట్టుకుని గిరిజన ప్రాంతంలో గిరిజనులు చనిపోకుండా చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : గౌ.సభ్యులు చెప్పింది నోటు చేసుకోవడం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోవడం జరిగింది. వారు చెప్పిన విషయాలను కూడా పరిశీలించి, తగు న్యాయం చేస్తాం.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం హోమ్ మినిస్టర్‌కు సంబంధించినది. రాష్ట్రంలో సుమారు 40 వేల మంది హోమ్‌గార్డులు పోలీసు శాఖలో పనిచేస్తున్నారు. వీరు లా అండ్ ఆర్డర్ డ్యూటీస్‌తోపాటు, ట్రాఫిక్ సిగ్నల్ల వద్ద నిలబడి ట్రాఫిక్‌ను కంట్రోలు చేస్తుంటారు. వాళ్ల సర్వీసుల్ని మెరుగుపరుస్తామని ఇదే అసెంబ్లీలో హోమ్ మినిస్టర్‌గారు హామి ఇచ్చినప్పటికీ దానికి సంబంధించి ఎటువంటి చట్టం తీసుకునిరాలేకపోయారు. వీరిలో చాలా మంది దళితులు, బలహీనవర్గాలు, పేద వాళ్లు ఉన్నారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ రోజుకు కనీసం రూ.100 లు కూడా ఇవ్వడం లేదు. వారికి ఎటువంటి హక్కులు, సౌకర్యాలు లేవు. వారిని పట్టించుకునే పరిస్థితి లేదు. డిపార్టుమెంట్ ఇచ్చే రూ. 100 ల్లో వాళ్ల యూనిఫామ్‌ను వాష్ చేసుకోవడానికే ప్రతి రోజు 20,30 రూ.లు ఖర్చు చేయవలసి వస్తోంది. ఎందుకంటే దినమంతా వాళ్లు బయటే రోజుకు పది నుండి పన్నెంటు గంటల పాటు విధులు నిర్వర్తిస్తుంటారు. పోలీసు సిబ్బంది ఎవరైనా డ్యూటీలో చనిపోతే వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తుంటారు. కాని హోమ్ గార్డులు చనిపోతే ఆ సౌకర్యం వర్తింప చేయడం లేదు. ఈ మధ్యనే పోలీసు డిపార్టుమెంట్‌లో స్పెషల్ పోలీసు ఆఫీసర్స్ పేరిట తీసుకున్నారు. వారికి నెలకు రూ. 7,500 లు చెల్లిస్తున్నారు. వారికి రోజుకు 8 గంటల డ్యూటీ మాత్రమే. ప్రతి నెల నాలుగు రోజులు హాలిడే కూడా ఇస్తున్నారు. కాని హోమ్‌గార్డులు మాత్రం ఏ ఒక్క రోజు ఆబెసెంట్ అయినా వారి జీతంలో నుండి కట్ చేస్తున్నారు. ఎలక్షన్ డ్యూటీ చేసే సమయంలో కూడా వారికి టి.ఏ., డి.ఏ. ఇవ్వడం లేదు. అదే విధంగా కోస్తాంధ్ర ప్రాంతంలో నక్సల్స్ ఏరియాలో డ్యూటీ చేసే పోలీసులు ప్రాణాలు కోల్పేతే, వారికి అయిదు లక్షల రూ.ల వరకు ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నా, అదే డ్యూటీ చేసి, ప్రాణాలు కోల్పోతున్న హోమ్‌గార్డులకు మాత్రం చెల్లించడం లేదు. వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కూడా ఇవ్వడం లేదు. హోమ్‌గార్డులు పోలీసు స్టేషన్లకు సంబంధించి అన్ని రకాలుగా సహాయం అందిస్తున్నప్పటికీ వారికి మాత్రం డిపార్టుమెంట్ ఏ విధమైన సహాయం చేయడం లేదు. కాబట్టి మీ ద్వారా రెండు, మూడు డిమాండ్లను ప్రభుత్వం ముందు పెడుతున్నాను. హోమ్‌గార్డుల సర్వీసుల మెరుగుదల గురించి ఒక సమగ్రమైన చట్టాన్ని తీసుకుని రావాలి. అదే విధంగా వారి సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేసి, నాల్గవ తరగతి ఉద్యోగులుగా వారిని గుర్తించాలి. వారి జీతాలను రోజుకు కనీసం రూ. 200 లు అయినా చేయాలి. ఎందుకంటే, జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద పనిచేస్తున్న కూలీలకే మనం రోజుకు రూ. 100 లు చెల్లిస్తున్నాము. వారికి బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలి. పి.ఎఫ్. సౌకర్యం కల్పించాలి. వాళ్లు సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ అడుగుతున్నారు. వాటిని కూడా ఇప్పించాలి. ఆదివారం వారికి సెలవు ప్రకటించాలి. స్పెషల్ బందోబస్తు టైమ్‌లో వారికి టి.ఏ. ఇవ్వాలి. పోలీసు డిస్పెన్సరీలో హోమ్‌గార్డులకు కూడా వైద్య సదుపాయాలు అందించాలి. ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలి. పోలీసు కానిస్టేబుళ్ల రిక్రూట్‌మెంట్‌లో హోమ్‌గార్డులకు 25 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని, మానవతా దృక్పథంతో ప్రభుత్వం వీటన్నింటిని పరిశీలించి, పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. హనుమంతురావు : గౌ. సభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాను. హోమ్ మినిస్టర్‌గారి ద్వారా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి. ప్రసాద్ కుమార్ (వికారాబాద్) : అధ్యక్షా, నేను తొలిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికై వచ్చాను. రంగారెడ్డి జిల్లాను కోట్లు ఉన్న జిల్లా అని అంటారు , కాని ఆ జిల్లాలోని మా వికారాబాద్ నియోజకవర్గం కూటికి

కూడా నోచుకుని నియోజక వర్గం. చాలా సమస్యలు గురించి ప్రస్థావించాలని ఉన్నా, తమరు ఒక అంశమే మాట్లాడమన్నారు కాబట్టి, ఒకే విషయం ప్రభుత్వ దృష్టికి మీ ద్వారా తీసుకుని రాదలిచాను.

వికారాబాద్ పట్టణం గుండా హైదరాబాద్--కర్ణాటక నేషనల్ హై వే ఉంది. ఆ రోడ్డు పై చాలా మంది యాక్సిడెంట్ల వల్ల చనిపోతున్నారు. కాబట్టి వికారాబాద్ పట్టణంలో ఒక బైపాస్ రోడ్డు వేయించవలసిందిగా మి ద్వారా సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. హనుమంతరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి ద్వారా చర్యలు తీసుకోవడం దరుగుతుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : మేడమ్ డిప్యూటీ స్పీకర్, నా నియోజకవర్గానికి సంబంధించి ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ యొక్క రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. నార్కెట్‌పల్లి-అద్దంకి రోడ్డు ఏదయితే ఉందో, అది చాలా దారుణంగా తయారై ప్రయాణీకులు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రతి రోజూ అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. చాలా మంది చనిపోతున్నారు. కాళ్లు, చేతులు విరిగిపోతున్నాయి. దీని గురించి అనేకసార్లు ఆర్ అండ్ బి మినిస్టర్ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకుని రావడం జరిగింది. కనీసం ప్యాచ్ వర్క్‌లు కూడా చేసే పరిస్థితి లేదు. కనీసం ఆ ప్యాచ్ వర్క్‌లను అయినా చేయించవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా అధ్యక్షా, నా నియోజకవర్గంలోనే నేరేడుచర్ల -జానపాడు రోడ్డు కానివ్వండి, దురాజుపల్లి -గరిడెపల్లి రోడ్డు కానివ్వండి, లింగగిరి--కల్వంచ రోడ్డు కానివ్వండి, హుజూర్ నగర్ --యాతవల్లి రోడ్డు కానివ్వండి, మిర్యాలగూడ పట్టణంలోనే ఉన్న కొన్ని ఇతర బ్రిడ్జిలు కానివ్వండి, ఈ రోడ్లు మొత్తం బాగా దెబ్బతిన్నాయి. ఈ మధ్య కాలంలో వచ్చిన వర్షాల వల్ల మరీ ఎక్కువుగా దెబ్బతిన్నాయి. దాంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి, నడవలేని పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని బ్రిడ్జిలు అయితే పూర్వ కాలంలో కట్టినవి. పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ విషయాలన్నింటిని అధికారుల దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. బాధాకరమైన విషయం ఏమిటంటే, శాంక్షన్ అయిన రోడ్లకు టెండర్లు పిలిచినా, పనులు చేయించడం లేదు. కంట్రాక్టర్లు చేయడం లేదు. వాళ్ల మీద ఏ రకమైన చర్యలు తీసుకోవడం లేదు. శాంక్షన్ కావలసిన పనులు కూడా కొన్ని ఉన్నాయి. అందుకని వీటి విషయంలో ఆర్ అండ్ బి మినిస్టర్, సంబంధిత అధికారుల్ని పిలిచి ప్రత్యేకంగా ఈ వర్క్స్‌పైన , రోడ్ల నిర్మాణం పైన ఒక సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి, సత్వరమే పనులు జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ఆర్ అండ్ బి మినిస్టర్‌గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం. హనుమంతురావు : అధ్యక్షా, జూలకంటి రంగారెడ్డిగారు చెప్పిన విషయాలు ఆర్ అండ్ బి మినిస్టర్‌కు సంబంధించినవి. సంబంధిత మంత్రిగారి ద్వారా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
మ . 1 . 30

శ్రీ జి. శాయన్న (సికింద్రాబాద్- కంటోన్మెంట్): అధ్యక్షా, ఇది మునిసిపల్‌శాఖ మంత్రిగారికి సంబంధించింది . భారతదేశంలో 62 కంటోన్మెంట్ బోర్డులు ఉండగా సికింద్రాబాద్ కంటోన్మెంట్

వాటిలో పెద్దది . దాదాపు 5 లక్షల మంది సాధారణపౌరులు అక్కడ నివసిస్తున్నారు . భారతదేశంలో మరెక్కడా కూడా ఇంత పెద్ద కంటోన్మెంట్ లేదు . అక్కడ బ్రిగేడియర్ స్థాయి మిలిటరీ అధికారి అధ్యక్షులుగా ఉంటారు . పేదప్రజలు, మురికివాడలలో యుసిడి పనులు జెఎన్ఎన్యుఆర్ఎం పనులు గానీ లేక పేదప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు . కంటోన్మెంట్ హైదరాబాద్లో ఉండి అనేక మురికివాడలలో పనులకు నోచుకోకుండా పోతున్నది . కంటోన్మెంట్ బోర్డు లో అరకొర నిధులతో వీటన్నింటినీ సరిగా చేయలేకపోతున్నారు . టోల్ట్యాక్స్, ఆక్ట్రాయ్ కంటోన్మెంట్ బోర్డులో ఏదయితే ఉందో షామీర్పేట, మల్కాజగిరి, కూకట్పల్లి, అల్వాల్ ఎక్కడకు వెళ్లాలన్నా కూడా చాలా డబ్బు కలక్ట్ చేస్తున్నారు . గతంలో కాంట్రాక్టరు రు . 1 కోటి తీసుకుంటుంటే, ఇప్పుడు దానిని రు . 14 కోట్లకు పెంచారంటే ఈ భారం సామాన్యప్రజల మీద పడుతున్నది . ఈ ఆక్ట్రాయ్ రద్దు చేయడానికి కేంద్రప్రభుత్వానికి రాయాలి . లేకపోతే యుపి ప్రభుత్వంలో వారే భరిస్తున్నారు . అది కాకుండా అంబాలా కంటోన్మెంట్ను సాధారణ ప్రజలతో విలీనం చేశారు . అదేవిధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ భారతదేశంలో అతిపెద్దది కాబట్టి దీనిని తప్పకుండా గ్రేటర్ హైదరాబాద్లో విలీనం చేయాలని రాష్ట్రప్రభుత్వానికి తమద్వారా విన్నవించుకుంటున్నాను .

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : మేడమ్, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . తప్పకుండా మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మంత్రిగారికి పంపించడం జరుగుతుంది .

శ్రీ పి . శ్రీనివాస రెడ్డి (కోవూరు): అధ్యక్షా, గత సంవత్సరం అక్టోబరులో కురిసిన భారీవర్షాలకు నష్ట పరిహారం గురించి ప్రస్తావించడం జరుగుతున్నది . అక్టోబరులో కురిసిన వర్షాల వలన మా జిల్లా అతలాకుతలమై జనజీవన స్రవంతికి నష్టం ఏర్పడింది . ఈ పరిస్థితులలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతానికి వచ్చి రైతాంగాన్ని పరామర్శించి ప్రభుత్వం తరఫున అన్నివిధాలుగా ఆదుకుంటాము అని తెలియజేశారు . మా జిల్లాకు వాటిల్లిన నష్టానికి గాను రు . 70 కోట్లపైన పరిహారం ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను . ఈ పరిస్థితిలో చేపలు, రొయ్యల చెరువుల రైతులకు నష్టపరిహారం ప్రకటించని పరిస్థితి ఉంది . వారికి నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు గత అక్టోబరులో ఈ సంఘటన జరిగినా ఇంకా చిన్నకారు, సన్నకారు రైతులకు ఈ నష్టపరిహారం చేరని పరిస్థితి ఉంది . ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారి హామీ ప్రకారం నష్ట పరిహారం ఇప్పించే విషయం లో రెవిన్యూ మంత్రిగారు వారికి రైతుల కష్టసుఖాలు తెలుసు . వీలయినంత త్వరగా నష్ట పరిహారం రిలీజ్ చేయించి సంక్షోభంలో ఉన్న ఆక్వారైతులను ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని తమద్వారా కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

SRI DHARMANA PRASADA RAO : I have noted down the points raised by the Hon'ble Member. Government will take action accordingly.

శ్రీ పి . శశిధర రెడ్డి (మెదక్): మేడమ్ డెప్యూటీ స్పీకర్, ఇది చాలా ముఖ్యమైన విషయం . ఈ సభలో గత నాలుగు సంవత్సరాల నాలుగు నెలలుగా , జీరో అవర్లో మాట్లాడిన ప్రతి సభ్యునికి సంబంధించిన విషయం . అనేక సంవత్సరాలుగా అనేక అంశాలు జీరో అవర్లో సభదృష్టికి తెచ్చాము . కానీ ఏ ఒక్క సమస్యకు ప్రభుత్వం నుండి రిప్లయి రాలేదు . ఈ విషయంలో గత బిఏసిలో కూడా

నిర్ణయం తీసుకున్నాము . మేము లేవనెత్తిన అంశాలపై మాకు సమాధానం వచ్చేవిధంగా తమరు ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా కోరుకుంటూ, చాలీచాలని జీతాలతో అనేక సంవత్సరాలుగా కష్టనష్టాలు పడి 8 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కాలేజ్‌లలో ఉన్న ఔట్‌సోర్సింగ్ లేదా కాంట్రాక్టు బేసిస్ మీద విద్యాబోధన చేసే లెక్చరర్లందరిని పర్మినెంట్ చేయాలనీ, ప్రస్తుతం వారు పొందుతున్న జీతానికి వారిని మనం పర్మినెంట్ చేస్తే అదనంగా ఇవ్వవలసింది రు . 30 కోట్లు మాత్రమే అవుతుంది కాబట్టి దానిగురించి మీద్వారా ప్రభుత్వానికి స్పష్టమైన హామీ లభించేవిధంగా, రిప్లయి వచ్చేవిధంగా మీరు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను .

శ్రీ ఎం . వనుమంత రావు : శశిధర రెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను . కన్సరన్ మినిస్టరుగారి ద్వారా రిప్లయి ఇప్పించడం జరుగుతుంది .

శ్రీ పి . శశిధర రెడ్డి : మేడమ్, ఒక్కదానికి కూడా జీరో అవర్లో గత నాలుగు సంవత్సరాల నుండి సమాధానం రాలేదు .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ఇప్పించే ఏర్పాటుచేస్తాను .

శ్రీ ఎల్ . రాజా రావు (పాడేరు): మేడమ్ డెప్యూటీ స్పీకర్, మహిళాలోకం తలదించుకున్న రోజు, మహిళాలోకానికి మాయనిమచ్చగా మిగిలిన సంఘటన . మహిళాలోకం మర్చిపోలేని సంఘటన వాకపల్లి సంఘటన . ఆ గ్రామంలో 11 మంది గిరిజన మహిళలపై సామూహికంగా అత్యాచారం చేసి సంవత్సరం గడిచిపోయింది . ఈ అంశంపై అమాయక మహిళలు చదువులేనివారు, ఆర్థికంగా స్థోమత లేనివారు, నోరులేని వారు . న్యాయంకోసం తిరగని చోటు లేదు, కలవనివారంటూ లేరు, చివరగా ముఖ్యమంత్రిగారిని కూడా కలిశారు హోంమినిస్టరుగారిని కూడా కలిశారు . తరువాత ఆమరణ నిరాహారదీక్ష చేశారు . రాష్ట్రవ్యాప్తంగా అన్నివర్గాల ప్రజలు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సేవా సంస్థలు అందరూ కూడా వీరికి వెన్నుదన్నుగా నిలబడి న్యాయం చేయమని ఈ ప్రభుత్వాన్ని కోరారు .

మ.1.40

హోమ్ మినిస్టర్‌గారు సిబిఐ ద్వారా దర్యాప్తు చేస్తామనీ, వారికి లేఖ వ్రాస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అయినా, ఈ రోజు వరకూ ఆ మహిళలకు న్యాయం జరగలేదు. అదే విధంగా, చివరకు న్యాయం కోసం స్థానిక న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కానీ హైకోర్ట్ స్టే ఇవ్వడం జరిగింది. పాపం, వారంతా అమాయకులు, ఆర్థిక స్థోమత లేదు. పెద్ద పెద్ద న్యాయస్థానాలకు పోయి న్యాయం పొందడం సాధ్యం కాదు. మార్గదర్శి కేసులో రామజఠ్ మలాని, ప్రముఖ న్యాయవాదిని నియమించడం జరిగింది. ఇక్కడ బాధితులు పేదవారు, ఆర్థిక స్థోమత లేని వారు, వీరికి న్యాయం జరగాలంటే, మార్గదర్శి కేసులో రామ్‌జఠ్‌మలాని అనే ప్రముఖ న్యాయవాదిని నియమించిందో అదే విధింగా వారిని అయినా, లేక లేక శాంతి భూషణ్‌అనే న్యాయవాదిని అయినా ప్రభుత్వం నియమించాలని కోరుతున్నాను. వారికి ఆర్థిక స్థోమత లేదు కాబట్టి న్యాయవాదిని నియమించాలని కోరుతున్నాను లేదా, ప్రభుత్వం ఆ న్యాయవాదికి ఎంతయితే ఫీజు చెల్లించెందో

అంతే అమౌంట్ ఈ మహిళలకు చెల్లింపచేసినట్లయితే వారు కూడా కేసు వాదించుకోగలరు. ఆ విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతున్నాను.

శ్రీ కొణతల రామకృష్ణ: దీని మీద తగు చర్యలు ప్రబుత్వం ఇదివరకే తీసుకుంది .తప్పకుండా సభ్యులు సూచించిన దాని మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి(బన్సవాడ): అధ్యక్షా, నిజమాబాద్ జిల్లాలో గత నాలుగు సంవత్సరాల నాలుగు నెలల నుండి ఈ ప్రభుత్వం ద్వారా విద్యాపరంగా యూనివర్సిటి అదే విధంగా రెండు డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు కొత్తగా ఏర్పడడం జరిగింది. అదే విధంగా భారీ నీటిపారుదల శాఖ పరంగా మేజర్ ప్రాజెక్ట్స్‌కిగాను వేలాది కోట్ల రూపాయలు ప్రాజెక్ట్స్‌కి ఇవ్వడం జరిగింది. రెండు అభివృద్ధి రంగాల పరంగా జరిగింది కానీ, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి పరంగా భారీ పరిశ్రమల శాఖాపరంగా మా జిల్లాకు ఎటువంటి ప్రయోజనం రాలేదు. కాబట్టి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి, పరిశ్రమల శాఖామాత్యులను తమ ద్వారా కోరేదేమంటే, ఐటికి సంబంధించి నిపుణులు చాలా మంది మా ప్రాంతంలో ఉన్నారు. ఉద్యోగభృతిలేని నిరుద్యోగులు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి పార్క్ మంజూరు చేస్తామని హామి ఇచ్చారు కాబట్టి నిజామాబాద్ జిల్లాకు ఐటిపార్క్ మంజూరు చేయాలని కోరుతున్నాను. మా పక్క జిల్లా అయిన మెదక్ జిల్లా వారే మేజర్ ఇండస్ట్రీస్ మంత్రి గారు కాబట్టి వారిని తమద్వారా కోరేదేమంటే, మా జిల్లాలో కూడా ఈ నిరుద్యోగులైన యువత సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరితున్నాను.

డా. జె. గీతారెడ్డి: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. తప్పకుండా వారు చెప్పింది చేసే ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. నారాయణస్వామి(సత్యవేడు): అధ్యక్షా, సత్యవేడు నియోజకవర్గంలో సర్వే నెం:1,2, నాగులాపురం మండలంలో 300 మందికి డికెటి పట్టాలు ఇచ్చారు. దీని మీద ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు అభ్యంతరాలు తెలియచేస్తూ ప్రతి సంవత్సరం దీనిని ఆటంకపరుస్తున్నారు. ఈ విషయమై డిడిఆర్‌సి సమావేశంలో కూడా మాట్లాడాను. జాయింట్ కలెక్టర్, సెటిల్‌మెంట్ అధికారులు ఈ విషయమై పరిశీలించడం జరిగింది ఇంతవరకూ డికెటి పట్టాలు పొందిన ఎస్‌సి,ఎస్‌టి,బిసిలవారికి చెందకుండా, ఫారెస్ట్‌వారు అభ్యంతరాలు పెడుతున్నారు. జాయింట్ కలెక్టర్ ఇన్‌స్పెక్షన్ చేసి, ఖచ్చితంగా ఈ భూమిని పేదవారికి ఇస్తామని పబ్లిసిటి కూడా చేశారు. దానికిగాను వెంటనే ప్రభుత్వానికి తెలియచేసేదేమంటే, త్వరగా డికెటి పట్టాలు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. మా నియోజకవర్గంలో పేదవారు వినియోగిస్తున్న భూములన్నీ అటవీ శాఖకు చెందినవని సదరు భూములకు సంబంధించిన పట్టాలు ఇవ్వడం లేదు. గత సంవంత్సరం గౌరవ రెవెన్యూశాఖామాత్యులు ఈ సమావేశం ఏర్పాటు చేస్తే మేము రిప్రజెంట్ చేశాము. ఖచ్చితంగా అటవి శాఖ నుండి తీసివేస్తే 20,000 ఎకరాలకు పట్టాలు ఇచ్చేకార్యక్రమం ఉంది. సత్యవేడు నియోజకవర్గంలో 80 శాతం పేదవారు ఉన్నారు. దాదాపు 20, 30 సంవత్సరాల నుండి వీరంతా అక్కడ భూముల్లో సాగు చేసుకుంటున్నారు. అయినా సుప్రీం కోర్ట్ అటవీ శాఖ భూములని చెప్పి అబ్జక్షన్ పెట్టడం జరిగింది. అటవీ శాఖ భూములు, ఇవ్వలేమని చెప్పి ఆర్డర్ పాస్ చేయడం జరిగింది. ఈ భూములు ఖచ్చితంగా ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. కన్నవరం, బీరగుట్టం, టి.బి.పాలెంలలో ఇటువంటి భూములు ఉన్నాయి. వారికి ఇచ్చిన డి.కె.టి పట్టాలను ఒక్కసారి వారికి హ్యాండోవర్ చేస్తే, ఈ అటవీ భూములనే పదం తీసివేస్తే

20,000 ఎకరాల భూమి స్వాధీనంలోకి వస్తుంది. వారి సాగుబడిలోకి వస్తుంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం పరిశీలించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI DHARMANA PRASADA RAO : Madam Deputy Speaker, I have noted down the points raised by the Hon'ble Member. Government will take action accordingly.

శ్రీ కె. మోహనరావు(పాతపట్నం): అధ్యక్షా, ఇదీ మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించినది. మా జిల్లా నుండి రెవెన్యూ మంత్రిగారు ఉన్నారు. వారికి నేను చెప్పబోయే విషయాలన్నీ తెలుసు. శ్రీకాకుళం జిల్లాలో, వంశధార, నాగావళి రెండు వైపులా కూడా ఒక కి.మీ. అటూ, ఒక కి.మీ. ఇటూ పంటలు పూర్తి స్థాయిలో కొట్టుకుపోతున్నాయి. ఈ విషయం పలుసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ఫ్లడ్ బ్యాంక్‌ల శాశ్వత నిర్మాణం కోసం రు.320 కోట్లు మంజూరు చేశారు. 2006 నవంబర్‌లో శ్రీకాకుళం జిల్లాలో నాగావళి నదికి వారు ఫౌండేషన్ స్టోన్ వేశారు. రెండు సంవంత్సరాలు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. రెవెన్యూ మినిస్టర్‌గారికి అంతా తెలుసు. వారు జిల్లా మంత్రిగారు. రెండు సంవత్సరాల్లో శాశ్వత ప్రాతిపదిక మేద ఈ కార్యక్రమం ఎరదుకు చేపట్టలేదు? అదే విధంగా మరొక ముఖ్య విషయం. కొత్తూరు మండలంలో వంశధార నది కుడి కాలువ ఫ్లడ్ బ్యాంక్‌కి. కుడి వైపున 2005వ సంవత్సరం జూలై నెలలో గండి పడింది. అది పూడ్చడానికి రు.320 కోట్ల నుండి కాకుండా, ప్రత్యేకంగా ప్రభుత్వం రు.2 కోట్లు ఇచ్చింది. దానితో గండి పూడ్చడం జరిగింది. అదే చోట తిరిగి 2006లో గండి పడింది. దానిని కూడా తాత్కాలిక ప్రాతిపదిక మీద పూడ్చడం జరిగింది. అది కూడా 2007లో మళ్లీ కొట్టేసింది. దానికి కూడా గండి పూడ్చడం జరిగింది. మరొక రు.2 కోట్లు, రు.3 కోట్లు ఇవ్వడం జరిగింది. 2008లో మొన్న వచ్చిన వరదల్లో మళ్లీ గండి పడింది. నాలుగు సార్లు ఒకే గండికి ప్రభుత్వ ధనం రు.11 కోట్లు దుర్వినియోగం అయింది. ఈ పనులన్నీ కూడా నామినేషన్ పద్ధతిలో ఒకే కాంట్రాక్టర్‌కి కుంటిభద్ర గ్రామస్థుడికి అంటే ఒకే వ్యక్తికి లబ్ధి చేకూర్చడం కోసం రు.11 కోట్లు దుర్వినియోగం చేయడం జరిగింది. మంత్రిగారికి తెలుసు. వారూ రెవ్యూ చేశారు. ఇంత డబ్బు తెచ్చాము, అంతా దుర్వినియోగం జరిగిందని అధికారుల సమావేశంలో మంత్రిగారు బాధ పడడం జరిగింది.

**మ. 1.50**

నేను ఒకటే కోరుతున్నాను మేడమ్ . ఈవిధంగా ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరుగుతూవుంటే, ఆఖరుకు కలెక్టర్ వెళ్లి 2008లో ఇన్‌స్పెక్షన్ చేసి డిఇ, ఎఇ పైన చర్య తీసుకున్నారు. నాలుగు సంవత్సరాల్లో నాలుగు సార్లు ఒకే గండికి రు. 11 కోట్లు దుర్వినియోగం జరిగితే రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడుందమ్మా? ఏంచేస్తుందమ్మా? క్రింది అధికారుల్ని బలి చేశారమ్మా. కాంట్రాక్టర్ నుంచి బకాయిలు రాబట్టలేకపోయారమ్మా. నామినేషన్ మీద ఇచ్చిన రు. 320 కోట్ల టెండర్లు పిలిచి రెండేళ్లయింది. ఇంతవరకు పర్మనెంట్ వర్క్స్ టేకప్‌చేయటం జరగలేదు. ఈ విధంగా నిధుల దుర్వినియోగం జరుగుతున్నా రెవిన్యూ మంత్రి గారు కాని, కనీసం జిల్లాలో వున్న శాసనసభ్యులు కాని ఏ ఒక్కరు కూడా ఆస్థలాన్ని చూడలేదు. ఆ గ్రామాల్లో వ్యవసాయ పనులన్నీ పూర్తి చేసిన తరువాత గండి కొట్టుకుపోవడం వల్ల రైతులకు చాలా నష్టం జరిగిపోయింది. ఏడాదికి రెండుమూడు వేల ఎకరాలు ఈ విధంగా నీటిపాలవుతున్నది. ఇంత అవినీతితో గూడుకట్టుకున్న ఈ డిపార్ట్‌మెంటు మీద ఎటువంటి యాక్షన్ లేకండా, కాంట్రాక్టర్ నుండి ఎటువంటి రికవరీ చేయకుండా

వుండడానికి గల కారణాలేమిటో ప్రభుత్వం సరియైన సమాధానమిచ్చి రు. 320 కోట్ల పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. ఇవి రెవిన్యూ మినిస్టర్ గారికి తెలుసు కాబట్టి వారు దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః మేడమ్ డెప్యూటీ స్పీకర్ గారూ, గౌరవ సభ్యులు జీరో అవర్‌లో అడిగారు. కాబట్టి కన్‌సర్న్డ్ మినిస్టర్ గారికి తక్షణమే తగిన చర్యలు తీసుకోమని కోరడం జరుగుతుంది.

డా. మల్లు రవి(జడ్చర్ల)ః అధ్యక్షా, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటైన తరువాత హైదరాబాదు నగరం నుండి దానిని చేరుకోవడానికి చాలా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నది. అందువలన హైదరాబాదు నగరం నుండి ఎక్స్‌ప్రెస్ రోడ్స్, రింగ్ రోడ్స్ వేయటం జరుగుతున్నది. ఈ విమానాశ్రయం జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి దగ్గరగా వున్నందువల్ల జడ్చర్ల మార్గంలో కూడా ఎక్కువ ట్రాఫిక్‌సమస్య ఏర్పడుతున్నది. జడ్చర్ల నుంచి కర్నూలు - బెంగుళూరు వెళ్లే నాలుగులైన్ల రోడ్డు మార్గంలో విపరీతమైన ట్రాఫిక్ పెరగటం వల్ల యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని అక్కడున్న ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు అందరు కూడా శంషాబాద్‌నుంచి జడ్చెర్ల వరకు కేశంపేట,తొమ్మిదిరేకుల గంగాపూర్ గ్రామాలలో వున్న రోడ్డును నాలుగులైన్ల రోడ్డుగా వేయాలని రెప్రజెంట్ చేసుకున్నమీదట దానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ నాలుగు లైన్ల రోడ్డు వేయాలంటే సగం ఆర్ అండ్‌బి వారు సగం, పంచాయతిరాజ్‌వారు భరించాల్సివుంటుంది.అందుకే సంబంధిత మంత్రులకు కూడా రెప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. అక్కడున్నట్రాఫిక్‌సమస్యను మరియు జరుగుతున్నయాక్సిడెంట్లను నివారించడానికి గాను ఎంత త్వరగా వీలైతేఅంత త్వరగా ఈనాలుగు లైన్ల రోడ్డును పంచాయతిరాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖల ద్వారా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. లేకపోతే అంతర్జాతీయ విమానాశ్రయం మాకు దగ్గరగా వుందన్న సంతోషానికి బదులు జడ్చర్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యే అవకాశముంది కనుక వీలైనంత త్వరగా ఈ నాలుగు లైన్ల రోడ్డును నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా సంబంధిత మంత్రులను కోరుతున్నాను.

శ్రీ ఎమ్.హనుమంత రావుః గౌరవ సభ్యులు చెప్పింది నోట్‌చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రుల ద్వారా వారికి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ కట్టా వెంకట నరసయ్య(మధిర)ః అధ్యక్షా, ఇది ఖమ్మం జిల్లా వ్యవసాయానికి సంబంధించిన సమస్య. నాగార్జునసాగర్ నుండి ఎట్టకేలకు అన్ని ప్రాంతాలకన్నా ఆఖరులోనైనా సాగు నీరు వదిలినందున జిల్లాలోని సాగర్ ఆయకట్టు ప్రాంతం సాగునీటితో నిండిపోయింది. ప్రతి సంవత్సరం సేద్యపు సీజన్‌లో మా జిల్లాకు సాగునీటి సమస్య ప్రతిబంధకంగా మారింది. మా జిల్లాకు సాగు నీరు అవసరమైన సమయంలో వదలనందువల్ల జిల్లాకు అన్యాయం జరుగుతోంది. దయచేసి ఇరిగేషన్ మంత్రి గారు మా జిల్లా యొక్క వ్యవసాయ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని మా జిల్లాలోని సేద్యానికి అనుకూలంగా సాగు నీరు వదిలేఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అక్కడ సాగునీటికి అవకాశముండి పంటలు పండించుకునే పరిస్థితి వున్నా సకాలంలో సేద్యపు నీరు వదలనందువలన మెట్ట పంటలకు చాలా నష్టం జరుగుతున్నది. అందువల్ల ఖమ్మం జిల్లాలోని సెకండ్ జోన్‌లో రెండు లక్షల 50 వేల ఎకరాల పంటలు ఆధారపడి వున్నందున, రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సకాలంలో సాగు నీరు వదిలేందుకు అధికారులను అలర్ట్ చేయాల్సిన

అవసరముందని మనవి చేస్తున్నాను. అట్లాగే వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నతరుణంలో జిల్లాలో ఏర్పడిన ఎరువుల కొరత వల్ల రైతాంగం చాలా ఇబ్బందులనెదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల వ్యవసాయ మంత్రి గారు మా జిల్లా వ్యవసాయ పరిరక్షణ కోసం జిల్లాకు అవసరమైనన్ని ఎరువులను అందించేలా చర్యలకు తీసుకోవాలని కోరుతున్నాను. మా ఖమ్మం జిల్లా వ్యవసాయ పరిరక్షణ కోసం సకాలంలోసాగు నీరు, విద్యుచ్ఛక్తి మరియు ఎరువులుఅందించేలా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా సంబంధిత మంత్రులను కోరుతున్నాను.

శ్రీ ఎమ్. హనుమంతరావుః మేడమ్‌స్పీకర్ గారూ, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియపరుస్తాను.

శ్రీ బి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం వర్షాభావ ప్రాంతం మరియు వెనుకబడిన ప్రాంతం. అక్కడ బోర్లు వేసినా మంచినీరు పడక ఫ్లోరైడ్ మరియు నైట్రేట్స్ వలన ఆ నీరు త్రాగడానికి ఉపయోగం లేకుండా పోతున్నది. అందువల్ల రాజంపల్లి వద్ద సిపిడబ్ల్యుఎస్ స్కీమ్ కోసం 12.9.2005న గవర్నమెంటుకు ప్రపోజల్స్ పంపించినా ఇంతవరకు శాంక్షన్ కాలేదు. కాబట్టి వాటిని వెంటనే శాంక్షన్ చేయించి మా నియోజకవర్గం ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను. అట్లాగే దొనకొండ, కురిచేడు సమ్మర్ స్టోరేజి ట్యాంకులలో నీరు దిగువస్థాయికి చేరుకున్నందున అక్కడ త్రాగునీటిని ట్రాన్స్‌పోర్టేషన్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావుః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వాటిపై ఎంక్వయిరీ చేయించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి.మాణిక్య వరప్రసాద రావు(తాడికొండ)ః అధ్యక్షా, ఇది హోంశాఖామాత్యులకు సంబంధించిన విషయం. ఎపిపిఎస్‌సి ద్వారా 1985 లో ఎస్సై రిక్రూట్‌మెంట్ జరిగింది. 1980 తరువాత రిక్రూట్‌మెంట్‌బోర్డు పెట్టారు. తరువాత సీనియారిటీ, ప్రమోషన్లలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ పాయింట్లు అన్నీకూడా ఎపిపిఎస్‌సి వారే ఇచ్చారు. అయితేపోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వాళ్లు ఎపిపిఎస్‌సి వారి ఆదేశాలతో మాకు సంబంధం లేదు. మేం యాక్సెప్ట్‌చేయమన్నారు. ఇది పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు యొక్క high handedness. ఆ కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రమోషన్స్ రావటం లేదు. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలు అన్యాయం జరుగుతున్నది. దీని మీద తగిన చర్య తీసుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః మేడమ్ డెప్యూటీ స్పీకర్ గారూ, వరప్రసాద రావు గారు చెప్పిన అంశం జిఎడికి సంబంధించింది. దానిపై తగిన విధంగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

మ.2.00

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః అధ్యక్షా, మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సబితా ఇంద్రారెడ్డిగారికి, అదే విధంగా మిగతా మంత్రులకు సంబంధించిన విషయం . మా మెట్‌పల్లి నియోజకవర్గం నుంచి పోయి దుబాయిలో మరణించిన వారి గురించి ఈ సెషన్‌లో మనం చర్చించాం . దుబాయిలో చనిపోయిన తొమ్మిది మంది డెడ్ బాడీస్ ను తెప్పిస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. దాన్ని కొంచెం వేగవంతం చేయాలని,

అందులో మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగారు కూడా జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రాంతంలోని కాపు విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు, ఆమేరకు జీఓ కూడా చేశారు. ఆంధ్ర ప్రాంతంలోని కాపులకు ఏవిధంగానైతే స్కాలర్‌షిప్స్ ఇస్తామన్నారో, అదే విధంగా మా తెలంగాణా ప్రాంతంలోని బురిడి కాపులు, మోటాటి కాపులు, గోనె కాపులకు కూడా అర్హులైన వారికి స్కాలర్‌షిప్పులు ఇచ్చే విషయాన్ని వర్తింపజేయాలని కోరుతున్నాను. అదే విధంగా మా మెట్‌పల్లికి రైల్వే లైను, రింగురోడ్డు, రెవెన్యూ డివిజను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈరోజు మా మెట్‌పల్లికి చెందిన రైతు నాయకులు గోదూరి లింగారెడ్డి, గోదూరి రవీందర్ రెడ్డి, రాజేశ్వరరెడ్డి, తిమ్మాపూరు నుంచి దేవేందర్ లు ఏమి చెప్పారంటే – ప్యారీ డేగా-16, కార్గిల్ బ్రాండ్స్‌తో రైతులకు నాశిరకం మొక్కజొన్న విత్తనాలు ఇచ్చారని, దానికి నిరసనగా అక్కడ ధర్నాలో వున్నామని చెప్పారు. కావున నాశిరకం మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, అదే విధంగా వాటిని సరఫరా చేసిన వారి మీద కఠిన చర్యలు తీసకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో రత్నాపూర్, కుస్తాపూర్, రామలచ్చక్కపేట, మేడిపల్లి, నడికుడ గ్రామాలనుంచి వెళ్లి దుబాయిలో మరణించిన వారి శవాలను త్వరగా తెప్పించే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ పేపర్స్‌ను మీకు పంపిస్తున్నాను. తప్పకుండా దీని మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మేడమ్ డెప్యూటీ స్పీకర్, రాములుగారు ప్రస్తావించిన అంశాలు ఒక్క మంత్రిగారికి సంబంధించినవి కావు, పది మంది మంత్రులకు సంబంధించినవి. పోనీ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవైతే ఆ పది మంది మంత్రులకు తెలియజేస్తాం . అందులో కొన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు కూడా వున్నాయి. అయినా వారికి కూడా పంపిస్తాం, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు(నర్సాపూర్) : మేడమ్, ఇది గ్రామీణ మంచినీటి సరఫరా శాఖా మంత్రి శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుగారికి సంబంధించిన అంశం . ప్రధానంగా మా నర్సాపురం నియోజకవర్గంలో డ్రింకింగ్ వాటర్ స్కీములకు సంబంధించి ఫిల్టర్ బెడ్స్ అన్నీ కూడా పాడైపోయాయి. ఈరోజు ప్యూరిఫికేషన్ లేకుండా నేరుగా మంచినీరు సరఫరా చేస్తున్నారు. దాని మూలంగా ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం వుంది. భారీ వర్షాలు, వరదలు మూలంగా కాల్వల్లో బురద నీరు రావడం, ఈ ఫిల్టర్ బెడ్స్ పాడైపోయినందు వల్ల ఆ నీటినే తాగి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని జిల్లా పరిషత్ మీటింగులో, డిఆర్‌సి మీటింగులో కూడా ప్రస్తావించాం . తప్పకుండా ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరు చేయించి ఫిల్టర్ బెడ్స్‌ను రిపేర్ చేయిస్తామని చెప్పారు. కానీ ఇంతవరకూ ఆ కార్యక్రమం జరగలేదు. ఫిల్టర్ బెడ్స్ పాడై పోయి బురద నీటినే తాగుతున్నందున మా ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురై, జబ్బుల పాలవుతున్నారు. కనుక యుద్ధప్రాతిపదికన నిధులు విడుదల చేసి, ఈ ఫిల్టర్ బెడ్స్‌ను రిపేర్ చేయించాలని కోరుతున్నాను. ఇందిరమ్మ గ్రామాలలో కూడా డ్రింకింగ్ వాటర్ స్కీములు ఎక్కడా ఇంప్లిమెంటు కావడం లేదు. వేరే ప్రాంతాలలో ఇళ్లు కడుతున్నా, అక్కడ కూడా మంచినీళ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ రెండు విషయాల మీద దృష్టి సారించి, తక్షణమే నిధులు మంజూరు చేసి మా ప్రాంత ప్రజానీకాన్ని ఆదులోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, సుబ్బారాయుడుగారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. మా నర్సాపురం నియోజకవర్గంలో అన్నారు, ఆయన గ్రామాల పేర్లు చెబితే ఇంకా బాగుండేది. ఎక్కడైతే ఫిల్టర్ బెడ్స్ పాడై పోయాయో వాటిని వెరిఫై చేయించి రిపేర్ల కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : మేడమ్, నేను ప్రస్తావించే అంశం గిరిజన సంక్షేమ శాఖా మంత్రిగారికి సంబంధించింది. వామ పక్షాల పోరాట ఫలితంగా వచ్చిన అటవీ హక్కుల రక్షణ చట్టం గిరిజనులకు వరం . రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల ఎకరాలలో , ఆ భూమిని నమ్ముకుని సాగుచేస్తున్న గిరిజనులకు ఒక్కొక్కరికి పది ఎకరాల భూమి ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. సిపియం అంచనా ప్రకారం రాష్ట్రంలో గిరిజనులకు రావలసిన భూమి 50 లక్షల ఎకరాలుంది. దానికి సంబంధించి విధి విధానాలు గానీ, జాయింట్ కమిటీని ఏర్పాటు చేయడం గాని ప్రభుత్వం చేయలేదు. ప్రభుత్వం కేవలం ఆరు లక్షల ఎకరాలని మాత్రమే చెబుతోంది. ఏజన్సీ ప్రాంతంలో గానీ, గిరిజన ప్రాంతాలలో గానీ భూమిని నమ్ముకుని సాగుచేస్తున్న గిరిజనులకు సంబంధించి భూమిని సర్వే చేయడానికి లేదా జాయింట్ కమిటీ వేయడానికి ఫారెస్ట్ డిపార్టుమెంటు, రెవెన్యూ డిపార్టుమెంటు గానీ, అటు గిరిజన శాఖ గానీ ఎవ్వరూ కూడా చొరవ తీసుకుని ముందుకు రావడం లేదు. అక్టోబర్‌తో ముగింపు అని ప్రభుత్వం చెబుతోంది. దీని వల్ల గిరిజనులు అయోమయంలో పడ్డారు. వెంటనే సర్వే చేసి ప్రతి గిరిజనుడికి పది ఎకరాల భూమి ఇవ్వవలసిన అవసరం వుంది. మా ఖమ్మం జిల్లాలో 15 లక్షల ఎకరాలుంది. మా భద్రాచలం నియోజకవర్గంలో ఒక లక్ష ఎకరాలు గిరిజనులకు దక్కే అవకాశం వుంది. ఎ–ఫార్మ్ గానీ, బి – ఫార్మ్ గానీ పరిశీలించే పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం లేదు. అంతా నత్త నడక నడుస్తోంది. సామాజికి అడవులలో గిరిజనులు సాగుచేస్తున్న భూములను వెంటనే సర్వే చేసి వారికి పట్టాలు ఇవ్వవలసిన అవసరం వుంది. 2008 చివరి వరకు ఈ సర్వే కార్యక్రమాన్ని కొనసాగించవలసిన అవసరం వుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోకపోతే గిరిజనుల నుంచి ఆందోళన పెరిగే పరిస్థితి వుంది. దరఖాస్తులు కేవలం రెండు లక్షలే వచ్చాయి, కానీ ఆరు లక్షలని ప్రభుత్వం చెబుతోంది. ఈ రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల భూమి గిరిజనులకు దక్కవలసిన అవసరం వుంది. తక్షణమే ఈ భూముల సర్వే జరిపించి, గిరిజనులకు పట్టాలి ఇవ్వాలి. లేకపోతే ఆందోళనలు పెరుగుతాయి. దీనికి సంబంధించి నియమ నిబంధనలను పటిష్టం చేయవలసిన అవసరం వుంది. కార్యక్రమం నత్తనడక నడుస్తోంది. జిపియస్ సర్వేలు కూడా చేస్తున్నారు. అది కుడా నత్తనడక నడుస్తోంది. గిరిజనుల మీద పెట్టిన కేసులు ఎత్తేయాలి. ఇప్పటి వరకు సాగుచేస్తున్న భూములను నమోదు చేయించవలసిన అవసరం వుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదు, కేంద్ర ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వుంది. ఎంతో నమ్మకంతో వున్న గిరిజనులు నిరాశకు గురయ్యే పరిస్థితి వుంది. అందుచేత తక్షణమే సర్వే చేయించి భూమికి సంబంధించి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను. లేకపోతే రానున్న కాలంలో మళ్లీ ఆందోళనలు ఉధృతమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. కావున ఇప్పటికే గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి, ప్రతి కుటుంబానికి పది ఎకరాల భూమిని ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మేడమ్ డెప్యూటీ స్పీకర్, సభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాం . ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంటోంది. మిగతా విషయాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం .

శ్రీ దేవినేని మల్లిఖార్జునరావు(రేపల్లె) : నమస్కారం మేడమ్. రేపల్లెలో ఆర్.సి. నర్సింగ్ కాలేజీ ఒకటుంది. నర్సింగ్ కోర్సులకు సంబంధించి పర్మిషన్ కొత్తగా ఇస్తే ఏడుగురు యస్సీ విద్యార్థినులు అందులో చేరారు. అయితే అక్కడ వాళ్లకు వయబిలిటీ లేదని ఆ విద్యార్థినులను వేరే కాలేజీకి పంపించారు. ఈ విద్యార్థులు డబ్బులు కట్టలేదని ఆ కాలేజీ వాళ్లు పంపించేస్తే, టీచర్స్‌ను పెట్టి ఎటువంటి క్లాసులు కండక్ట్ చేయకపోయినా వీళ్లందరూ కష్టపడి చదువుకుని ఫస్ట్ క్లాసులో పాసయ్యారు. ఈ సంవత్సరం మళ్లీ టీచర్స్‌ను పెట్టి క్లాసులు కండక్ట్ చేయలేదని ఈ విద్యార్థినులు మెడికల్ యూనివర్సిటీకి కంప్లెయింట్ చేస్తే, మాకు ఒత్తిళ్లున్నాయి, మేము ఏమీ చేయలేమని వి.సి గారు చెప్పారు. ఈ సంవత్సరం ఈ స్టూడెంట్స్‌కు అటెండెన్స్ తీసేసి ఆ కాలేజీ వాళ్లు harass చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. నెక్స్ట్ ఇయర్ ఎగ్జామ్ రాయడానికి వీలు లేకుండా అటెండెన్స్ లేదనే ఉద్దేశ్యంతో వాళ్లందరినీ తీసేశారు.

మ 2.10

వాళ్ల కోసం, వాళ్ల తల్లిదండ్రులు వెళ్లి వి.సి. గారిని అడిగినా కూడా వాళ్లకు న్యాయం చేయకపోగా మా మీద వత్తిడులు వున్నాయని అంటున్నారు. ఎవరి ద్వారా వత్తిడులు వున్నాయి, ఏమి వత్తిడులు వున్నాయనే విషయం తెలుసుకొని ఆ పిల్లల కోసం ఆలోచన చేసేటట్లుగా, ఈ సంవత్సరం ఎగ్జామ్ రాసేటట్లుగా, వాళ్లందరికీ న్యాయం చేసేటట్లుగా తగు చర్యలు తీసుకోమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీమతి పి. సబితారెడ్డి : గౌరవ శాసన సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది.

శ్రీమతి ఎ. లలిత (డిచ్‌పల్లి): గౌరవ సభాపతి గారికి, గౌరవ మంత్రివర్యులకు, నా తోటి సహచర శాసన సభ్యులకు నమస్కారములు. అధ్యక్షా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాము. అందులో భాగంగా రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్నాము. మహిళా సోదరీమణులకు పావలా వడ్డీకే రుణాలు ఇస్తున్నాము. ఇందిరమ్మ ఆదర్శ గృహాలని పెట్టాము. అందులో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మొదటి విడత, రెండవ విడత, మూడవ విడత అని పెట్టాము. బడుగు, బలహీన వర్గాలకు పక్కా హౌసెస్ ఇస్తున్నాము. రేషన్ కార్డులు ఇస్తున్నాము. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నాము. మూడు రకాల పెన్షన్‌లు ఇస్తున్నాము. వృద్ధాప్య పెన్షన్‌లు, వితంతు పెన్షన్‌లు, వికలాంగుల పెన్షన్‌లు అని ఇస్తున్నాము. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము. ఏదైనా ప్రతి ఒక్కటి, అడగంది అమ్మయినా పెట్టదు, మన ముఖ్యమంత్రి గారు అడగక ముందే అన్నీ వరాలు కురిపిస్తున్నారంటే మన అదృష్టంగా భావిస్తున్నాము. నా నియోజక వర్గములో జల యజ్ఞం ద్వారా అలీ సాగర్ ఎత్తిపోతల పథకం 262 కోట్ల రూపాయలతో 54 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇస్తున్నాము. నవంబరు 4, 2007న గౌరవ ముఖ్యమంత్రి గారు దానిని జాతికి అంకితం చేశారని తెలియజేస్తున్నాను. నా నియోజక వర్గములో 14 వేల ఎకరాలకు నీరు ఇస్తున్నాము. అరుగుల రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకం 202 కోట్ల రూపాయలతో ప్రాజెక్టు పూర్తి చేసి 18.3.2008న జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టు క్రింద దాదాపు నా నియోజక వర్గములో 12 వేల ఎకరాలకు నీరు ఇవ్వడం జరుగుతుంది. నా నియోజక వర్గములో పాలిటెక్నిక్ కాలేజీ, 400 కె.వి. సబ్ స్టేషన్, తెలంగాణా యూనివర్సిటీ ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, జలయజ్ఞ ప్రదాతకు మా హృదయపూర్వక నమస్కారములు తెలియజేస్తున్నాము. ఎన్నో బృహత్తరమైన కార్యక్రమాలు చేపడుతున్నాము. ఉప ఎన్నికలు నా గెలుపుకు నిదర్శనమంటేనే అన్నింటిలోనూ మన ముఖ్యమంత్రి గారు చేసే

అభివృద్ధి కార్యక్రమాలని తెలియజేస్తున్నాము. అన్నీ వున్నాయి కానీ నాకు ఒక్కటే. మా నిజామాబాద్ జిల్లాకు తప్పకుండా ఒక మెడికల్ కాలేజీ ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీమతి పి. సబితా రెడ్డి : గౌరవ శాసన సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. మెడికల్ కాలేజీ గానీ, శాసన సభ్యురాలు ప్రస్తావించిన అన్ని విషయాలు కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ) : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా పది జిల్లాలలో సుబాబుల్ పంటకు సంబంధించి మెట్ట ప్రాంతాలైన కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఖమ్మం, వరంగల్, గోదావరి జిల్లాలలోని మెట్ట ప్రాంతాలలో సుబాబుల్ పంట గిట్టుబాటు ధర లేక రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. వాస్తవంగా ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకొని 16 వందల రూపాయల రేటు ఇస్తామని చెప్పి, రైతాంగానికి వారు టన్నుకు 800 రూపాయలు కూడా ధర రాని పరిస్థితిలో వున్నారు. ఇవాళ అన్ని రాజకీయ పక్షాలు కూడా సుబాబుల్‌కు రేటు ఇవ్వాలని చెప్పి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ వున్నప్పటికీ కూడా ఏ మాత్రం కూడా ధర పెరగని విషయం వుంది. అలాగే ముఖ్యమంత్రి గారి సమక్షంలో మీటింగ్ జరిగిన తరువాత కూడా 200 రూపాయలు ధర తగ్గిన పరిస్థితులు వున్నాయి. వాటికి సంబంధించి ప్రభుత్వాన్ని, మీ ద్వారా మంత్రిగారిని డిమాండ్ చేసేదేమిటంటే టన్ను సుబాబుల్‌కు 16 వందల రూపాయల రేటు ఇప్పించే విధంగా పేపరు మిల్లు వాళ్లతో మాట్లాడి ఇప్పించాలని కోరుతున్నాను. అదే విధంగా కృష్ణా జిల్లాలో బుడమేరు ముంపు వల్ల విజయవాడలోని 16 డివిజన్‌లలో 2 లక్షల మందికి ప్రజలకు ఏ మాత్రం కూడా ప్రభుత్వం నుండి సహాయం అందక ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఇవాళ కొల్లేరు ప్రాంతములో అటు కృష్ణా జిల్లా గానీ, గోదావరి జిల్లాలో గానీ కొల్లేరు ముంపు వల్ల పెద్దయెత్తున మూడు లక్షల మంది ప్రజలు కొల్లేరు ప్రాంతములో ఇబ్బందులు పడుతున్నారు. తప్పకుండా వాళ్లందరికీ కూడా బియ్యం కానీ, కిరసనాయిలు కానీ మొదలైన సహాయ కార్యక్రమాలు అందాలి. కొల్లేరు ప్రాంతములో వెంటనే తగిన చర్యలు తీసుకొనే విధంగా సహాయ కార్యక్రమాలు అందాలి. కొల్లేరు ప్రాంతములో వెంటనే చర్యలు తీసుకొనే విధంగా మీద్వారా కోరుతున్నాను. కృష్ణా జిల్లా కైకలూరు మండలంలోని కొల్లేటి కోట వద్ద సర్కారు కాలువ మీద వంతెన నిర్మాణం చేయాలని, అదే విధంగా పశ్చిమ గోదావరి జిల్లా ఏలేరు మండలం కోమటిలంక వద్ద కుడా వెంటనే నిర్మాణం చేయాలని మీ ద్వారా తెలియజేసుకుంటూ, కొల్లేటి ప్రాజెక్టులను వెంటనే ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ యం. హనుమంతరావు : సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రుల ద్వారా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

( అంతరాయం )

శ్రీ జి. కిషన్‌రెడ్డి : మేడం, సభ్యులు అసలు నోట్ చేసుకోవడం లేదు, కనపడడం లేదు.

మేడం డిప్యూటీ స్పీకర్ : జీరో అవర్ కదా. జీరో అవర్ కాబట్టి అది కళ్లకు కనిపించదు.

( సభలో నవ్వులు )

శ్రీ సిహెచ్. బాబు రమేష్ (ఎల్లవరం)ః మేడం స్పీకర్, తూర్పు గోదావరి జిల్లా గిరిజన ప్రాంతములోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మేనేజ్మెంట్ హాస్టల్స్‌లో చదువుకుంటున్నారు. కాకినాడలోను, అలాగే రంపచోడవరం పరిసర ప్రాంతాలైన రంపచోడవరం, రాజవొమ్మంగి, మారేడుమల్లి తదితర ప్రాంతాలలో జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీలలో విద్యార్థులు చదువుకుంటున్నారు. వాళ్లకు SMH హాస్టల్ ఒకటి, మేనేజ్మెంట్ హాస్టల్ ఒకటి పెట్టి చదివిస్తున్నారు. అయితే మేనేజ్మెంట్ హాస్టల్‌లో రైస్ కోటా అలాట్మెంట్ లేని కారణంగా వాళ్లు రైస్, నిత్యావసర వస్తువులు బయట నుండి కొనుగోలు చేయడం వల్ల వాళ్లకు భారంగా వుంది. గత సంవత్సరం సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్ ద్వారా మిగతా టెంత్ క్లాస్ వరకు వున్న హాస్టల్స్‌తో సమానంగా ఇచ్చేవారు. ఆ విధంగానే ఆ యొక్క మేనేజ్మెంట్ హాస్టల్‌కు సివిల్ సప్లయిస్ ద్వారా రైస్ కోటాను ఏర్పాటు చేయవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. అలాగే గంగవరం మండలం ఏజెన్సీ ప్రాంతము. అక్కడ మండల హెడ్ క్వార్టర్స్‌లో గవర్నమెంటు జూనియర్ కాలేజీని నెలకొల్పడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. రెవిన్యూ క్లస్టర్స్, V.R.O. లు రెవిన్యూ క్లస్టర్స్‌గా ఈ మధ్యనే ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఏజెన్సీ ప్రాంతములో ఒక్కొక్క డిస్టెన్స్‌ను, పాపులేషన్‌ను దృష్టిలో పెట్టుకొని క్లస్టర్స్ ఏర్పాటు చేయడానికి అనుకూలంగా నిబంధనలు ప్రభుత్వం రూపొందించి దీని ద్వారా రెండు, మూడు పంచాయితీలకు పాపులేషన్ బేసిస్‌లో తీసుకోవడం వల్ల రెండు, మూడు పంచాయితీలకు ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేశారు. ఈ రెండు, మూడు పంచాయితీలు క్లస్టర్‌గా ఏర్పాటు చేయడం వల్ల 20 కిలో మీటర్ల దూరం ఒక్కో ఊరికి దూరం వుండడం వల్ల ఏజెన్సీ ప్రాంతములో ఆ యొక్క V.R.O. లు ప్రజలకు సక్రమమైన సేవ చేసే అవకాశం తక్కువగా వుంది కాబట్టి ఏజెన్సీ ప్రాంతములో పంచాయితీని ఒక క్లస్టర్‌గా చేసేలాగ చర్యలు తీసుకోవాలని, ఒక V.R.O. ఒక క్లస్టర్‌గా, పంచాయితీ ఒక యూనిట్‌గా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రతిపాదన ప్రభుత్వం దృష్టిలో వుంది. రెవిన్యూ మంత్రిగారి పేషీలో కూడా ఈ ప్రతిపాదన వుంది. ముఖ్యమంత్రి గారికి పంపించడం జరిగింది. అలాగే ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతములో ఇందిరమ్మ గృహాలు నిర్మించడానికి సంబంధించి. గిరిజనేతరులు 30,40 సంవత్సరముల నుండీ అక్కడ నివాసం వుంటున్నారు. తూర్పు గోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతములో ఇందిరమ్మ గృహాలను వారికి నిర్మించడానికి అవకాశం లేకుండా వుంది. గిరిజనేతరులైన యస్‌సి, బిసి, ఇతర వెనుకబడిన, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇందిరమ్మ గృహాలు తూర్పు గోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతములో ఇవ్వడానికి సరైన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః మేడం డిప్యూటీ స్పీకర్, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ)ః మేడం, ఇది మన హౌసింగ్ మినిష్టరు గారికి సంబంధించినటువంటి ఇష్యూ. మన ప్రభుత్వం ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పేరు మీద ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి ఈ రోజు పక్కా గృహాల నిర్మాణం చేపడుతున్నారు. మొదటి ఫేజ్ ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో సర్వే, అదే విధంగా ఇళ్లు కట్టించడం కొరకు కాంట్రాక్టు బేసిస్‌లో వర్క్ ఇన్‌స్పెక్టర్ల నియామకం జరిగింది. 2006వ సంవత్సరంలో దాదాపుగా ఫస్ట్ ఫేజ్ ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో పనిచేసే కాంట్రాక్టు ఇన్‌స్పెక్టర్లు 4,500 మందిని, వారందరినీ రెండు సంవత్సరములు పనికి తీసుకున్న తరువాత ఈ రోజున తొలగించడం జరిగింది.

వారు నెలకు నాలుగు వేల అయిదు వందల రూపాయలతో పనిచేస్తున్నారు. రెండు సంవత్సరాల కాలంగా వారు పనిచేస్తున్నారు. వారిని తొలగించి కొత్త వారిని నియమిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఒకొక్క వర్క్ ఇన్స్పెక్టర్, ఒకొక్క గ్రామానికి సంబంధించి అయిదు వందల ఇళ్లను సర్వే చేయవలసి ఉంటుంది. 2000 ఇళ్లకు సంబంధించి సర్వే పనులు చేస్తూ ఒకొక్క వర్క్ ఇన్స్పెక్టర్ నాలుగైదు గ్రామాలలో పనిచేస్తున్నారు. ఈ వర్క్ ఇన్స్పెక్టర్లను తొలగించడం అనేది దారుణమైన చర్య. అదే విధంగా రెండవ ఫేజ్ ఇందిరమ్మ గ్రామాలకు సంబంధించి అనేక వేల మంది వర్క్ ఇన్స్పెక్టర్లను నియమించడం జరిగింది. వారి జీతభత్యాలను నాలుగు వేల రూపాయల నుండి మూడు వేల అయిదు వందల రూపాయలకు తగ్గిస్తూ వారికి విపరీతమైన పని ఒత్తిడి కలిగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇది సక్రమమైన పద్ధతి కాదు. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలకు సంబంధించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలంటే క్షేత్ర స్థాయిలో పనిచేసే పాత వర్క్ఇన్స్పెక్టర్లను తొలగించకూడదు. అదే విధంగా ఇందిరమ్మ రెండవ ఫేజ్కి సంబంధించిన నియామకం జరిపిన వారికి నెలకు 8500 రూపాయల జీతాన్ని ఇచ్చేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వారి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, వారిని పర్మినెంట్ చేసే విధంగా, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలకు సంబంధించి పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్క్ ఇన్స్పెక్టర్లను పర్మినెంట్ చేసే విధంగా, వారి జీతభత్యాలు పెంచే విధంగా , ఈ ఆదర్శ గ్రామాలకు సంబంధించి పనిచేసే వారిని ఆదర్శంగా తీసుకొని , తొలగించిన వారిని మళ్లీ తీసుకొని రెగ్యులరైజ్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి గారికి రిప్రజెంటేషన్ పంపిస్తున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పేరిట ఫేజ్డ్ మ్యానర్లో ప్రభుత్వం కార్యక్రమాలను చేస్తుంది. దానికి సంబంధించి, మొదటి విడతలో అవుట్సోర్సింగ్ ద్వారా వర్క్ ఇన్స్పెక్టర్స్ని తీసుకోవడం జరిగింది. ఆ కార్యక్రమం ఇప్పటికే డెబ్బై శాతం అయిపోయింది. Performance ని దృష్టిలో పెట్టుకొని, అవసరమైన మటుకు ఉంచి, అవసరం లేని వారికి తొలగించడం జరిగింది. థర్డ్ ఫేజ్కి సంబంధించి రిక్రూట్మెంట్ చేసినప్పుడు, ఎఫిషియెన్సీ, బాగా పనిచేసే వారు ఎవరైతే ఉన్నారో వాళ్లను తీసుకోవడం జరుగుతోందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి(హన్మకొండ): అధ్యక్షా, నేను చెప్పే విషయం, ఏ ఒక్క నియోజకవర్గానికో లేక ఏ ఒక్క జిల్లాకో సంబంధించినది కాదు. ఇది మొత్తం రాష్ట్రానికి సంబంధించిన అంశం. ఇవ్వాళ జనాభా పెరిగినందువల్ల, వాహనాలు పెరిగినందు వల్ల రోడ్లన్నీ రద్దీ అయి గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుంది. ట్రాఫిక్ జామ్ కావడానికి అనేక కారణాలున్నాయి. వాటిలో ఒక ప్రధాన కారణం ఏమిటంటే, రోడ్ల మీద వివిధ మతాలకు సంబంధించిన కట్టడాలు, మందిరాలున్నాయి. ఆ కట్టడాల వల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. కొన్ని వందల మంది ప్రాణాలు పోతున్నాయి. ప్రయాణంలో జాప్యం జరుగుతోంది. ఇది చాలా తీవ్రమైన సమస్య. ఇది ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఇది మత పరమైన విషయం, సెన్సిటివ్ ఇష్యూ అయినప్పటికీ, అన్ని మతాల మత గురువులను, మత పెద్దలను, వివిధ సామాజిక నాయకులను ఒక చోటకి పిలిపించి, కౌన్సిలింగ్ చేయించి, రోడ్లకు, ట్రాఫిక్కి అడ్డంకిగా ఉన్న కట్టడాలని తొలగించి అదే పవిత్రమైన భావంతో, సగౌరవంగా వాటిని వేరే చోటికి తరలిస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది ప్రధానమైన సమస్య. మీరు, మేమూ, అందరం ప్రతిరోజూ ట్రాఫిక్ జామ్ వల్ల ఇబ్బంది పడుతున్నాము. మా వరంగల్ రోడ్

అయిన 202ని నేషనల్ హై వేగా మార్చారు. అక్కడ ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి. దాదాపు సగం దూరం వరకూ 4 లైన్ రోడ్ అయినప్పటికీ, ఈ కట్టడాల కారణంగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. అక్కడ సోమవారం ఒక జాతర, మంగళ వారం ఒక జాతర, ప్రత్యేకమైన పండుగలకు జాతర్ల సందర్భంగా అక్కడ మైకులు పెడుతున్నారు. ఇవన్నీ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ఈ సమస్య దాదాపు రాష్ట్రమంతటా ఉన్నట్లుంది. ప్రభుత్వం తప్పకుండా, ఈ విషయం మీద దృష్టి పెట్టి వాటిని తొలగించి వేరే చోట నిర్మించడానికి పూనుకోవాలని, దీనికి అన్ని పార్టీల వాళ్లు సహకరించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పి. సుజాత(ఆచంట): నా నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వాన స్థితిలో ఉన్నాయి. మార్టేరు టు ఆచంట, ఆచంట టు వల్లూరు, వల్లూరు టు వద్దిపర్రు, గుబ్బులూరు టు పాలకొల్లు ఈ రోడ్లు సక్రమంగా లేవు. కోడేరు టు తడిమెల్లకి ఒక రోడ్ ఉంది. ఈ రోడ్లన్నీ మెయిన్ రోడ్లు. ఇవన్నీ పాడైపోయాయి. చిన్న వర్షం పడితే చాలు గోతులు పడి ప్రజలు నడవడానికి కూడా వీలు లేని పరిస్థితులలో నా నియోజకవర్గంలోని రోడ్లు ఉన్నాయి. ఇవన్నీ ఆర్ అండ్ బి రోడ్స్. వద్దిపర్రు రోడ్డు దగ్గర నక్కలడ్రైన్ అని ఉంది. వర్షం వచ్చినప్పుడు అది పొంగి రోడ్ల మీదకు నీళ్లు వచ్చి ఇళ్లన్నీ మునిగిపోతున్నాయి. ఆ రోడ్లను ఎత్తు చేయించాలని మీ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను. మార్టేరు టు ఆచంట రోడ్ మధ్య కొటాలపర్రు డ్రైన్, నక్కల డ్రైన్ అని రెండు డ్రైన్స్ ఉన్నాయి. కొటాలపర్రు డ్రైన్ బ్రిడ్జ్ మీద ఇసుక లారీలు మొదలగునవి తిరగడం వల్ల అది కూలిపోవడానికి రెడీగా ఉంది. ఈ రెండింటికీ త్వరలో నిధులు కేటాయించి, త్వరితగతిన పనులు పూర్తి చేయించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవశాసనసభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. కాకపోతే ఆవిడ ఏవైతే పేర్లు చెప్పిందో, అవి ఫాస్ట్‌గా చెప్పడం వల్ల అర్థం కాలేదు. వీలైతే ఆవిడ లెటర్ పంపిస్తే మంత్రి గారికి పంపిస్తాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు(బూర్గంపాడు): అధ్యక్షా, ఖమ్మం జిల్లా బూర్గంపహాడ్ నియోజకవర్గం పినపాక మండలం పులుసువంత ప్రాజెక్టుకు సంబంధించిన అంశం ఇది. ఈ ప్రాజెక్టు బూర్గంపహాడ్, ఇల్లెందు, ములుగు నియోజకవర్గాలకు సంబంధించినది. ఖమ్మం, వరంగల్ జిల్లాల సరిహద్దులో ఈ ప్రాజెక్ట్ ఉంది. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత రాజీవ్ పల్లెబాట పేరుతో మొట్టమొదటిసారి ఖమ్మం జిల్లాకు విచ్చేయడం జరిగింది. ఆ సభలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ పులుసువంత ప్రాజెక్టుకు నిర్మాణానికి సంబంధించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. పులుసువంత ప్రాజెక్ట్ ఉన్న ఏరియా అంతా ఏజెన్సీ ప్రాంతం. ఆ ప్రాంతంలో సాగునీటి సౌకర్యం లేక వర్షాధారాన్ని నమ్ముకొని అక్కడి గిరిజనులు, పేద వర్గాల రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం అప్పులు చేసి పంటలు వేసుకుంటున్నారు. అక్కడి మెట్ట ప్రాంతాలలో వర్షాలు పడక, మధ్యలో పంటలు ఎండిపోయి అన్ని రకాలుగా రైతులు నష్టపోతున్నాయి. దీనికి నిధులు కేటాయించమని గతంలో రెండుసార్లు ఇదే శాసనసభలో చెప్పాను. ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్లయితే ఆ ప్రాంతంలో ఉన్నటువంటి అయిదు వేల ఎకరాలకు, ఆరు గిరిజన గ్రామ పంచాయతీలకు, 26 గ్రామాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి వెంటనే నిధులు కేటాయించాలని తమ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యం. హనుమంతరావు: అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి చెప్పి తగు చర్యలు తీసుకుంటాము.
మ.2.30

శ్రీ కె.రాంభూపాల్ రెడ్డి (పాణ్యం)ః అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అనగా 2002వ సంవత్సరంలో పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ఉన్నప్పుడు కర్నూలు జిల్లాలో స్టేషనరీ కుంభకోణంలో జరిగి నిధులను ఎస్ఈ మరియు ఈఈ దుర్వినియోగం చేశారు. దానికి సంబంధించి కాంట్రాక్టర్లకు ఈరోజువరకు కూడా బిల్లులు చెల్లించడం గానీ, వారి డిపాజిట్లు తిరిగి ఇవ్వడం కానీ జరగలేదు. అందుకుని మీద్వారా ఆర్థిక శాఖామంత్రిగారిని నేను కోరేది ఒకటే. కర్నూలు జిల్లాకు సంబంధించి ఆ స్కాంలో ఆఫీసర్లు దుర్వినియోగం చేస్తే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు నష్టపోయారు. వారి బిల్లులు చెల్లించి, వారు డిపాజిట్‌గా చెల్లించిన మొత్తాన్ని కూడా తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో అనుపూరు గ్రామానికి వెళ్లే రోడ్డు గతంలో వచ్చిన వరదలకు బాగా దెబ్బతిన్నది. ఆ గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న చిన్న కాజ్‌వే వరదలకు కొట్టుకొనిపోవడం జరిగింది. ఆ కాజ్ వే స్థానంలో వంతెనను మంజూరుచేయవలసిందిగా కోరుతున్నాను. చిన్న వర్షం వచ్చినా ఆ గ్రామానికి వెళ్లడానికి వీలులేని పరిస్థితి ఉంది కాబట్టి అక్కడ వంతెన నిర్మించడానికి నిధులు, పరిపాలనా అనుమతి మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, నేను మిత్రుల దగ్గరనుంచి సమాచారం వివరంగా తీసుకొని తప్పకుండా అటెండ్ అవుతాను.

శ్రీ సురేష్‌కుమార్ షెట్కార్ (నారాయణఖేడ్)ః అధ్యక్షా, మారుమూల ప్రాంతాల అభివృద్ధి పథకంకింద నిధులు మంజూరు చేయడంలో మా మెదక్ జిల్లాలకు చాలా అన్యాయం జరిగింది. మా జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీరాజ్ ఎస్ఈ ద్వారా ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించడం జరిగింది. ఈ సభలో నేను ముఖ్యంగా విన్నవించదలచుకున్నదేమంటే ఆర్ఏడీ నిధులు మా జిల్లాకు ఎక్కువగా కేటాయించాలి. నారాయణఖేడ్ నియోజకవర్గంలో రోడ్ల విషయమై జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీరాజ్ ఎస్ఈ ద్వారా మూడు రోడ్లను ప్రతిపాదించడం జరిగింది. నారాయణఖేడ్ నియోజకవర్గంలో కర్సుకుర్తి – షాపూరు పీడబ్ల్యుడి రోడ్డు ముర్గి మండలంనుంచి వెళుతుంది. ఆ రోడ్డును మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా మన్నూరు మండలంలో డోర్ తాండా రోడ్డుకోసం కూడా ప్రతిపాదనలు పంపడం జరిగింది. వాటిని చేపట్టడంలో ఇప్పటికే చాలా ఆలస్యమయింది కావున వెంటనే మంజూరు చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బండన్‌పల్లి నుంచి జుక్కల్ రోడ్డు అనంతసాగర్ మండలంలో ఉంది. దాని నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .హనుమంతరావు : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామంత్రి దృష్టికి తీసుకవెళ్లడం జరుగుతుంది.

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, ఈరోజు జీరో అవర్‌లో మాట్లాడేందుకు చాలామందికి చక్కని అవకాశాన్ని ఇచ్చారు. ఇపుడు ప్రస్తావించిన విషయాలపై ప్రభుత్వంనుంచి స్పందన జీరోగా ఉండకూడదని కోరుతున్నాను. నేను ప్రస్తావించే సమస్యలమీద కూడా చర్య జీరో కాకుండా ఉండాలని కోరుతున్నాను. సమస్యలే జీరో అయిపోతే సంతోషమే. కానీ మన పాలనలో సమస్యలు జీరో అవుతాయనే పరిస్థితులు లేవు. ఏది ఏమైనా జీరో అవర్‌లో మాట్లాడడానికి నాకు ఆసక్తి ఎక్కువ. జీరో అవర్ గురించి పూర్వ ప్రధానమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు గతంలో ఒకసారి ఇలా చెప్పారు. Zero Hour is the Indian contribution to the world democracy అని చెప్పారు.

నేను ప్రధానంగా నా నియోజకవర్గంలోని చిన్న సమస్యలను ఇపుడు ప్రస్తావిస్తున్నాను. నేను ప్రస్తావించే సమస్యలు పది మంది మంత్రులకు సంబంధించినవి కాదు. కేవలం ఒకరిద్దరు మంత్రులకు సంబంధించినవి. ఇటీవల కురిసిన వర్షాలు, వచ్చిన వరదలవల్ల చేనేతవర్గాలవారు చాలా తీవ్రంగా నష్టపోయారు. ఇరవై వేల మంది చేనేత కార్మికులకు, అందులోనూ ప్రత్యేకంగా నూలు, సిల్కు వీవింగ్ చేసేవారికి చాలా ఎక్కువ ఇబ్బంది కలిగింది.

వరదలవలన చేనేతకారులు బాగా దెబ్బతిన్నందువల్ల వారికి సహాయం అందజేసేందుకు ప్రభుత్వం స్పందించవలసిందిగా కోరుతున్నాను. పెద్దఎత్తున వచ్చిన ఆకస్మిక వరదలవలన చెరువులు, కుంటలు తెగిపోయి రోడ్లు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. పొలాల్లో ఇసుకమేటలు ఏర్పడ్డాయి. వాటిని తొలగించడానికి ఎన్ఆర్ఈజీపీ పథకం కింద సరళతరం చేస్తే వారే నేరుగా చేసుకుంటారు. ఇందుకోసం ప్రభుత్వం అదనంగా నిధులు ఇవ్వవలసిన అవసరంలేదు. ఆ వెసులుబాటు కల్పించాలని కోరుతున్నాను.

వరదలవలన తాగునీటి వ్యవస్థకు కూడా చాలా ఇబ్బంది కలిగింది. వరదలు వచ్చి ఎనిమిది రోజులైనా ఇప్పటికీ అయిదు గ్రామాలకు కరెంటు సౌకర్యం, రవాణా వ్యవస్థ తాగునీటివ్యవస్థ ఇంతవరకు కల్పించలేని స్థితిలో ఉన్నాయి. ఆ గ్రామాల జాబితాను తమరికి పంపిస్తాను. ఆ వరదలలో పన్నెండు రోడ్లు దెబ్బతిన్నాయి. ఆ వివరాలు కూడా మీద్వారా ప్రభుత్వానికి పంపిస్తాను.

ఉరవకొండ కళాశాలకు కూడా వర్షాలవలన తీవ్రంగా ఇబ్బంది కలిగింది. ఆ కళాశాల ఆటస్థలాన్ని చదునుచేసి, ప్రహరీగోడ నిర్మిస్తే తప్ప వర్షాలవల్ల వారికి కలిగిన నష్టం పోదు. వర్షాలు, వరదలవల్ల రైతాంగానికి, చేనేతకారులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను. వర్షాలవలన రైతులకు జరిగిన నష్టం ఎక్కువగా ఉంది కాబట్టి, ఉరవకొండ నియోజకవర్గంలోని నల్ల రేగడి భూముల్లో వ్యవసాయం చేసుకునేందుకు ఎరువులకోసం రైతులు ఎదురు చూస్తున్నందున, సకాలంలో ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలు వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించినవి కావున సంబంధిత మంత్రులు పరిశీలించడం జరుగుతుంది.

డా.కె.నగేష్ (ఆలేరు)ః అధ్యక్షా, నేను ప్రధానంగా రెండు విషయాలు ప్రస్తావిస్తున్నాను. ఇటీవల వచ్చిన వర్షాలు, వరదల కారణంగా ఆలేరు నియోజకవర్గంలోని బొమ్మలరామారం మరియు మర్యాల దగ్గర ఎండా కాలం కూడా నీరు నిల్వ ఉండే చెక్ డ్యాంలు దెబ్బతిని నీరు నిలవడంలేదు. కొలనుపాక, గొలనుకొండ, యాదగిరిగుట్ట దగ్గరున్న మూటకొండూరులలోని పెద్ద పెద్ద చెరువులు తెగిపోయినందున, దయచేసి వాటికి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కోరుతున్నాను.

రెండో సమస్య హైవోల్టేజికి సంబంధించింది. హై వోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంను ఏర్పరచి రెండు, మూడు కరెంటు మోటార్లకు ఒక ట్రాన్స్‌ఫార్మర్ బిగించే విధానం నా నియోజకవర్గమైన ఆలేరులో మొదట ప్రారంభించారు. మొత్తం 59 ఫీడర్లలో పనులు ప్రారంభం కావలస్సి ఉండగా, ఇప్పటికి పదిహేను ఫీడర్లలో మాత్రమే పనులు ప్రారంభించారు. కానీ ప్రారంభించినవి కూడా పూర్తి కాలేదు. దానివలన వోల్టేజ్‌లో హెచ్చు తగ్గులవలన కరెంటు మోటార్లు కాలిపోతున్నాయి. దానిని నివారించేందుకు హై వోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంను వెంటనే పూర్తి చేయాలి.

తుర్కపల్లి మండలంలో 132/33 కెవి సబ్ స్టేషన్‌ను ఏర్పాటుచేసేందుకు గతంలో హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఏర్పాటుచేయలేదు. హైదరాబాదుకు నా నియోజకవర్గం కేవలం యాభై నుంచి డెబ్బై కిలోమీటర్ల దూరంలో ఉన్నందున హైదరాబాదులోని పరిశ్రమలను నా నియోజకవర్గానికి తరలిస్తున్నారు. దాంతో వినియోగం పెరిగి లో వోల్టేజి సమస్య వస్తున్నది. నా నియోజకవర్గంలో వంద నుంచి నూట యాభై గిరిజన తాండాలున్నాయి. లోవోల్టేజి వలన తాండాలలోని గిరిజన రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. కావున గతంలో హామీ ఇచ్చినమేరకు తుర్కపల్లి మండలంలో 132/33 కెవి సబ్ స్టేషన్‌ను ఏర్పాటుచేసి, హై వోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంను వెంటనే పూర్తిచేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.వెంకటేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత మంత్రిగారికి చేరవేయడం జరుగుతుంది.

ఘంటా మురళీ రామకృష్ణ (చింతలపూడి)ః అధ్యక్షా, ఈరోజు జీరో అవర్‌లో కొత్త సభ్యులందరూ మాట్లాడే అవకాశం కల్పించారు. చాలా మంది మిత్రులు చాలా సంతోషంగా మాట్లాడారు. నేను ముఖ్యంగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. శాసనసభలో మాట్లాడే శాసనసభ్యులు చాలా చక్కగా పనిచేస్తున్నట్లు, మాట్లాడే అవకాశం రానివారు అసమర్థుల కింద పరిగణిస్తూ జిల్లాల్లో పత్రికలు రాస్తున్నాయి.

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు అట్లా అనుకోవద్దు .

ఘంటా మురళీ రామకృష్ణ : అధ్యక్షా, శాసనసభలో గత నాలుగున్నర సంవత్సరాలు చూస్తే కేవలం ఆరేడుగురికి మాత్రమే మైక్ పర్మిషన్ వస్తుంది. వెనుక వరుసలో ఉన్న సభ్యులకు కూడా అవకాశం ఇచ్చి వారి నియోజకవర్గాల్లోని సమస్యలను ఒక్క రోజైనా విన్న తర్వాత...............

మేడం డిప్యూటీ స్పీకర్ : ఎవరూ ఇవ్వరు. మీరు ముందుకు రావాలి, అడగాలి. ఇంతకు ముందు మేం కూడా చివరి బెంచీలలో ఉన్నవారమే. ముందుకు దూసుకొచ్చి చివరి బెంచీల సభ్యులకు అవకాశమివ్వాలని పదే పదే అడిగేవారం .

ఘంటా మురళీ రామకృష్ణ(చింతలపూడి) ః అధ్యక్షా, మేం అడుగుతున్నా అవకాశాలు రావడంలేదు. రైతాంగం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య విద్యుత్ సమస్య. ఈ సమస్యను రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, హై వోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలు పెట్టి, కొత్తగా సబ్ స్టేషన్లు ఏర్పాటుచేసి సమస్య తీవ్రతను చాలావరకు అధిగమించారు. ఇంకా హై వోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం కింద చేయవలసినవి చాలా ఉన్నాయి. కొంతమంది రైతులు తత్కాల్ కనెక్షన్లు పొందారు. తత్కాల్ కనెక్షన్‌లు పొందిన రైతులు కరెంటు ఛార్జీలు చెల్లిస్తున్నారు. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నందున, తత్కాల్ కనెక్షన్‌లు తీసుకున్న తమకు కూడా ఉచిత విద్యుత్ అందించాలని రైతులు కోరుతున్నారు.

మ.2.40

ఇవాళ రైతాంగానికి పెట్టుబడులు చాలా అవుతున్నాయి. వరి ధాన్యం విషయంలో మద్దతు ధర ప్రత్యేకంగా రు.1000/- కి పెంచాలని రైతాంగం అంతా ఏకగ్రీవంగా అడగడం జరుగుతున్నది. ఫామ్(form) మెకనైజేషన్ స్కీము క్రింద రైతులకు సంబంధించి వరి కోత యంత్రాలు కానివ్వండి మొదలైన యంత్రాలు కొనుగోలు చేయడం కోసం ముఖ్యమంత్రి గారు దాంట్లో సబ్సిడీ ఇచ్చినందుకు వారు చాలా సంతోషిస్తున్నారు. మంత్రి వర్యులు చిన్నారెడ్డి గారు కూడా ఇక్కడే ఉన్నారు. అప్‌ల్యాండు ఏరియాల్లో RADF 13 క్రింద ఎవరైతే ఎస్సీలు వెనుకబడిన వర్గాల వారున్నారో ల్యాండ్లన్నీ డెవలప్ చేసి వారికి ఉచితంగా బోరు వేసి కరెంటు సర్వీసు ఇచ్చి, మోటారు ఇచ్చి దాంట్లో ఆయిల్ పామ్ తోటలు, ఇంకా ఏ తోటలైనా వేసుకోవడానికి హార్టికల్చర్ ద్వారా అవకాశం ఇచ్చారు. అవి బాగా సద్వినియోగం అవుతున్నది. అయితే అసైన్డు ల్యాండు కాకుండా మామూలు ల్యాండు ఉన్న ఎస్సీలకు అది వర్తించడం లేదు. 5 ఎకరాల్లోపు ల్యాండు ఉన్న ఎస్సీలందరికీ కూడా అది కూడా వర్తించేట్లు చేయమని మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే అటవీ ప్రాంతాల్లో ఏజెన్సీ ఏరియాల్లో ఎస్టీలు ఉంటారు. ప్లెయిన్ ఏరియాలో చూస్తే ఎస్సీలు, బీసీలు చాలా ఎక్కువ మంది ఉండి అటవీ ప్రాంతాన్ని బాగు చేసుకొని జీడి మామిడి తోటలు వారు 25, 30 సంవత్సరాల నుండి పెంచుకుని ఉన్నారు. వాళ్లందరి మీద కేసులు లేవన్న ఉద్దేశంతో ఇవాళ అటవీ రక్షణ చట్టం క్రింద వాళ్లిచ్చే పట్టాలు ఆ ప్రాంతంలో ప్లెయిన్ ఏరియాల వాళ్లకు అందడం లేదు. దాన్ని కూడా వాళ్లకు ఇవ్వాలని కోరుకుంటూ, రాబోయే శాసనసభ లోనైనా సమయం వృధా చేయకుండా.... చాలా మంది అనేదేమంటే ప్రతిపక్షాల వాళ్లు గంటల కొద్దీ సమయం వాకౌట్లు చేసో, పోడియం దగ్గరకు వచ్చే వేస్టు అవుతున్నది. అవసరమయితే ప్రతి విషయం మీద చర్చ పెడితే బాగుంటుందని ప్రజలందరి కోరిక. రాబోయే అసెంబ్లీలోనైనా నిర్మాణాత్మకమైన ప్రతిపక్షాలుగా అందరూ వ్యవహరించాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఎం.హనుమంతరావు ః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి ద్వారా తగు చర్య తీసుకొంటాము.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః ఏది ఏమైనా రెగ్యులర్ అవర్స్ కన్నా జీరో అవర్‌ని అందరూ హీరోలుగా పాల్గొని వివిధ రకాల సమస్యల మీద స్పందించి ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా మాట్లాడినందుకు, అందరు మంత్రులూ జాయింట్ రెస్పాన్సిబుల్‌గా వారి ప్రశ్నలన్నీ నోట్ చేసుకొని సంబంధిత మంత్రులందరికీ అందజేస్తామని తెలియచేసినందుకు కృతజ్ఞతాభివందనాలు తెలియచేసుకుంటున్నాను.

## పన్నెండవ శాసన సభ పద్నాల్గవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

| | | |
|---|---|---|
| 1. No. of days for which the Assembly sat | : | 10 |
| 2. No. of House for which the Assembly worked | : | 53 Hours 15 Mts. |
| 3. No. of Starred Questions answered orally | : | 80 |
| 4. No. of answers to Un-starred Questions included in the lists and circulated to Members (Printed List) | : | 30 |
| 5. No. of Short Notice questions answered | : | 06 |
| 6. No. of supplementaries answered | : | 187 |
| 7. No. of answers to Un-starred Questions placed on the Table of the House on 06.09.2008 | : | 30 |
| 8. No. of answers to Starred Questions placed on the Table of the House on 06.09.2008 | : | 26 |
| 9. No. of answers to SNQs placed on the Table of the House on 06.09.2008 | : | 11 |
| 10. No. of Speeches made by the Members | : | 150 |
| 11. No. of statements made by the Ministers | : | 16 |
| 12. No. of Bills introduced | : | 10 |
| 13. No. of Bills passed | : | 15 |
| 14. No. of Committee Reports presented | : | 6 |

## 6-09-08 తేదీన శాసన సభలో వివిధ పార్టీల పొజిషన్

| | | |
|---|---|---|
| 1. Indian National Congress | : | 188 |
| 2. Telugu Desam arty | : | 47 |
| 3. Telangana Rashtra Samithi | : | 17 |
| 4. Communist Party of India (Marxists) | : | 9 |
| 5. Communist Party of India | : | 6 |
| 6. All India Majlis Ittehad-Ul-Muslimeen | : | 5 |
| 7. Bharatiya Janata Party | : | 2 |
| 8. Janata Party | : | 2 |
| 9. Bahujan Samaj Party | : | 1 |
| 10. Samajwadi Party | : | 1 |
| 11. Independents | : | 11 |
| 12. Nominated | : | 1 |
| 13. Vacant | : | 5 |
| ***Total*** | | ***295*** |

The House is adjourned sine die.

(The House then adjourned at 02.46 PM)